ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

1-4-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 60, పేజీలు : 12 వెల : 6.50


పోర్న్ స్టార్‌తో ట్రంప్ అనైతిక ఒప్పందం? 5లో

మెట్లబావి దుర్ఘటనలో 36కు చేరిన మృతులు

# సమగ్ర భూసర్వే వినూత్న పథకం

## తొలి దశలో చేపట్టిన 2000 గ్రామాల సర్వే ప్రక్రియలో పురోగతి

## మే 20 నాటికి సర్వే రాళ్లు వేసే పనిపూర్తి చేయాలి

## జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష, సమగ్రభూసర్వే పథకంపై సిఎం జగన్ సమీక్ష



**విజయవాడ,మార్చి31,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు,భూరక్ష ,సమగ్రభూసర్వే పథకం దేశంలోనే అత్యంత సంచలనత్మాక పథకం ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.ఈ సర్వే పథకంపై తన వ్యక్తిగత మజిలీ కార్యాలయంలో ఏపీ సీఎం జగన్ ఉన్నతాధికారులతో శుక్రవారం ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో కుడా ఇంత పెద్దస్థాయిలో సర్వే చేపట్టడం లేదన్నారు.తమ ప్రభుత్వం ఈ పథకానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు.ప్రజలకు అత్యంత ఉపయోగకరమైన కార్యక్రమం అన్నారు.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎవ్వరు టాంపర్ చేయలేని విధంగా పత్రాలు అందిస్తున్నామన్నారు.ఇది ఇప్పటి వారికే కాకుండా భవిష్యత్తు తరాల వారికి కుడా చాలా ఉపయోగపడుతుందన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలమేరకు సర్వే ప్రక్రియను పూర్తి చేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జాప్యానికి తావులేకుండా కావాల్సిన సాంకేతిక పరికరాలు తెప్పించుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు.రెవెన్యూ శాఖ పరిధిలో తొలి దశలో చేపట్టిన 2000 గ్రామాల సర్వే ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇప్పటికే చాలా వరకు పత్రాల పంపిణీ జరుగుతొందని అధికారులు వివరించారు.మే 20 నాటికి సర్వే రాళ్ళు వేసే పనితో పాటు అన్ని రకాలు సర్వే ప్రక్రియ పూర్తిచేయాలని సీఎం జగన్ ఆదేశించారు.సర్వే పూర్తయిన తరువాత సరిహద్దుల వద్ద వేసేందుకు 31 లక్షల సర్వే రాళ్ళను సిద్ధం చేసామన్నారు. తరువాత జరిగే సర్వేకి రాళ్ళ కొరత లేకుండా జాగ్రత్తలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.అవసరమైనంతమేర రోవర్లును ఆర్డర్ చేయాలని సూచించారు. దీనివల్ల అనుకున్న సమయానికే సర్వే ప్రకియ పూర్తవుతుందని సీఎం అన్నారు. భూహక్కుదారుల తరతరాలు పాటు ఎటువంటి సమస్యలు తలెత్త కుండా ఈ పథకం సహకరిస్తుందన్నారు.వారి భూమిపై వారికి ఎటువంటి వివాదాలు లేకుండా హక్కును కల్పిస్తోందన్నారు. సర్వేలు పూర్తయిన సంచార న్యాయస్థానాలుంటే భూవివాదాల పరిష్కారానికి వీలు చిక్కుతుందన్నారు.దీని వలన న్యాయపరంగా దక్కే హక్కులను వీలైనంత త్వరగా పొందేందుకు వీలు ఉంటుందన్నారు. సర్వే సందర్భంగా తలెత్తే వివాదాల్లో ప్రభుత్వపరమైనవి. వ్యక్తిగతమైన వాటిని వేరుగా గుర్తించాలన్నారు.సర్వేనంబర్లు జాబితాలో ఈ వివాదాలను స్పష్టంగా పేర్కొనాలన్నారు.దీని వల్ల కొనగోలు దారులకు ఈ భూమి లీగల్‌గా క్లియర్‌గా ఉందా? లేదా? అన్నది తెలుస్తోంద న్నారు. సర్వే ప్రక్రియలో నాణ్యత అనే అంశం కీలకమన్నారు.వివాదాల పరిష్కారంలో కుడా అలాంటి క్వాలిటీతో కూడిన ప్రక్రియలన్ని ఉండాలన్నారు.సమగ్ర సర్వే థర్డ్ పార్టీ పర్యవేక్షణ ఉండాల్సిందేనన్నారు.దీనివలన పక్షపాతం,వివక్ష, అవినీతికి ఆస్కారం లేకుండా ఉంటుందన్నారు. సిబ్బందిలో జవాబుదారీ తనం కూడా వస్తోందన్నారు. సర్వేలో ఏరియల్ ఫ్లైయింగ్, డ్రోన్ ఫ్లైయింగ్ నెలవారీ లక్ష్యాలను పెంచాలన్నారు. భూసర్వే కోసం 154డ్రోన్లు సర్వేపనుల్లో వినియోగిస్తామన్నారు.ఇప్పటివరకు ≫2



ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయంలో శుక్రవారం ధ్వజారోహణం చేస్తున్న అర్చకులు

# వైభవంగా ధ్వజారోహణం

## కోదండరాముని బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**ఒంటిమిట్టమార్చి31ప్రభాతవార్త:** ఒంటిమిట్టకోదండరామస్వామిఆలయంలో శుక్రవారం ఉదయం ధ్వజారోహణంతో శ్రీరామ నవమి బ్రహ్మోత్స వాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 10నుండి 10.20గంటల వరకు వృషభలగ్నంలో పాంచరాత్ర ఆగమశాస్త్ర బద్ధంగా గరుడ పటాన్ని ప్రతిష్టించి శాస్త్రోక్తంగా ధ్వజారోహణ ఘట్టం నిర్వహించారు. కంకటణబట్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఆత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టిటిడి జెఈవో ≫2



# సిసోడియాకు బెయిలు తిరస్కృతి

## లిక్కర్ కుంభకోణం కేసు

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి తీహార్ జైల్లో వున్న ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు రౌస్ అవెన్యూ కోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. నెల రోజుల క్రితం ఇడి సిసోడియాను మనీ లాండరింగ్ చట్టం కింద అరెస్టు చేయడం తెలిసిందే. ఇదే సమయంలో సిబిఐకూడా సిసోడియాపై అభియోగాలు మోపడం విదితమే. తన అరెస్టును వ్యతిరేకించిన సిసోడియా ఇదే సమయంలో తనకు బెయిలు మంజూరు చేయాలని రౌస్ అవెన్యూ కోర్టులో పదిహేను రోజుల క్రితమే ఆయన పిటిషన్ దాఖలు చేసుకోగా దీనిపై శుక్రవారం విచారణ జరిగింది. ఈ ≫2



శుక్రవారం తెనాలి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో దాడులు చేసుకుంటున్న కౌన్సిలర్లు

# తెనాలి కౌన్సిల్ హాలులో కౌన్సిలర్ల దాడులు

## మాటమాట పెరిగి ఘర్షణకు దారితీసిన వైనం

**తెనాలి, మార్చి 31, ప్రభాత వార్త :** సభ్యసమాజం తలదించుకునే విధంగా పట్టణాభివృద్ధి, ప్రజా సమస్యలను చర్చించుకునే వేదికైన కౌన్సిల్ హాలులో ప్రతిపక్షాల ప్రశ్నించే హక్కును హరిస్తూ అధికార పక్ష కౌన్సిలర్ బౌతిక దాడికి పాల్పడిన ఉదంతం గుంటూరు జిల్లా తెనాలి కౌన్సిల్ హాలులో శుక్రవారం చోటు చేసుకుంది. మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్ అధ్యక్షతన ప్రారంభమైన కౌన్సిల్ సమావేశంలో అజెండా అంశాలు చదువుతున్న సమయంలో ఒక అంశంపై 20వ వార్డు ప్రతిపక్ష టిడిపి కౌన్సిలర్ దేసు యుగంధర్ గడప గడపకు వచ్చిన అర్జీల్లో చేపట్టే పనులకు సింగల్ టెండర్ విధానం ఏమిటని అభ్యంతరం చెప్పడంతో 3వ వార్డు అధికార పార్టీ కౌన్సిలర్ ఆవుల వెంకట కోటయ్య వివరణ ఇస్తున్న సమయంలో, 33వ వార్డుకు చెందిన అధికార పార్టీ కౌన్సిలర్ షేక్ మొఘల్ అహ్మద్ జోక్యం చేసుకుని ప్రతిపక్ష కౌన్సిలర్‌పై మాటలు దాడి చేయడంలో ఇరువురు మద్య చోట చేసుకున్న వివాదం క్రమంలో మొగల్ అహ్మద్ ఆవేశంతో ఊగిపోతూ ప్రతిపక్ష టిడిపి కౌన్సిలర్ దేసు ≫7

# అమరావతి దీక్షకు 1200 రోజులు

## టిడిపి, బిజెపి, కాంగ్రెస్, వాపపక్షాల సంఘీభావం

## తాళ్లాయపాలెం వద్ద బిజెపినేత వాహనంపై 3రాజధానుల మద్దతుదారుల దాడి



శుక్రవారం బిజెపి కార్యకర్తలపై దాడికి దిగిన మూడు రాజధానుల మద్దతుదారులు

**తుళ్లూరు, మార్చి31, ప్రభాతవార్త:** అమరావతి రైతుల పోరాటం శుక్రవారంతో 1200వ రోజుకు చేరుకుంది. అమరావతిని వైఎస్సార్ సీపీ విధ్వంసం చేస్తోందని.. అమరావతి రైతుల పోరాటాన్ని అడ్డుకోవాలని ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా రైతులు ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారని పలు పార్టీల నేతలు అభిప్రాయపడ్డారు. మందడంలోని అమరావతి రైతుల శిబిరానికి 1200 రోజు సందర్భంగా శుక్రవారం రాజధాని రైతు ఐకాస ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించగా.. అమరావతి రైతులకు మద్దతుగా టీడీపీ, జనసేన, బీజేపీ, వాపపక్షాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ దుర్మార్గాలకు ఎదురొడ్డి రైతులు ఉద్యమిస్తున్నారన్నారు. దేశంలోని నగరాలతో పోటీపడే శక్తి అమరావతికి ఉందని చంద్రబాబు నమ్మారన్నారు. అమరావతి 29 గ్రామాలది కాదని.. ప్రపంచంలోని కోట్లాది తెలుగు ప్రజలదని.. అమరావతి నుంచి ఒక్క మట్టిపెళ్ల కూడా వైసీపీ ప్రభుత్వం కదిలించలేదని టీడీపీ, బీజేపీ, వామపక్ష నేతలు హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో అమరావతి వ్యతిరేక శక్తులు కొట్టుకుపోతాయని దుయ్యబట్టారు. టీడీపీ నాయకురాలు ఎమ్మెల్సీగా విజయం సాధించిన పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ అమరావతికి అసెంబ్లీలో అంగీకరించి తర్వాత జగన్ మాట మార్చారని అన్నారు. మూడు రాజధానులకు వ్యతిరేకంగా మండలి ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారని.. వచ్చే ఎన్నికల్లో పులివెందులలో కూడా టీడీపీ గెలుస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. టీడీపీ నేత కన్నా లక్ష్మీనా రాయణ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ పూర్తిగా అమరావతిపై ఆధారపడి ఉందన్నారు. అన్ని రాజకీయ పార్టీల ఏకాభిప్రాయం తో రాజధానిగా అమరావతి ఏర్పాటైందని.. రాష్ట్రంలోని రాజకీయ పార్టీలను నమ్మి ఎంతోమంది స్టేక్ హోల్డర్స్ అమరావతి వచ్చారన్నారు. ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ విక్రమర్కుడు కాదని విక్రయ మార్కుడన్నారు.వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి కలిసి వైజాగ్‌లో భూములు అమ్మడం కోసమే రాజధాని మార్పు అని మండిపడ్డారు. రాయలసీమ పులివెందులలోనే సీఎం జగన్‌కు వ్యతిరేకత ఎదురవుతుందన్నారు. ఏపీసీసీ ప్రెసిడెంట్ గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఒకే ఒకరాజధాని అమరావతికి కట్టుబడిఉందని,అమరావతిరైతులు చేస్తున్న ≫7



అమృత్ భారత్ ప్రాజెక్టు కింద ఎంపికైన రాజంపేట రైల్వేస్టేషన్

# రూ.135 కోట్లతో రైల్వేస్టేషన్ల ఆధునీకరణ

## కడప, చిత్తూరు, శ్రీకాళహస్తి స్టేషన్లకు మహర్దశ

**రాజంపేట అర్బన్, మార్చి 31 ప్రభాతవార్త:** కేంద్రంలో అధికారంలో మోడి ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రధాన రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేసేందుకు నిర్ధేశించిన అమృత్‌భారత్ ప్రాజెక్టు కింద ఆంధ్రప్రదేశ్‌కు 135 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా పలు రైల్వేస్టేషన్లలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు రైల్వే ≫7

# బెజవాడలో దారుణ హత్య

## కొడుకుతో కలిసి భర్తను హత్య చేసిన భార్య

**విజయవాడ క్రైం,మార్చి 31,ప్రభాతవార్త:** భర్త పెట్టే భాధలు భరించలేక తన కొడుకుతో కలిసి భర్తను హత్య చేసింది ఒక భార్య. ఫిర్యాదు మేరకు పెనమలూరు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడకు చెందిన లారీ మెకానిక్‌గా పనిచేస్తున్న సురేష్‌కు అరుణతో ముప్పై ≫7

# జగన్‌ను ప్రశ్నిస్తూనే ఉంటా


## నాలుగేళ్లలో తోపుదుర్తి సోదరుల దోపిడి వెయ్యికోట్లు

## ప్యాదిండి బహిరంగ సభలో యువనేత నారా లోకేష్



శుక్రవారం ప్యాదిండి బహిరంగసభలో మాట్లాడుతున్న నారా లోకేష్

**అనంతపురం, మార్చి 31 ప్రభాతవార్త బ్యూరో:** తాను ప్రారంభించిన యువగళం పాదయాత్ర దెబ్బకు సీఎం జగన్ వారానికోసారి ఢిల్లీ పరిగెడుతున్నారు. నా వెంట్రుక కూడా పీకలేరన్నారు. సింహం సింగిల్‌గా వస్తుందన్నారు. ఇప్పుడు అయ్యా అందరూ విడివిడిగా పోటీచేయండని అడుక్కునే పరిస్థితికి వచ్చారని, టీడీపీ రాష్ట్ర యువనాయకుడు నారా లోకేష్ దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలపై సీఎం జగన్‌ను ప్రశ్నిస్తూనే ఉంటానని నాలుగేళ్ల వైసీపీ పాలనలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరుల దోపిడి 1000 కోట్లు దాటిందని అక్రమ కేసులు పెట్టిన వారిని ఎవరినీ వదిలి పెట్టనని నారా లోకేష్ తీవ్ర స్థాయిలో వ్యాఖ్యానించారు. రాప్తాడు నియోజకవర్గం సికెపల్లి మండలం ప్యాదిండిలో శుక్రవారం జరిగిన బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి నారా లోకేష్ మాట్లాడారు. మాజీ మంత్రి పరిటాల సునీత యువనాయకుడు పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభలో నారా లోకేష్ మాట్లాడుతూ సీఎం జగన్‌ది పరదాల యాత్ర అని నారా లోకేష్‌ది మాత్రం ప్రజా యాత్ర అని పేర్కొన్నారు. ఏ తప్పు చేయలేదు కాబట్టే నేను ధైర్యంగా కాలర్ ఎగిరేసి తిరుగుతున్నాను. తప్పుడుమార్గంలో వెళ్తున్నాడు కాబట్టే 30 కిలోమీటర్ల ప్రయాణానికి కూడా సీఎం జగన్ హెలీక్యాప్టర్లు వాడుతున్నారని నారా లోకేష్ దుయ్యబట్టారు. అధికార మదంతో మాట్లాడిన వైసీపీ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు గుండు కొట్టించారు. పాదయాత్ర అడ్డుకోవడానికి జగన్ పోలీసులను పంపిన రోజే.. నేను చెప్పా ఇది సాగనిస్తే పాదయాత్ర.. లేకపోతే దండ యాత్ర అని చెప్పినట్లు గుర్తు చేశారు. నేను లక్షల ≫2



ఇఓఎస్6 ఉపగ్రహం తీసిన అద్భుతమైన 'భూమి' చిత్రాలు


# మన నేల అలా ఉంది!

## ఉపగ్రహం తీసిన అద్భుతమైన చిత్రాలు

**శ్రీహరికోట (తడ), మార్చి 31 ప్రభాతవార్త:** ఆకాశం నుంచి భూమి చిత్రాలు అద్భుతమైన రంగుల్లో కనిపిస్తున్నాయి. శ్రీహరికోట నుంచి గత ఏడాది నవంబర్ 26న పిఎస్ఎల్వి-సి54 రాకెట్ ద్వారా ప్రయోగించిన ఇఓఎస్6 ఉపగ్రహం అద్భుతమైన భూమి చిత్రాలను అంతరిక్షం నుంచి తీసింది. ఇస్రో ఈ చిత్రాలను ఇటీవల విడుదల చేసింది. ఈ చిత్రాలను ఇస్రో అధికారిక ట్విట్టర్ ద్వారా వేలాది మంది వీక్షిస్తున్నారు. ఈ ఫొటోలలో భూమి ఎరుపు రంగులో ఉండటం విశేషం. మొత్తం ఐదు ఫొటోలను ఇస్రో విడుదల చేయగా బ్లూకలర్ కాకుండా ఎరుపు రంగులో ఉండటాన్ని ఆశ్చర్యంగా చూస్తున్నారు. అయితే అంతరిక్షంలోని ఉపగ్రహాల నుంచి చూస్తే భూమి ఈ విధంగా కనపడుతుందని కొందరు అంటున్నారు. నిజానికి ఇవి నిజమైన భూమి కలర్స్ కావు. ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ 06 నుంచి ≫2

# కేజ్రీవాల్‌కు గుజరాత్ హైకోర్టు జరిమానా

## ప్రధాని మోడీ విద్యార్హతలు అడిగిన కేసు



**అహ్మదాబాద్,మార్చి 31:** ప్రధాని నరేంద్రమోడీ విద్యార్హతలను బహిర్గతం చేయాలన్న కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు చుక్కెదురైంది. ఈ అంశంలో గుజరాత్ హైకోర్టు శుక్ర వారం తీర్పు వెల్లడించింది. ప్రధాని డిగ్రీ పత్రాలను ప్రధానమంత్రి కార్యాలయం(పిఎంఒ) చూపించాల్సిన అవసరంలేదని తేల్చి చెప్పింది. ఏడేళ్ల క్రితం కేంద్ర సమాచార కమిషన్ ఇచ్చిన ఆదేశాలను హైకోర్టు కొట్టివేసింది. కేజ్రీవాల్‌కు రూ.25 వేల జరిమానా విధించింది.

ప్రధాని మోడీ విద్యార్హతలపై ఆరోపణలు చేస్తున్న కేజ్రీవాల్..ఆయన డిగ్రీ, పిజి సర్టిఫికెట్ల కోసం 2016లో సమాచార హక్కు చట్టం కింద కేంద్ర సమాచార కమిషన్‌కు దరఖాస్తు చేశారు. ఆ దరఖాస్తును పరిశీలించిన సిఐసి..మోడీ డిగ్రీ, పిజి పత్రాలను చూపించాలంటూ పిఎంఒ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్(పిఐఒ), గుజరాత్, ఢిల్లీ యూనివర్సిటీల పిఐఒలను 2016 ఏప్రిల్‌లో ఆదేశించింది. అయితే, మూడు నెలల తర్వాత సిఐసి ఆదేశాలను సవాల్ చేస్తూ గుజరాత్ యూనివర్సిటీ ఆ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించింది. దాంతో, సిఐసి ఆదేశాలపై హైకోర్టు ≫2



శుక్రవారం న్యూఢిల్లీలోని 'అమృత్ ఉద్యాన్'లో స్వయం సహాయక బృందాల వారితో మాట్లాడుతున్న రాష్ట్రపతి ముర్ము

# జగన్‌ను ప్రశ్నిస్తూనే ఉంటా

కోట్లు ప్రజా ధనం అక్రమంగా సంపాదించి జైలుకు వెళ్లలేదని, బాబాయ్‌ని చంపిన చరిత్ర నాది కాదని పాదయాత్ర లో ఊరికో కేసు పెట్టుకున్నారు. అంతకు మించి పీకిందేమీ లేదని ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఈ యువగళం ఆగదని ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నిస్తూ ఉంటానని నారా లోకేష్ చెప్పారు. సింగడు అద్దంకి వెళ్లాడు వచ్చాడు అన్నట్లు సీఎం జగన్ కేసుల మాఫీ కోసమే ఢిల్లీకి వెళ్తున్నారని ఒక్కసారి కూడా ప్రత్యేక హోదాపై కేంద్రాన్ని నిలదీయలేదని ఆయన ప్రశ్నించారు. రాజ్యసభ, లోక్‌సభలో కలిపి 31 మంది ఎంపిలు ఉన్నా కేసుల కోసం తప్ప రాష్ట్ర భాగు కోసం ప్రయత్నించలేదన్నారు. ఒక్కఛాన్స్ ఇవ్వండని ఎన్నికల ముందు అడిగి సీఎం వైఎస్ జగన్ అందరినీ ముంచేశారన్నారు. సీఎం జగన్ అబద్దాలు చాలా స్వీట్‌గా ఉంటాయని అందుకే ఆయనకు ముద్దుగా అబద్దాల మోహన్ అని పిలుస్తానని ఆయన ఆరోపించారు. వైసీపీ పాలనలో కుడి చేత్తో 10 ఇచ్చి, ఎడమ చేత్తో 100 లాగేసుకుంటున్నారని మహిళలను ,రైతులను మోసం చేశారని యువత భవిష్యత్తు నాశనం చేశారని, బిసిలు, దళితులపై దమనకాండ కొనసాగిస్తున్నారని ఆయన విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతియేడాది నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేస్తామని విశాఖ, అనంతపురం, గుంటూరులో మూసేసిన స్టడీ సర్కిల్స్‌ను తిరిగి ప్రారంభించి అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తామని సీఎం హామీ ఇచ్చినా సీపీఎస్‌ను రద్దు చేయలేదని,పోలీసులకు నాలుగు సరెండర్స్, ఎనిమిది టిఎ, డిఎ బిల్లులు పెండింగ్‌లో పెట్టాడని ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా ఇవ్వలేదని నారా లోకేష్ తీవ్ర స్థాయిలో విమర్శించారు.

**అవినీతిలో తోపు ఎమ్మెల్యే తోపుదుర్తి సోదరులు :** రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి, ఆయన సోదరలు భారీ ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని టీడీపీ యువనేత నారా లోకేష్ విమర్శించారు. ఒక్కో నియోజకవర్గానికి ఒకరే ఎమ్మెల్యే ఉంటారని, రాప్తాడుకు మాత్రం ఐదు మంది ఎమ్మెల్యేలు అన్నారు. తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి తండ్రి, ఇద్దరు సోదరులు, ఇంకో లేడి కూడా ఎమ్మెల్యే అని ఆయన విమర్శించారు. రాప్తాడు నియోజకవర్గాన్ని కేకు ముక్కల్లా ఐదుగురు కోసుకుని తినేస్తున్నారని, వైసీపీ హయాంలో వెయ్యికోట్లు తోపుదుర్తి సోదరులు సంపాదించారని ఆయన విమర్శించారు. కొంతమంది పోలీసులను కూడా భాగస్వాములుగా చేసుకుని, రైతులను రియల్ ఎస్టేట్ వారిని బెదిరిస్తున్నారని అనంతపురం రూరల్ మండలంలో ఎవరు లే ఔట్ వేసినా ఎకరానికి 10 లక్షలు కప్పం కట్టాల్సిందేనని ఆయన విమర్శించారు. రాక్రీట్ పేరుతో 280 కోట్లు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి దోపిడి చేశారని నారా లోకేష్ విమర్శించారు. అనంతపురంలో 9వేలు, గుంటూరు కృష్ణ జిల్లాల్లో వేల ఇళ్లను నిర్మించే కాంట్రాక్ట్‌ను రాక్రీట్ సంస్థ పేరుతో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికుటుంబం తీసుకుందన్నారు. 10వేలల్లో అత్యంత నాసిరకంగా నిర్మించి 90 వేలను బిల్లు చేసుకుంటున్నారని ఆయన విమర్శించారు. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి కుటుంబం అవినీతి అక్రమాలు అన్ని ఇన్ని కావన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత హయాంలోనే రాప్తాడు నియోజకవర్గం అభివృద్ధి జరిగిందని నారా లోకేష్ వివరించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని రాప్తాడు నియోజకవర్గ సమస్యలను పరిష్కరించే బాధ్యత నేనే స్వయంగా తీసుకుంటానని నారా లోకేష్ వెల్లడించారు. సమావేశంలో మాజీమంత్రి పరిటాల సునీత తదితరులు మాట్లాడారు.

# సమగ్ర భూసర్వే వినూత్న పథకం

సుమారు 6,037లకు పైగా గ్రామాల్లో డ్రోన్ సర్వేపూర్తయినట్లు తెలిపారు.డ్రోనులు వెళ్ళడానికి ఇబ్బందులున్న ప్రాంతాల్లో హెలి కాప్టర్లు,విమానాల ద్వారా సర్వే చేస్తున్నామన్నారు. దీని ద్వారా1,545 గ్రామాల్లో రెవెన్యూ రికార్డులు ఖరారయినట్లు ఈ సమావేశంలో అధికారులు తెలిపారు.ప్రతినెలా 13,335 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణాన్ని లక్ష్యంగా తీసుకుని సర్వే చేస్తున్నట్లు తెలిపారు. సర్వే నిర్వహించిన వ్యవసాయ భూములు,ఆవాస ప్రాంతాలకు సంబంధించి నాలుగువేల వరకు ఛాయా చిత్రాలు తీసామన్నారు.ఏప్రిల్ 2023 నాటికి ఆ తరువాత ఈ దశలోనే రెండో విడతగా మండలానికి ఒకటి చొప్పున 650 గ్రామాల్లో సర్వే మొదలు పెట్టి వచ్చేఏడాది జనవరి నాటికి పూర్తి చేస్తామన్నారు. ఇక రెండో దశ సర్వేను వచ్చే ఏడాది 2023 ఫిబ్రవరిలో మొదలు పెట్టి 2023 అక్టోబరు నాటికి పూర్తి చేస్తామనా న్నరు. మూడో దశ వచ్చే ఏడాది నవంబరులో మొదలు పెట్టి పెట్టి ఏప్రిల్ 23 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్న అధికారులు,సర్వేసిబ్బందికి కుడా సంప్రదాయానికి సర్వే,అడ్వాన్స్‌డ్ టెక్నాలాజీ సాఫ్ట్‌వేర్ శిక్షణ ఇచ్చినట్లు వివరించారు, ఇందులో ఇప్పటికి 51 గ్రామాలకు సంబంధించి సమగ్ర సమాచారం సేకరణ పూర్తవుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 17,461 రెవెన్యూ గ్రామాలు, 47,861 నివాసిత ప్రాంతాలు, 110 పట్టణ, నగరాభివృద్ధి సంస్థల పరిధిలోని భూములు, స్థలాలు, ఇండ్లు సర్వేచేసి హద్దులు నిర్ణయించి యజమానులకు హక్కుపత్రాలు ఇవ్వాలనే దిశగా ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని చేపట్టిందని వివరించారు. మూడు దశలుగా రీసర్వేను 2023 నాటికి పూర్తిచేయాలని ప్రభుత్వం సంకల్పించామనా న్నరు.ఈసర్వే నిమిత్తం గ్రామ,వార్డు సచివాలయాల్లో నియమించిన దాదాపు 14 వేల మంది సర్వేయర్లకు సర్వే విధి విధానాలపై శిక్షణ అందించినట్లు వివరించారు. రీసర్వేలో భాగంగా ప్రతి గ్రామానికి ఇద్దరు సర్వేయర్లు, ఒక విఆర్‌ఓ, ఒక విఆర్‌ఏలతో కూడిన బృందాలను ఏర్పాటుచేశామన్నారు. రీసర్వేలో సంతృప్తి చెందిన వారికి శాశ్వత భూహక్కు కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ కార్డు జారీచేయటం జరుగుతుందన్నారు. ఆధార్ తరహాలోనే ఈకార్డుకు కూడా 14 నెంబర్లతో యూనిక్ ఐడెంటిఫికేషన్ సంఖ్యను కేటాయిస్తామన్నారు. ఈ కార్డులో యజమాని పేరు, ఫోటో, వారసుల వివరాలతోపాటు యు ఐడి నెంబర్‌తో పాటు భూమి కొలతలు, సరిహద్దులు అన్నీ పొందుపరుస్తామని కాబట్టి కేంద్రం నుంచి ల్యాండ్ టైట్లింగ్ చట్టానికి ఆమోదం పొందేలా చూ డాలన్నారు.ఆ విధంగా ఒక సంస్కరణ ప్రక్రియకు నాంది పలికామనా న్నరు. సర్వే ప్రక్రియకు ఎక్కడా నిధుల కోరత లేకుండా చూడాలన్నారు.సర్వే తరువాత అన్నింటికి పక్కగా హద్దులు చూపాలన్నారు.మొత్తం సర్వే పూర్తయిన తరువాత చెత్తా చెదారం తొలిగించి, పిచ్చి మొక్కలు ఏమైనా ఉంటే జంగిల్ క్లియరెన్స్ కింద వాటన్నింటిని తొలిగించి,చివరగా రైతుల సమక్షంలోనే సర్వే రాళ్ళు పాతాలన్నారు,.ఆ విధంగా రైతుల ప్రమేయం స్పష్టంగా ఉండాలన్నారు. ప్రతి గ్రామ సచివాలయంలో సబ్ రిజిస్ట్రార్‌ను అందుబాటులో ఉంచుతామన్నారు. గ్రామాలు,ఆవాసాలు, పట్టణాలు, నగరాలతో కలిపి అటవీ ప్రాంతాలు మినహా 1.26లక్షల చదరపు కిలోమీటర్లమేర సర్వే, 17,460 గ్రామాల్లో సర్వే మొదటి విడతలో 5వేలు, రెండో విడతలో 6,500, మూడో విడతలో 5,500 గ్రామాల్లో సర్వేపట్టణాలు, నగరాల్లోని 3343.93 చదరపు కిలోమీటర్ల పరిధిలో సర్వే జరుగుతుందని వివరించారు.

రీసర్వేలో భాగంగా ప్రతి గ్రామానికి ఇద్దరు సర్వేయర్లు, ఒక విఆర్‌ఓ, ఒక విఆర్‌ఏలతో కూడిన బృందాలను ఏర్పాటు చేశామన్నారు. రీసర్వేలో సంతృప్తి చెందిన వారికి శాశ్వత భూహక్కు కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ కార్డు జారీచేయటం జరుగుతుందన్నారు. భూగర్భగనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ,సీఎం ముఖ్యసలహాదారులు అజేయ్ కల్లం, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వై,శ్రీలక్ష్మి,జీ. సాయిప్రసాద్, రజత్ భార్గవ్,బుడిత రాజశేఖర్, భూ గర్భగనులశాఖముఖ్యకార్యదర్శి గోపా లకృష్ణ ద్వివేది,ఐఎఎస్‌లు సిద్దార్ద జైన్,ఏఎండీ ఇంతియాజ్‌ఖాన్,ప్రవీణ్‌కుమార్, మోహన్ పలువురు ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# తిరస్కృతి

విచారణలో సిబిఐ. ఇడిల తరపున వాదించిన ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిసోడియాకు బెయిలు ఇవ్వరాదని కోర్టును కోరారు. ఆయనపై వున్న అభియోగాలు చాలా తీవ్రమైనవని, బెయిలు ఇస్తే సాక్షాలను తారుమారు చేసే ప్రమాదం వుందని, సాక్షులను బెదిరించే అవకాశం వుందని ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు. సిసోడియా తరపు న్యాయవాది ఈ వాదనలను ఖండించారు. తన క్లయింట్‌ను అకారణంగా అరెస్టు చేశారని, ఆయన భార్య అనారోగ్యంతో బాధపడుతుందని న్యాయవాది తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న రౌస్ అవెన్యూ కోర్టు సిబిఐ కేసులో సిసోడియాకు బెయిలు ఇచ్చేందుకు నిరాకరించింది.

# సీఎం జగన్‌తో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు భేటీ



**విజయవాడ,మార్చి31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పశుసంవర్ధక,మత్స్యశాఖామంత్రి డాక్టర్ సీదిరి అప్పల రాజుతో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం తన కార్యాలయంలో సమావేశమయ్యారు.తన నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్న డాక్టర్ సీదిరి అప్పలరాజుకు సీఎంవో కార్యాలయం నుంచి పిలుపు వచ్చింది.ఆయన కార్యక్రమాలన్నింటిని రద్దు చేసుకుని సీఎం కార్యాలయానికి చేరుకున్నారు. ఆయనతో పాటు శాసనసభ స్పీకరు తమ్మినేని సీతారామ్ సీఎం కార్యాలయానికి చేరుకున్నట్లు సమాచారం. సీదిరి సీఎం జగన్‌తో దాదాపు రెండుగంటలు భేటీ అయ్యారు.సీదిరితో సీఎం జగన్ ఏఏ విషయాలు మాట్లాడారనే విషయంపై స్పష్టత లేనప్పటికీ,త్వరలో రాష్ట్ర మంత్రివర్గం మార్పుల్లో నలుగురిని తప్పించి, కొత్తగా కొందరికి అవకాశం కల్పించే క్రమంలో మంత్రి సిదిరి సీఎం జగన్‌తో సమావేశం కావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సీఎం తొలి మంత్రి వర్గ విస్తరణలో దాదాపు ఆరునెలల తరువాత సీదిరి అవకాశం దక్కించి.రాజ్యసభకు ఎంపికైన అప్పటి మంత్రి మోపిదేవి వెంకటరమణ స్థానంలో సీదిరిని తీసుకున్నారు.త్వరలో ఆయన మంత్రి బాధ్యతలు చేపట్టి మూడేళ్లు అవుతుంది.ఈ క్రమంలో ఆయనకు మరో బాధ్యతను అప్పగించి, ఆయన స్థానంలో సీఎం జగన్ మంత్రిగా అవకాశం కల్పిస్తారనే ప్రచారం జరుగుతుంది.ఈ నేపథ్యంలో సీఎం జగన్‌తో భేటీ అనంతరం మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ మంత్రివర్గ విస్తరణ అంశాలకు సంబంధించి సీఎం జగన్ తనను పిలిపించలేదన్నారు. తన దృష్టిలో వైఎస్ఆర్‌సీపీ పార్టీలో ఎంపీఎంపీలంతా మంత్రులేనన్నారు. టీడీపీ వర్గాల నుండి వచ్చిన తనను సీఎం జగన్ గుర్తించి మంత్రి పదవిని ఇచ్చారన్నారు.మంత్రి పదవి నుంచి తనను తొలగిస్తారనే సమాచారం తన దగ్గరలేదని స్పష్టం చేసారు.సీఎం జగన్ ఏ నిర్ణయం తీసుకున్నారంటే, దాని వెనుక ఆలోచన ఉంటుందన్నారు.ఏపీ కేబినెట్‌లో మార్పులు జరుగుతున్నాయనే సమాచారం విస్తృతంగా జరుగుతున్న నేపథ్యంలో మంత్రి సీదిరితో సీఎం జగన్ భేటీ రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది.పలు ఊహాగానాలకు దారి తీసింది.మలి దశ మంత్రి వర్గవిస్తరణ అనంతరం తొలిసారిగా ద్వి...తాజా మంత్రివర్గం కూర్పులు చేసే సందర్భంలో తనకు అత్యంత సన్నిహితంగా, నమ్మకంగా ఉండేవారితో సీఎం జగన్ ముందుగానే మంతనాలు జరిపి నిర్ణయం తీసుకుంటున్నట్లు సమాచారం.

# ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటికి తీవ్ర అస్వస్థత

**ఉదయగిరి(నెల్లూరు) మార్చి 31 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గుండెనొప్పి రావడంతో మర్రిపాడులోని ఆయన స్వగృహంలోనే వైద్యులు పరీక్షించి నెల్లూరుకిగాని చెన్నైకి గాని వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తన అన్న రాజమోహన్‌రెడ్డి వల్లనే తనకు ఇలాంటి పరిస్థితులు వచ్చాయని ఆవేదన వ్యక్తంచేశారు. తన ఆరోగ్యం కుదుటపడిన తరువాత అన్ని విషయాలు వెల్లడిస్తానని తెలిపారు. **సవాళ్లు, ప్రతిసవాళ్లు:** ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి గురువారం ఉదయగిరి బస్టాండ్ సెంటర్‌లో కుర్చీ వేసుకొని కూర్చుని సవాళ్లు విసిరారు. శుక్రవారం మేకపాటి సవాళ్లకు కౌంటర్‌గా మాజీ సొసైటీ ఛైర్మన్ చేజర్ల సుబ్బారెడ్డి బస్టాండ్ సెంటర్‌లో కుర్చీ వేసుకొని కూర్చుని... తన స్థాయి దిగజార్చుకున్నాడని ఎమ్మెల్యే మేకపాటి ఉదయగిరి వదలి వెళ్లిపోవాలని సస్పెండ్ చేసింది. నియోజకవర్గం అంతా సంబరాలు చేసుకుంటున్నారు అంటు బస్టాండ్ సెంటర్‌లో కుర్చీ వేసుకొని కూర్చున్నారు. మేము లేనప్పుడు వచ్చి ప్రగల్భాలు పలకడం కాదు మేము ఉన్నప్పుడు రావాలని చేస్తూ ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మాజీ ఎంపిపి చేజర్ల సుబ్బారెడ్డి భారీగా తన అనుచరగణంతో ఉదయగిరి బస్టాండ్ చేరుకొని తొడగొడుతూ శేఖర్‌రెడ్డి..నువ్వు మగాడివైతే మేము ఆదిష్టానం నాయకత్వం సూచన మేరకు వైసీపీ కార్యకర్తలు, నాయకులు ఉదయగిరి బస్టాండ్ సెంటర్‌లో ఉన్నాం.. నువ్వు ఎంత సమయంలో రాగలిగితే అంత సమయంలో రా ఇక్కడే ఉంటామంటూ హెచ్చరికలు జారీ చేశారు. మరో వైపు చేజర్ల సుబ్బారెడ్డి ఎమ్మెల్యే మేకపాటి ఫోన్ చేసి సవాలు విసిరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉదయగిరి సిఐ గిరిబాబు సీతారామపురం, వరికుంటపాడు, దుత్తలూరు, ఉదయగిరి ఎస్‌ఐలతో కలిసి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మన నేల అలా ఉంది!

మన భూమి ఈ రంగుల్లో కనిపించింది. శాటిలైట్ ఓషన్ కలర్ మానిటర్ ఉంటుందని, సముద్రాల లోపల నిక్షిప్తమైన జలచరాలను సైతం గుర్తించే సామర్థ్యం ఉందని అప్పట్లోనే శాస్త్రవేత్తలు ప్రకటించి ఉన్నారు. భూమి, సముద్రాలు, వృక్షాలు అధ్యయనం కోసం మన శాటిలైట్లు ఉపయోగపడుతుంటాయి. ప్రస్తుతం ఆశ్చర్యపరుస్తున్న ఈ ఫొటోలను సంబంధించి శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగించిన ఇఓఎస్6 ఇచ్చే డేటాను తీసుకొని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ ఆర్‌ఎస్‌సి) ఇస్రోతో కలిసి డేటా కలెక్ట్ చేసింది. మొత్తం 2939 ఫొటోలను కలిపి ఈ ఒక్క ఫొటోను సృష్టించినట్లు చెప్తున్నారు. ఇవన్నీ ఒక్కొక్కటి కనీసం ఒక కిలోమీటరు ప్రదేశానికి రిజల్యూషన్ కలిగి ఉన్నాయి. ఇలా మొత్తం 300 జీబీ డేటాను ప్రాసెస్ చేశారు. ఇంత కష్టపడితే ఫలితం అదిరిపోయింది. భూమి సరికొత్తగా కనిపించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 1 నుంచి 15 మధ్యలో ఈ ఫొటోలను ఇఓఎస్‌లో ప్రవేశపెట్టిన అత్యాధునిక కెమెరాలు చిత్రించాయి. ఇస్రోకి చెందిన ఓషన్ కలర్ మానిటర్ (ఓసిఎం) మన భూమిని 13 రకాల వేవ్ లెంగ్త్‌లో పరిశీలిస్తుంది. తద్వారా భూమి, నీరు, సముద్రాల డేటాను అత్యంత గొప్పగా చిత్రీకరించి మనకు సమాచారం ఇస్తుంది. ఈ కారణంగానే ఇస్రో వారి మన శాటిలైట్ తీసిన ఫోటోలు నెటిజన్లను సైతం ఆకర్షిస్తూ ఆశ్చర్యపరుస్తూ మైండ్‌బ్లోయింగ్ అనేలా నచ్చుతున్నాయని చెప్తున్నారు. మన భారతీయ సాంకేతిక పరిజ్ఞానానికి పలువురు శభాష్ అంటున్నారు. భూమికి రొటీన్ కలర్స్ కాకుండా ఇటువంటి రంగులు ఎందుకు సెట్ చేశారంటే వీటి ద్వారా భూమి మరింత స్పష్టంగా కనిపిస్తుందని వేరే చెప్పక్కర్లేదు.




శుక్రవారం న్యూఢిల్లీలోని వాణిజ్యభవన్‌లో కొత్త విదేశీ వాణిజ్య విధానం విడుదల చేస్తున్న కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్

# వైభవంగా ధ్వజారోహణం

వీరబ్రహ్మం, జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ,రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జునరెడ్డిలు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా టిటిడిజెఈవో వీరబ్రహ్మం మాట్లాడుతూ ధ్వజారోహణంతో వైభవంగా రాములవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ ఉత్సవాల్లో ప్రదానంగా ఏప్రిల్ 3న హనుమంతు సేవ, ఏప్రిల్ 5 న కల్యాణోత్సవం, 6 వతేదీన రదోత్సవం, 8నచక్రస్నానం జరుగుతాయాన్నరు.కల్యాణం రోజున రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారుజిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకోని ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నమన్నారు. కల్యాణానికి విశేషంగా విచ్చేసే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పట్లు చేపడుతున్నమన్నారు. కంకణబట్టర్ రాజేష్‌కుమార్ మాట్లాడుతూముందుగా గరుడద్వజాపటాన్ని ఊరేగంపుగా తీసుకొచ్చి గరుడ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట నేత్రోల్మిలనం, నిర్వహించామన్నారు.ద్వజస్తంబానికి నవకలశపంచామృతాభిషేకం చేసినట్లుతెలిపారు. రాగతాల నివేదన ద్వారా ఇంద్రాది సకల దేవతలను నవగ్రహాలను అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వేద పండితులు చదుర్వేదపారాయణం చేశారు.ఈ కార్యక్రమంలో శిక్షణా కలెక్టర్ రాహుల్‌మీనా, ఎంపిపి గడ్డం జనార్ధన్‌రెడ్డి,తహసిల్దార్ శ్రీనివాసులరెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవోనటేష్‌బాబు, సూపరింటేండెంట్‌లు వేంకటేషయ్య,సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

**కల్యాణోత్సవ ఏర్పాట్లను పరిశిలించిన టిటిడి జెఈవో వీరబ్రహ్మం:** కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏప్రిల్ నెల 5 వతేదీన జరగనున్న సీతారాముల కాల్యాణోత్సవ ఏర్పాట్లను టిటిడి జెఈవో వీరబ్రహ్మం పరిశీలించారు. శుక్రవారం ఆయన జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మతో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కల్యాణోత్సవం రోజున పట్టువస్త్రాల సమర్పణకు వచ్చినప్పుడు ఆలయంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో జెఈవో చర్చించారు. జాయింట్‌కలెక్టర్ సాయికాంత్ వర్మ మాట్లాడుతూ జిల్లా నుంచి డిప్యూటేషన్ మీద నియమించిన సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆనంతరం ఆలయ వద్ద గల పరిపాలన భవనంలో జెఈవో వివిద విబాగాల ఆధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిఎఫ్‌వో శ్రీనివాస్,ఎస్ఈ వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, ఈఈ సుమతి,డిప్యూటీ ఈవోలు నటేష్‌బాబు, గుణభూషన్‌రెడ్డి, శివప్రసాద్, సుబ్రమణ్యం,ఆదనపు ఆరోగ్యాధికారి సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

# కేజ్రీవాల్‌కు గుజరాత్ హైకోర్టు జరిమానా

స్టే విధించింది. దీనిపై గతనెలలో హైకోర్టు విచారణ జరిపింది. గుజరాత్ యూనివర్సిటీ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. 'మోడీ విద్యార్హతలను దాచిపెట్టాల్సిన అవసరం లేదు. ఆ వివరాలు ఇప్పటికే పబ్లిక్ డొమైన్‌లో, యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో ఉన్నాయి. అయితే, ఈ వివరాలను ప్రత్యేకంగా బయటపెట్టడంలో ప్రజా ప్రయోజనమేమీలేదు. మరోవైపు ప్రధాని వ్యక్తిగత గోప్యతపై ప్రభావం చూపుతుంది. ఓ వ్యక్తి బాధ్యతారహిత అత్యుత్సాహానికి సమాధానం ఇవ్వాల్సిన అవసరంలేదు అని మెహతా వాదించారు. ఈ వాదనలను కేజ్రీవాల్ తరఫు న్యాయవాది ఖండించారు. ఆ పత్రాలు ఇంటర్‌నెట్‌లో అందుబాటులో లేవని, ఆధారాల కోసమే వాటి కాపీలను అడుగుతున్నామని తెలిపారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం శుక్రవారం తీర్పు వెల్లడించింది. మోడీ సర్టిఫికెట్లను పిఎంఒగానీ, యూనివర్సిటీగానీ చూపాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పింది. కేజ్రీవాల్‌కు రూ.25 వేల జరిమానా విధించింది. ఈ మొత్తాన్ని నాలుగు వారాల్లోగా గుజరాత్ లీగల్ సర్వీసెస్ అథార్టీలో జమ చేయాలని ఆదేశించింది. ప్రధాని మోడీ 1978లో గుజరాత్ యూనివర్సిటీ నుంచి డిగ్రీ, 1983లో ఢిల్లీ యూనివర్సిటీ నుంచి పిజి పూర్తి చేశారు.

## వారం - వర్జ్యం

**1-4-2023 శనివారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, శుక్ల పక్షం, కారి రేవతి
ఏకాదశి తె.03-51; ఆశ్లేష తె.04-32
వర్జ్యం సా.04-06 ల 05-52
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉత్సాహంగా గడుస్తుంది. విహార యాత్రలు చేస్తారు.
**వృషభం:** వృత్తి ఉద్యోగస్తులకు బాగుంటుంది. శుభ వార్తలు వింటారు.
**మిథునం:** సామాన్య ధన లాభం. ఆరోగ్య సలహాలు పాటించండి.
**కర్కాటకం:** వ్యాపారులకు ఆశించిన ఫలితాలు ఉండకపోవచ్చు.
**సింహం:** నూతన వస్తువులు కొనుగోలు. ప్రయత్నాలు ఫలిస్తాయి.
**కన్య:** ఆరోగ్య సమస్యలుంటాయి. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.
**తుల:** కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు.
**వృశ్చికం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ధన లాభం.ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.
**ధనుస్సు:** బంధువులను కలుసుకుంటారు. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.
**మకరం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. రుణాలు చేస్తారు.
**కుంభం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. రుణాలు తీరుస్తారు.
**మీనం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. రుణాలు తీర్చి ప్రశాంతత పొందుతారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:31/03/23

DAY - SINGAM SERIES Dr No:180
1st Prize Rs.100000/- 369949
2nd Prize Rs.7000/- 81558
3rd Prize Rs.3500/-
04752 05511 08494 19452 24207
43240 49797 66395 82089 85275
4th Prize Rs.200/-
0641 1030 3648 4450 4656 7657 8286
8581 8727 9350
5th Prize Rs.100/-
2497 3225 3226 3544 6082 7566 8044
8163 8950 9979
6th Prize Rs.50/-
0055 1345 2821 4565 5778 7558 8993
0063 1349 2967 4734 5789 7584 9168
0082 1360 3038 4784 5808 8178 9311
0210 1448 3049 4891 6067 8406 9454
0259 1779 3129 4944 6167 8427 9510
0493 1803 3140 4997 6206 8594 9532
0632 1814 3238 5042 6262 8627 9726
0727 1872 3342 5099 6437 8670 9868
0913 1989 3385 5136 6868 8693 9936
0991 2044 3552 5171 6957 8704 9974
1090 2118 3604 5315 7003 8719
1140 2158 3653 5396 7096 8816
1311 2221 4101 5454 7124 8942
1315 2515 4335 5548 7229 8952
1338 2749 4338 5608 7500 8988

DAY - KUIL SERIES Dr No:180
1st Prize Rs.100000/- 512128
2nd Prize Rs.7000/- 09801
3rd Prize Rs.3500/-
06531 11885 15936 19153 53817
54664 59990 64983 67421 72131
4th Prize Rs.200/-
0060 0271 0329 0890 2736 3153 3728
5795 8323 9625
5th Prize Rs.100/-
1098 2102 2296 2510 2716 2888 3994
4494 7479 8968
6th Prize Rs.50/-
0121 1339 2841 4285 5812 6725 8347
0137 1390 2847 4332 5883 6986 8556
0316 1579 2885 4594 5929 7273 8561
0447 1661 2909 4595 6112 7477 8893
0489 1733 2936 4662 6167 7597 9055
0602 1749 3172 4693 6212 7613 9116
0707 1780 3286 4752 6217 7651 9337
0875 2190 3316 4779 6348 7652 9451
0928 2229 3492 4874 6371 7722 9664
0934 2333 3520 5344 6382 7735 9997
0943 2481 3626 5397 6421 7749
0991 2517 3961 5595 6481 7924
1086 2661 4104 5601 6567 7987
1142 2702 4195 5670 6570 8195
1233 2783 4204 5748 6676 8220

## ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:31/03/23

DAY - ROSA SERIES Dr No:180
1st Prize Rs.100000/- 844241
2nd Prize Rs.7000/- 76305
3rd Prize Rs.3500/-
02127 13086 18407 25241 32700
33919 48547 51606 56973 60853
4th Prize Rs.200/-
1029 4013 4519 6006 6187 6374 6550
7993 8723 9587
5th Prize Rs.100/-
2105 5022 5178 6180 6628 7795 7996
8962 9075 9585
6th Prize Rs.50/-
0112 1729 2914 4655 5775 7525 9012
0424 1730 3001 4815 5903 7719 9216
0582 1731 3355 4940 5916 7838 9283
0673 1849 3537 5097 6064 7850 9479
0678 1949 3741 5148 6160 8012 9642
0867 2079 3818 5337 6210 8207 9655
0918 2142 3865 5346 6220 8214 9687
0946 2235 3886 5360 6232 8290 9763
0958 2279 3933 5371 6435 8294 9846
1281 2360 4010 5426 6627 8402 9909
1298 2419 4135 5522 6653 8449
1321 2426 4190 5556 6697 8507
1328 2680 4304 5561 7200 8586
1477 2753 4469 5663 7520 8666
1605 2899 4583 5715 7521 9003

DAY - DEAR SERIES Dr No:180
1st Prize Rs.100000/- 263687
2nd Prize Rs.7000/- 98573
3rd Prize Rs.3500/-
02149 08271 16159 17399 22233
34995 55364 68359 77170 89534
4th Prize Rs.200/-
0346 1559 1653 2319 4034 4838 5972
5996 9022 9609
5th Prize Rs.100/-
1337 1358 2462 2547 3122 3545 3739
7599 8663 9967
6th Prize Rs.50/-
0065 1004 2513 3916 5608 7356 9136
0075 1256 2733 3963 5882 7447 9175
0104 1303 2767 4072 5912 7449 9282
0183 1387 2814 4218 5956 7538 9417
0261 1634 2815 4236 5958 7550 9418
0284 1649 2849 4485 6015 7600 9683
0326 1684 2901 4615 6209 7928 9732
0392 1794 3112 4804 6283 8488 9821
0406 1856 3259 4922 6331 8510 9873
0456 1875 3406 4989 6682 8608 9973
0706 1942 3445 5111 6710 8610
0713 1949 3490 5135 6916 8622
0790 1962 3498 5488 7167 8634
0841 2276 3511 5502 7216 8678
0853 2343 3915 5577 7353 8836

## THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:31/03/23

DAY - THANGAM SERIES Dr No:180
1st Prize Rs.100000/- 185936
2nd Prize Rs.7000/- 39880
3rd Prize Rs.3500/-
01848 16232 18623 50675 68619
69764 73695 79007 81265 96475
4th Prize Rs.200/-
1465 2218 4344 6164 6346 8625 8808
8844 9371 9566
5th Prize Rs.100/-
0055 1584 1889 2585 2607 4589 5194
6091 6199 8364
6th Prize Rs.50/-
0025 2057 2962 4779 5797 7501 8649
0049 2079 3002 4960 5848 7577 8698
0145 2104 3260 5010 6117 7604 8813
0215 2221 3320 5032 6206 7717 8900
0608 2276 3709 5126 6294 7723 9212
1199 2335 3965 5159 6318 7943 9390
1207 2398 4060 5183 6363 8072 9595
1364 2629 4380 5410 6431 8091 9605
1396 2630 4419 5421 6461 8092 9639
1726 2638 4579 5547 6524 8173 9761
1758 2642 4681 5624 6760 8259
1769 2649 4694 5653 6815 8310
1800 2793 4712 5665 6869 8327
1936 2850 4730 5683 6918 8389
2005 2912 4756 5772 6920 8607

DAY - VAIRAM SERIES Dr No:39
1st Prize Rs.50000/- 563257
2nd Prize Rs.7000/- 59796
3rd Prize Rs.3500/-
01612 04519 10960 16465 51066
51354 57792 66555 69787 80674
4th Prize Rs.200/-
0571 1292 1296 3021 3049 3401 4032
4304 6512 7496
5th Prize Rs.100/-
0244 1620 4263 5237 5339 5859 7188
7782 7848 8234
6th Prize Rs.50/-
0212 1830 3787 4692 6741 8022 9297
0270 2351 3807 4820 6865 8030 9301
0291 2597 3879 5200 6944 8050 9332
0401 2627 3900 5269 6987 8078 9459
0705 2661 3960 5301 6992 8204 9636
0709 2689 3961 5385 7122 8219 9653
0945 2847 3973 5617 7255 8294 9709
1018 2985 4089 5904 7457 8361 9742
1331 3070 4113 5905 7493 8560 9911
1347 3124 4158 6141 7554 8678 9994
1406 3272 4242 6353 7577 8784
1599 3284 4276 6416 7656 8802
1709 3290 4416 6494 7663 8806
1813 3479 4602 6643 7772 8824
1820 3720 4685 6678 7917 9012

## NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:31/03/23

DAY - NALLANERAM SERIES Dr No:180
1st Prize Rs.50000/- 188135
2nd Prize Rs.7000/- 30963
3rd Prize Rs.3500/-
35908 56928 61896 73166 73761
73992 74071 82833 93539 94217
4th Prize Rs.200/-
0072 1435 2301 3137 3886 4371 6906
7582 7639 9967
5th Prize Rs.100/-
0661 2574 4248 4466 7253 7442 8511
8671 9262 9379
6th Prize Rs.50/-
0100 1432 2653 4084 6364 7947 8818
0156 1521 2695 4327 6550 8036 8945
0260 1559 2743 4354 6859 8043 9037
0290 1761 2901 4375 6908 8050 9135
0330 1765 2923 4634 6915 8084 9169
0480 2104 2986 4785 7017 8163 9230
0504 2167 3069 4848 7415 8205 9418
0516 2187 3167 4876 7596 8220 9493
0761 2246 3218 4885 7621 8265 9750
0905 2250 3273 4922 7631 8416 9841
0935 2259 3551 6009 7645 8461
0966 2316 3745 6011 7648 8502
1021 2449 3839 6031 7789 8582
1293 2566 3947 6035 7793 8588
1390 2639 3949 6193 7854 8685

DAY - MANI SERIES Dr No:39
1st Prize Rs.50000/- 692547
2nd Prize Rs.7000/- 51510
3rd Prize Rs.3500/-
11173 20368 25192 49557 70132
72886 80592 87100 88273 89443
4th Prize Rs.200/-
3248 3409 3733 4571 4738 5569 6812
8422 8765 9987
5th Prize Rs.100/-
0458 0626 1534 3047 3344 5229 5275
7443 7676 9677
6th Prize Rs.50/-
0165 2066 3551 4796 6377 7632 9021
0353 2170 3612 4910 6423 7690 9113
0404 2213 3614 5063 6515 7854 9133
0434 2221 3663 5134 6566 7862 9267
0565 2353 3678 5428 6609 7925 9314
0607 2357 3685 5442 6697 7972 9522
0608 2564 3737 5482 6744 8086 9634
0729 2593 3921 5536 6778 8099 9640
0759 2600 3922 5574 6918 8411 9680
0967 2629 3924 5788 7107 8595 9740
1117 2701 4018 6082 7207 8696
1194 2731 4164 6087 7290 8746
1744 2941 4265 6102 7458 8802
1828 2952 4454 6266 7494 8939
1860 3219 4513 6267 7599 8980

## KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:31/03/23

DAY - KUMARAN SERIES Dr No:180
1st Prize Rs.50000/- 485973
2nd Prize Rs.7000/- 44399
3rd Prize Rs.3500/-
15461 22484 25793 37991 48717
52186 53166 56415 71064 71323
4th Prize Rs.200/-
0282 3174 3712 5370 6492 6812 8059
8173 8212 9216
5th Prize Rs.100/-
0214 1000 1535 1599 2597 3014 4908
5857 7154 9694
6th Prize Rs.50/-
0075 0944 2302 4253 5980 7532 8977
0124 1049 2331 4336 6396 7549 9020
0186 1055 2538 4348 6420 7645 9061
0210 1248 2552 4405 6611 7834 9075
0311 1371 2595 4624 6660 8062 9377
0375 1455 2837 4723 6680 8110 9453
0463 1498 3030 4914 6740 8193 9469
0610 1514 3117 5147 6813 8301 9526
0663 1567 3263 5179 6867 8331 9829
0664 1634 3322 5289 6933 8347 9910
0672 1636 3443 5325 6969 8437
0697 1677 3550 5542 7042 8463
0859 1762 3797 5754 7063 8578
0926 1887 4145 5830 7125 8766
0934 2016 4236 5858 7474 8844

DAY - VISHNU SERIES Dr No:180
1st Prize Rs.50000/- 247968
2nd Prize Rs.7000/- 65215
3rd Prize Rs.3500/-
25056 31269 38202 49046 57251
70970 82155 86844 92706 96051
4th Prize Rs.200/-
0458 0478 1180 3642 5661 6645 6937
7205 8570 9086
5th Prize Rs.100/-
0509 1244 1667 2759 3521 3706 3828
4536 6970 8941
6th Prize Rs.50/-
0059 0977 2775 3909 5613 7456 9422
0063 1029 2787 4006 5632 7526 9476
0142 1114 2833 4287 5672 7625 9512
0309 1320 2907 4299 5706 7678 9534
0311 1632 2986 4540 5816 7850 9668
0319 1734 3044 4616 5952 8010 9674
0342 1798 3244 4669 6099 8029 9721
0355 1808 3339 4850 6234 8411 9769
0704 2035 3425 4894 6294 8596 9814
0765 2048 3460 4968 6336 8651 9947
0821 2472 3550 5049 6390 8929
0828 2530 3739 5378 6470 9070
0930 2592 3764 5404 6531 9379
0972 2686 3837 5428 6892 9395
0975 2734 3883 5469 7011 9412

## SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:31/03/23

SWARNALAXMI SERIES Dr No:180
1st Prize Rs.50000/- 598526
2nd Prize Rs.7000/- 35757
3rd Prize Rs.3500/-
14785 27547 35807 46289 53693
59763 68993 79762 84769 96345
4th Prize Rs.200/-
1013 1600 3220 3397 4894 5953 6090
8000 8627 8972
5th Prize Rs.100/-
1976 2433 3114 4618 4801 5479 6586
7401 8620 8871
6th Prize Rs.50/-
0037 1822 3371 4739 6188 7535 8811
0043 1871 3387 4876 6190 7550 8897
0114 1943 3400 4987 6258 7698 9039
0144 2051 3415 5089 6412 7873 9206
0211 2306 3469 5092 6552 7909 9488
0322 2548 3597 5138 6575 8190 9507
0369 2691 3627 5154 6728 8244 9546
0687 2695 3636 5194 7059 8247 9593
0736 2706 3991 5203 7081 8288 9678
0754 2805 4154 5440 7177 8297 9692
1014 2939 4331 5523 7251 8319
1017 2979 4361 5525 7305 8354
1530 2998 4501 5565 7382 8610
1676 3013 4584 5602 7387 8751
1800 3243 4645 5644 7464 8757

DAY - LION SERIES Dr No:39
1st Prize Rs.50000/- 742632
2nd Prize Rs.7000/- 73167
3rd Prize Rs.3500/-
14745 24739 34868 48032 58358
69423 79345 82351 85263 95374
4th Prize Rs.200/-
2062 3033 4097 5214 5764 6086 6506
7292 8387 8594
5th Prize Rs.100/-
1357 1504 2089 2153 3724 4247 4827
5226 7361 8595
6th Prize Rs.50/-
0089 1817 2462 3790 5291 7105 8884
0150 1828 2650 3802 5377 7116 8894
0195 1841 2681 3873 5485 7149 9189
0224 1935 2794 3971 5893 7446 9411
0472 2065 2910 4048 5920 8080 9552
0482 2201 2932 4113 6478 8164 9568
0619 2205 2943 4322 6491 8208 9696
0695 2233 2955 4358 6510 8338 9770
1031 2239 3073 4380 6693 8369 9899
1042 2347 3134 4388 6872 8410 9918
1215 2349 3442 4415 6908 8466
1281 2371 3636 4536 6937 8644
1388 2402 3639 5054 6968 8687
1568 2408 3723 5094 6989 8785
1722 2450 3758 5206 7073 8863



## కౌన్సిల్ సమావేశానికి పెట్రోలు బాటిల్‌తో కౌన్సిలర్ సురేష్‌బాబు

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** జంగారెడ్డిగూడెం మున్సిపాల్టీలో తన వార్డు నుంచి ఎన్నికైన రెండేళ్ళు అవుతున్నా ఒక్క అభివృద్ధి కార్యక్రమం జరగలేదని, పలు పర్యాయాలు అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా చేయకపోవడంతో నిరసనగా తాను ఆత్మహత్య చేసుకుంటానని అధికార పక్షానికి చెందిన తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ సంకు సురేష్‌బాబు పెట్రోలు బాటిల్‌తో ఆత్మహత్యాయత్నం చేయడం సమావేశంలో కలకలం రేపింది. సాధారణ సమావేశం చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. తాను వైసీపీ పార్టీకి చెందిన వాడినని, పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళు అవుతోందని, మున్సిపల్ కౌన్సిలర్‌గా తాను ఎన్నికై రెండేళ్ళు అవుతున్నా తాను ప్రధానంగా ప్రజల కోసం కోరిన కల్వర్టు డ్రెయినేజీ, పైపు లైన్, రోడ్లు వేయకపోవడంతో ప్రజలు ముందుకెళ్ళలేకపోతున్నానని ఆవేదనతో కన్నీటి పర్యంతమయ్యారు. ఆయన పక్కనే కూర్చున్న జనసేన పార్టీకి చెందిన నాల్గవ వార్డు కౌన్సిలర్ వలవల తాతాజీ ఆ పెట్రోలు బాటిల్‌ను తీసుకొనడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కౌన్సిలర్ల ఈ సంఘటనతో నిశ్చేష్టులయ్యారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని, వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని, సహకరిస్తామని చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, కమిషనర్ దుర్గాప్రసాద్ హామీనివ్వడంతో కౌన్సిలర్ సురేష్‌బాబు శాంతించారు. ఆ పెట్రోలు బాటిల్‌ను మున్సిపల్ సిబ్బందితో దూరంగా పడవేయించారు.

## మరో విద్యుత్తు ఉద్యమానికి ఆస్కారమివ్వకండి

### సిఎం జగన్‌కు రామకృష్ణ లేఖ

**విజయవాడ,మార్చి31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మరో విద్యుత్తు ఉద్యమానికి ఆస్కారమివ్వకండంటూ సీపీఐ రాష్ట్ర సమితి కార్యదర్శి ,మాజీ ఎంఎల్ఎ కె.రామకృష్ణ ఏపీ సీఎం జగన్‌కు లేఖను రాసారు.ఈ లేఖ పత్రులను మీడియాకు విడుదల చేసారు.2020-21 విద్యుత్తు వినియోగంపై ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో యూనిట్టుకు 65 పైసలు వరకు వసూలు చేసే ఆదేశాలు ఇవ్వటం తగునా? అని రామకృష్ణ ప్రశ్నించారు.గత ఎన్నికల సందర్భంగా విద్యుత్తు చార్జీలు పెంచబోమని ఇచ్చిన హామీ తుంగలో తొక్కారన్నారు.ఇది మాట తప్పటం,మడమ తిప్పటం కాదా? అన్నారు. అదానీ బొగ్గుకొనుగోలుకు అధిక ధరను ఇస్తూ,ప్రజలపై విద్యుత్తు చార్జీలు భారం మోపటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విద్యుత్తు సర్దుబాటు చార్జీల భారాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు.ప్రజా రంజక పాలనంటే పదే,పదే విద్యుత్తు చార్జీల భారాలు ప్రజలపై మోపటమా అని ప్రశ్నించారు.2014-19 విద్యుత్తు వినియోగంపై ట్రూ అప్ చార్జీల పేరుతో రూ.2900 కోట్లు వినియోగదారులపై భారం మోపారన్నారు. మరో రూ.30383 కోట్లు గుదిబండ వేసేందుకు సిద్ధమయ్యారని ఆయన అన్నారు.

## టిటిడి యాజమాన్య పద్ధతులపై ఐఐటి ప్రొఫెసర్లు పుస్తక వివరణ



**తిరుమల,మార్చి 31ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఆలయం గురించి ,ఇక్కడ భక్తులకు అందిస్తున్న సేవలు, సౌకర్యాలపై రచయితలు లక్నో అహ్మాదాబాద్‌కు చెందిన ఐఐఎం ప్రొఫెసర్లు ఎన్.రవిచంద్రన్, వెంకటరమణయ్య చక్కగా పుస్తకంలో వివరించారని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి అభినందించారు. ఈ పుస్తకాన్ని శుక్రవారం ఉదయం పద్మావతి విశ్రాంతి గృహంలో రచయితలు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్, జెఇఒ సదాభార్గవి, సిఇ నాగేశ్వరరావు, అన్నమాచార్యప్రాజెక్టు డైరెక్టర్ ఆకెళ్ళ విభీషణ శర్మతోకలసి పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఛైర్మన్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ 2017వసంవత్సరంనుంచి 2021 వరకు టిటిడి యాజమాన్య నిర్వహణ, భక్తుల రద్దీ నిర్వహణ, దర్శనం,అన్నప్రసాద వితరణ,లడ్డూల తయారీ, పంపిణీ, వసతి కల్పన అన్ని అంశాల్లో టిటిడి యాజమాన్య పద్ధతుల గురించి పరిశీలన చేసి చక్కగా పొందుపరిచారన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద కల్యాణకట్ట నిర్వహణ విధానం, మహిళ భక్తులు తలనీలాలు సమర్పించడానికి మహిళా క్షురకులను నియమించిన విషయాలు చక్కగా వివరించారని చెప్పారు. కల్యాణకట్ట, ప్రసాదాల పంపిణీ, సామాజిక సేవా కార్యక్రమాలు, ఆన్‌లైన్‌లో గదులు, దర్శనం టిక్కెట్లు బుక్‌చేసుకోవడం ,విరాళాలు తీసుకోవడం వంటి విషయాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని టిటిడి ఎలా వాడుకుంటుందో చక్కగా రాశారని చెప్పారు. ఎంతో శ్రద్ధతో, ఓపికతో పుస్తకం రాసిన రచయితలు ఎన్.రవిచంద్రన్, వెంకటరమణయ్య లను ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఇఒ ధర్మారెడ్డి అభినందించారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. 2021 తరువాత తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న ధార్మిక, సేవా కార్యక్రమాలు, ప్రకృతి సేంద్రీయ గో ఆధారిత వ్యవసాయంతో పండించిన ఉత్పత్తులతో శ్రీవారికి నైవేద్యాలు తయారీ,వెంకన్న ఆస్తులు పరిరక్షణ, బంగారం డిపాజిట్లు, శ్వేతపత్రం, పదిరోజుల వైకుంఠద్వార దర్శనం, పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం, సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం తదితర విషయాలను ఛైర్మన్ సుబ్బారెడ్డి రచయితలకు వివరించారు.

## సోమశిల, కండలేరు జలాశయాల పరిధిలో 4.25 లక్షల ఎకరాలకు సాగునీరు: మంత్రి కాకాణి

**నెల్లూరు అర్బన్, మార్చి31,ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో రెండో పంట రబీకి సంబంధించి సోమశిల,కండలేరు జలాశయాల పరిధిలో 4.25లక్షల ఎకరాల ఆయకట్టుకు 46టీఎంసీల నీటిని విడుదల చేసేందుకు జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశంలో తీర్మానించి



నట్లు రాష్ట్ర వ్యవసాయ,సహకార,మార్కెటింగ్,ఫుడ్ ప్రాసెసిగ్ శాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వెల్లడించారు. శుక్రవారం నెల్లూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పీ చైర్పర్సన్ ఆనం ఆరుణమ్మ, జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబు రెడ్డితో కలిసి రాష్ట్రవ్యవసాయ శాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి జిల్లా స్థాయి సలహామండలి సమావేశం నిర్వహించారు. కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు మాట్లాడుతూ రెండో పంటకు పుష్కలంగా నీరు అందించేందుకు అన్ని చర్యలు చేపట్టామని చెప్పారు. జిల్లాలో ఉన్న రెండు రిజర్వాయర్లో నీరు అందుబాటులో ఉందని వెల్లడించారు. రైతులందరూ తక్కువ నీటి వినియోగంతో పండే చిరు ధాన్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించడం శుభపరిణామమన్నారు.అనంతరం మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సాగునీరు, వ్యవసాయ సలహా మండలి సమావేశాల్లో ప్రజాప్రతినిధులు,రైతులు సూచించిన అన్ని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. సచివాలయ స్థాయి, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వ్యవసాయ సలహామండలిని ఏర్పాటు చేసి రైతు సమస్యలపై దృష్టి సారిస్తామని వెల్లడించారు. ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు బల్లి కళ్యాణ్‌చక్రవర్తి, వాకాటి నారాయణరెడ్డి, కందుకూరు శాసనసభ్యులు మాను గుంట మహీధర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్,రైతుసంఘాల నాయకులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### బోయి వాల్మీకులను ఎస్టీలో చేర్చవద్దంటూ

# రోడ్లపై భైఠాయించిన గిరిజనులు

● తొమ్మిది గంటలు పాటు రాకపోకలు నిలుపుదల ● వైసిపి ఫ్లెక్సీల చింపివేత ● ఆసరాకు వచ్చే ఎమ్మెల్యేను అడ్డుకుని ప్రశ్నించాలని పిలుపు

**రాజవొమ్మంగి, మార్చి 31, ప్రభాతవార్త:** బోయి వాల్మీకులు, బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాల్లో చేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర మన్యం బంద్‌లో భాగంగా శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో తొమ్మిది గంటలు పాటు రాకపోకలు నిలుపుదలతో



రోడ్డుపై భైఠాయించిన గిరిజనులు

బంద్ జరిగింది. దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేసారు. రాకపోకలు స్థంబించి రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి, ప్రభుత్వ కార్యాలయాలు తెరిచి ఉంచినా, ఎవ్వరూ అటువైపు ఎన్ని లేని పరిస్థితి ఏర్పడింది. జెడ్డంగి, దూసరపాము..లబ్బర్తి జంక్షన్, రాజవొమ్మంగి జంక్షన్‌ల వద్ద ఆదివాసీ ఉద్యోగ, ప్రజాప్రతినిధులు, ఆదివాసీయులు, యుటిఎఫ్, సిఐటియు నాయకులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారు. ఏలేశ్వరం.. నర్సీపట్నం మధ్య రాకపోకలు పూర్తిగా స్థంబించాయి. ఆర్టీసీ బస్సులు పూర్తిగా నిలుపుదల జరిగింది. అత్యవసర వైద్యసేవలకు మాత్రమే రాకపోకలను అవకాశం ఇచ్చారు. ఏప్రిల్ ఒకటో తేదీన రాజవొమ్మంగి మండలకేంద్రంలో జరిగే వైయస్ఆర్ ఆసరా కార్యక్రమానికి ఏఒక్క గిరిజన మహిళ వెళ్ళకూడదని గిరిజన సంఘనేతలు తెడ్ల అబ్బాయి, తెడ్ల రాంబాబు పత్రికాప్రకటనలో పేర్కొన్నారు. జీవో నెంబరు 52ను రద్దు చేయాలని ఆదివాసీనేత శింగిరెడ్డి అచ్చారావు అన్నారు. వైయస్ ఆసరా కార్యక్రమానికి వచ్చే ఎమ్మెల్యేని అడ్డుకుని బోయి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడంపై ప్రశ్నించాలని ఆదివాసీ నేత తాము సూరిబాబు అన్నారు. రాజవొమ్మంగి గాంధీబొమ్మ సెంటర్ వద్ద కమ్యూనిటీ హాలు ప్రాంతంలో ఉన్న వైసిపి ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చింపివేయడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. దూసరపాము అడ్డ రోడ్డు వద్ద జరిగిన కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు మాట్లాడుతూ బెంతు ఒరియా, బోయి వాల్మీకులను ఎస్టీల జాబితాలో చేర్చడంలో తీర్మానం చేస్తుంటే ఏడు గురు గిరిజన ఎమ్మెల్యేలు, మంత్రి ఏమి చేస్తున్నా రన్నారు. గిరిజన తెగలు అభిప్రాయం అవసరం లేదా అని అన్నారు. అసెంబ్లీలో తీర్మానాలను వెనక్కి తీసుకునేవరకూ ఐటిడిఏ, కలెక్టరేట్ కార్యాలయాలను కూడాముట్టడి చేద్దామని పెద్దిరాజు పిలుపు నిచ్చారు. ఏప్రిల్ 3తేదీన జరిగే రాజవొమ్మంగి మండల పరిషత్ సమావేశానికి వచ్చే గిరిజన ప్రజాప్రతినిధులను ఎస్టీ జాబితాలో చేర్చడానికి జరిగిన తీర్మానంపై వారి అభిప్రాయాలను అడగాలని అన్నారు. ఏప్రిల్ తొమ్మిదో తేదీన విశాఖలో జరిగే న్యాయ సదస్సుకు ముఖ్యనేతలు వెళ్ళాలని పెద్దిరాజు తెలిపారు. ఆదివాసీ నేత వంతు బాలకృష్ణ మాట్లాడుతూ అసెంబ్లీ తీర్మానాన్ని వెనక్కి తీసుకోకపోతే ఆదివాసీల మనుగడకే ముప్పు ఉందన్నారు. రాజవొమ్మంగి అల్లూరి జంక్షన్ వద్ద గిరిజన సాంస్కృతిక నృత్యాలను ప్రదర్శించారు. రాజవొమ్మంగి సిఐ బాజీలాల్ ఆధ్వర్యంలో రాజవొమ్మంగి, జెడ్డంగి ఎస్ ఐలు తొర్లపాటి గోపి నరేం ద్రప్రసాద్, కె.షరీఫ్ పర్య వేక్షణలో పోలీసులు బందోబస్తు విధులను నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు ఆధ్వర్యంలో బోజనాలను ఏర్పాటు చేసారు.ఈకార్యక్రమంలో వంతు బాలకృష్ణ, తాము సూరిబాబు, తెడ్ల అబ్బాయి, తెడ్ల రాంబాబు, సర్పంచులు కోండ్లసూరిబాబు, కుంజం జగన్నాధం, గొల్లపూడి రమణి, ఆగూరి సుబ్బలక్ష్మి, చీడి శివ, మిరియాల గణిలక్ష్మి, మిరియాల సత్యవతి, యుటిఎఫ్ నేతలు దాసరి పైడిమల్లి, పొట్ట బోయిన రమణ,ఆగూరి వెంకటరమణ, శింగిరెడ్డి అచ్చారావు, పులిమెట్ల మోహన్‌రావు, వజ్రపు అప్పారావు, చీడిపల్లిఅప్పారావు,మఠం విజయ్‌బాస్కర్, బొడా రపుకృష్ణ, బారీ ఎత్తున గిరిజనులు, ఉపాధ్యా యులు, ఉద్యోగులు పాల్గొని బంద్‌కు సంఘీభావం తెలిపారు.

# 18నెలల్లో 30.66కోట్ల అగరబత్తీల విక్రయాలు

### ప్రతి భక్తుడికి చేరాలనే సంకల్పం

### రూ.2కోట్లతో రెండవదశ తయారీప్లాంట్

### ప్రారంభంలో ఛైర్మన్ సుబ్బారెడ్డి

**తిరుమల,మార్చి 31ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుతోబాటు తిరుమల ఆలయంలోని ఉప ఆలయాల్లో ,తిరుపతిలోని స్థానిక ఆలయాల్లో దేవుళ్ళకు అలంకరింపజేసి వినియోగించిన పూలతో తయారవుతున్న సువాసనల పరిమళభరితమైన అగరబత్తీలు భక్తులకు మరింతగా అందించాలనే టిటిడి చర్యలు తీసుకుంది. ఇందుకోసం తాజాగా 2కోట్లరూపాయలతో ఏర్పాటుచేసిన రెండవ యూనిట్ అగరబత్తీలు ఉత్పత్తి ప్లాంట్‌ను శుక్రవారం తిరుపతిలోని ఎస్వీగోశాలలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రారంభించారు. టిటిడి బోర్డుసభ్యుడు పోకల అశోక్‌కుమార్, టిటిడి జెఇఒ సదాభార్గవి, ఎస్వీపశువైద్యవిశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పద్మనాభరెడ్డి, టిటిడి సిఇ నాగేశ్వరరావు, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాధరెడ్డి, దర్శన్‌సంస్థ ప్రతినిధులు, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇక్కడ మీడియాప్రతినిధులతో ఛైర్మన్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ టిటిడి పాలకమండలి,పూర్వ ఇఒ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి,అప్పటి అదనపు ఇఒ ఏవి ధర్మారెడ్డి మంచి ఆలోచనతో దేవుళ్ళకు వినియోగించి తొలగించిన పూలతో వ్యాపారధోరణితోగాక భక్తిభావంతో తయారుచేసిన అగరబత్తీలను భక్తులకు అందించాలనే సంకల్పం శ్రీకారం చుట్టారన్నారు. ఈ మేరకు తిరుపతిలోని ఎస్వీ గోశాల ప్రాంగణంలో తొలిప్లాంట్‌ను ఏర్పాటుచేసి, 2021 సెప్టెంబర్ 13న 7రకాల అగరబత్తీలను తయారుచేయడం ,మార్కెట్లోకి తీసుకువచ్చి విక్రయించడం ప్రారంభమైందన్నారు. తొలిరోజుల నుంచి ఇటీవల వరకు రోజుకు 15వేల అగరబత్తుల ప్యాకెట్లు ఏడు రకాలు



తయారయ్యేవన్నారు. 18నెలల కాలంలో దాదాపు 30.66కోట్ల అగరబత్తీలు ప్యాకెట్లు విక్రయాలు జరిగాయన్నారు. 2021 నుంచి దేశవిదేశాల్లోని భక్తుల నుంచి వస్తున్న అనూహ్యస్పందనతో వినియోగించిన పూలతో తయారైన అగరబత్తీలకు విశేష డిమాండ్ ఉందన్నారు. తిరుమలకు వచ్చిన భక్తులు వెంకన్న లడ్డూలతో బాటు అగరబత్తీలు కొనుగోలు చేస్తున్నారు. భక్తుల డిమాండ్‌కు తగ్గట్లు ఉత్పత్తి జరగకపోడంతో దేశంలోని భక్తులు టిటిడి అగరబత్తీలకోసం నిరీక్షిస్తున్నారన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని అగరబత్తీల ఉత్పత్తి సామర్థ్యాన్ని రెండింతలు చేయాలని నిర్ణయించామన్నారు. ఇందులో భాగంగా మొదటి ప్లాంట్ పక్కనే 2కోట్ల రూపాయలతో రెండవప్లాంట్ సిద్ధం చేయడంతో 200మంది మహిళ సిబ్బందితో ప్రస్తుతం రోజుకు 30వేల అగరబత్తీల ప్యాకెట్లు ఉత్పత్తి చేస్తున్నట్లు ఛైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు. డిమాండ్ తగ్గట్లుకు అగరబత్తీలను ఉత్పత్తి చేసి మరింత ఎక్కువమంది భక్తులకు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. భక్తులు కూడా భగవంతుని సాక్షాత్కారంలా ఈ అగరబత్తీలను కొనుగోలుచేసి విశేషస్పందన తెలియజేస్తున్నారన్నారు.

## స్వచ్ఛమైన పాలు,పెరుగు,నెయ్యి ఉత్పత్తి దిశగా టిటిడి అడుగులు!

### 150వరకు దేశీయ గోవుల సమీకరణ

### రూ.11కోట్లతో ఫీడ్‌మిక్సింగ్ ప్లాంట్

### ప్రారంభోత్సవంలో ఛైర్మన్ సుబ్బారెడ్డి



**తిరుమల,మార్చి 31ప్రభాతవార్తప్రతినిధి:** ద్వాపరయుగంలో శ్రీకృష్ణభగవానుడే కలియుగంలో సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామిగా అవతరించి భక్తులను కటాక్షిస్తున్న నేపధ్యంలో, స్వామివారి నిత్యకైంకర్యాలకు అవసరమైన పాలు,పెరుగు, వెన్న,నెయ్యి స్వచ్ఛమైనవి తయారుచేసే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాచరణ సిద్ధం చేసింది. ఇందుకోసం టిటిడికి ప్రతి రోజూ అవసరమైన 4వేల లీటర్ల పాలును దశలవారీగా చేరుకునే అవకాశం కలుగుతుంది. దేశవాళీ గోజాతులను అభివృద్ధి చేయడానికి దాతల సహకారంతో 500 దేశవాళీ గోవులను సమీకరించాలని టిటిడి నిర్ణయించింది. ఇందులో ఇప్పటికే రాజస్థాన్ నుండి 120కిపైగా గిర్,కాంక్రీజ్ జాతి దేశవాళీ జాతుల గోవులను తిరుపతి ఎస్వీగోశాలకు తీసుకువచ్చారు. ఈ గోవులకు అవసరమైన బలమైన సమగ్రపోషణ దాణా సొంతంగా తయారుచేసేందుకు 11కోట్ల రూపాయలతో తిరుపతిలోని ఎస్వీ గోశాలలో ఫీడ్‌మిక్సింగ్ ప్లాంట్ నిర్మించింది. ఈ ప్లాంట్‌ను శుక్రవారం ఉదయం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం మీడియాప్రతినిధులతో ఛైర్మన్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ సొంతంగా టిటిడి ఏర్పాటుచేసిన ఫీడ్‌మిక్సింగ్ ప్లాంట్‌కు,దాత ఒకరు 2కోట్ల రూపాయలు విరాళం అందించారని తెలిపారు. ఈ ప్లాంట్‌లో బలవర్ధకమైన దాణా తయారీ మొదలైందన్నారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంతో బాటు తిరుపతి పరిసరాల్లోని స్థానిక ఆలయాలకు ,టిటిడికి రోజువారీగా అవసరాలకు 4వేల లీటర్ల పాలు కావాలని, సొంతంగా పాలను సమీకరించేందుకు ఫీడ్‌మిక్సింగ్ ఉత్పత్తి ప్రారంభించామన్నారు. ప్రస్తుతం ఒక్కో దేశవాళీ గోవు ఇస్తున్న పాల ఉత్పత్తి కంటే 15శాతం వరకు పెరుగుతుందన్నారు. ఎస్వీగోశాలలో లేగదూడల పెంపకం, గోవుల పెరుగుదల, వాటి ఆరోగ్యం,పునరుత్పత్తి,నాణ్యమైన పాల ఉత్పత్తికి గోవులకు అందించే మేత అవినాభావ సంబంధం ఉంటుందన్నారు. మెరుగైన ఫలితాలు సాధించడానికి ,దేశవాళీ గోసంతతిని మరింత అభివృద్ధి చేయడం కోసం శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం, అమెరికాకు చెందిన న్యూటెక్ బయోసైన్సెస్ సంస్థతో మూడు రకాల ఫార్ములాలతో కల్తీలేని నాణ్యమైన పశువుల దాణా సొంతంగా తయారుచేసుకోవడానికి పరస్పరం ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డుసభ్యుడు పోకల అశోక్‌కుమార్, టిటిడి జెఇఒ సదాభార్గవి, ఎస్వీపశువైద్యవిశ్వవిద్యాల యం ఉపకులపతి డాక్టర్ పద్మనాభరెడ్డి, టిటిడి సిఇ నాగేశ్వరరావు, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాధరెడ్డి, గోసంరక్షణట్రస్ట్ సభ్యుడు రామ్‌సునీల్‌రెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి పాల్గొన్నారు.

## మహిళల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్: మంత్రి సురేష్

**యర్రగొండపాలెం, ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిబద్ధతతో ముందుకు సాగిపోతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల పక్షపాతి కావడం వలన అనేక సంక్షేమ పధకాలు ప్రవేశపెట్టి అమలుచేస్తున్నారని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆసరా 3వ విడత వారోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. 2014లో జరిగిన ఎన్నికల సందర్భంగా పచ్చనేతలు ఏదో ఒక రకంగా తిరిగి అధికారాన్ని చేజిక్కించుకోవాలన్న దుర్బిద్ధితో అనేక వాగ్దానాలు చేశారని, అధికా రంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్కవాగ్దానం నెరవేర్చలేకపోయారని ఆయన విమర్శించారు. వైఎస్సార్ అధికారంలో ఉన్న సమయంలో పొదుపు మహిళలకు పావలా వడ్డీకి రుణాలు ఇచ్చారని, ఆయన తనయుడు మరో అడుగు ముందుకు వేసి సున్నా వడ్డీకే రుణాలు ఇప్పిస్తున్నారన్నారు. కులమతవర్గాలు రాజకీయాలకు అతీతంగా పథకాలు అందజేస్తు జగనన్న రాష్ట్రంలో రామ రాజ్యాన్ని అమలు పరుస్తున్నారి, మరో మూడు దశాబ్ధాల పాటు ఆయనే ముఖ్యమంత్రిగా కొనసాగాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని ఆయన హర్షధ్వనుల మధ్య అన్నారు. అనంతరం పుల్లలచెరువు, యర్రగొండపాలెం, త్రిపురాంతకం మండలాల్లో ఉన్న 1670 గ్రూపులకు చెందిన 16,670 మంది లబ్ధిదారులకు రూ. 8.10 కోట్ల ఆసరా చెక్కును మంత్రి మహిళా గ్రూపులకు అందజేశారు.



కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, డిఆర్‌డిఏ పిడి బాబూరావు, డిఎల్‌డిఓ బివిఎన్ సాయికుమార్, తహసిల్దార్ రవీంద్రరెడ్డి, ఎంపిడిఓలు రామసుబ్బరాయుడు, రాజ్యలక్ష్మి, వైఎస్సార్ క్రాం తిపథం ఏరియా కో ఆర్డినేటర్ కె లక్ష్మిరెడ్డి, ఏఎంసి ఛైర్మన్ ఉడుముల శ్రీని వాసరెడ్డి, మాజీ ఛైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్‌గౌడ్, యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల జడ్పీటీసి సభ్యులు చేదూరి విజయ భాస్కర్, రామావత్ వాగ్యానాయక్, పిడిసిసి బ్యాంక్ డైరెక్టర్ ఎం బాలగురవయ్య, యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం మం డలాల పార్టీ అధ్యక్షులు కెటబుల్‌రెడ్డి, బివి సుబ్బారెడ్డి,ఎస్టీసెల్ జిల్లా అధక్షులు రాములు నాయక్, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు డి సుబ్బారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధానకార్యదర్శి బి బాలచెన్నయ్య,సర్పంచ్ అరుణాబాబు పాల్గొన్నారు.



## సీతారాముల కల్యాణానికి శాస్త్రోక్తంగా ముత్యాల తలంబ్రాలు ఊరేగింపు

**తిరుమల,మార్చి 31ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలో ఉన్న కోదండరామస్వామి ఆలయంలో జరుగుతున్న శ్రీరామ నవమి పర్వదిన వేడుకల్లో రెండవరోజు శుక్రవారం సాయంత్రం సీతారాముల కల్యాణమహోత్సవం వేడుకగా నిర్వహించారు. ఈ కల్యాణమహోత్సవానికి ముందు ఉదయం టిటిడి పరిపాలన భవనం వద్ద నుంచి మంగళవాయిద్యాలతో ఏనుగుల మీద ముత్యాలతలంబ్రాలను ఆలయ అర్చకులు, టిటిడి అధికారులు కోదండరామాలయంకు చేర్చారు. ఇక్కడ ఎంతో భక్తిప్రపత్తులతో ముత్యాల తలంబ్రాలను ఆలయంలోనికి తీసుకెళ్ళారు. మూలవిరాట్టు పాదాల చెంత ఉంచి పూజలుచేశారు. ఆలయప్రాంగణంలో రాత్రి జరిగిన సీతారాములకల్యాణం వేడుకగా జరిగింది. గృహస్థ భక్తులు వెయ్యిరూపాయలు చెల్లించి స్వామివారి కల్యాణంలో పాల్గొని పునీతులయ్యారు. భక్తులకు ఉత్తరీయం, రవికె, ఒక లడ్డూప్రసాదం బహుమానంగా అందించారు. ఈ కార్యక్రమంలో కోదండరామాలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, గోవిందరాజన్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



## లోకక్షేమం కోసం సుదర్శన, నవగ్రహ హోమాలు

**తిరుమల,మార్చి 31ప్రభాతవార్తప్రతినిధి:** లోకక్షేమం కాంక్షిస్తూ తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో శుక్రవారం సుదర్శన,నవగ్రహ హోమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, జెఇఒ సదాభార్గవి, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ పాల్గొనగా, టిటిడి వేదపండితులు శ్రీదేవి భూదేవిసమేత శ్రీనివాసస్వామి సమర్చన, శతరుద్రాభిషేకసహిత శ్రీరుద్రహోమ, నవగ్రహహోమ, సుదర్శన హోమ కార్యక్రమం జరిపించారు. వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి పర్యవేక్షణలో ఈ హోమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న ఔషధీవనంకు పూజలు చేసి తులసి మొక్కను నాటారు.

## తల్లి అవగాహన రాహిత్యంతో 8 నెలల పసిబిడ్డ మృతి

**విజయవాడ,మార్చి31,ప్రభాతవార్తప్రతినిధి:** ఒక తల్లి అవగాహన రాహిత్యం 8 నెలల ఆమె పసిబిడ్డను బలితీసుకుంది.విజయవాడ కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో వేడి నీటిలో ప్రమాదవశాత్తు పసిబిడ్డపడి తీవ్రంగా గాయపడింది.చికిత్స పొందుతూ మరణించింది.పోలీసులు అందజేసిన సమాచారాన్ని అనుసరించి లంబాడీపేటకు చెందిన ఆదిమల్ల ప్రణితి, ప్రేమ్‌కుమార్‌లు భార్యభర్తలు,వీరికి 8 నెలల పాప ఉంది.ప్రేమ్‌కుమార్ సెంట్రింగ్ పనిచేస్తుండగా, ప్రణితి ఇంట్లోనే ఉంటుంది.భర్త పనికి వెళ్ళిన సమయంలో ప్రణితపాపను మంచంపై నిదురపుచ్చింది.స్నానం కోసం నీళ్ళను పెట్టుకునే క్రమంలో బక్కెట్ ఎల్కక్ట్రికల్ హీటరు ఉంచి బయటకు వెళ్ళింది. నిదుర దొర్లిన పాప పక్కనే ఉన్న హీటరున్న నీళ్ళ బక్కెట్‌లో పడింది,తల్లి ఇంట్లోకి వచ్చేసరికి బిడ్డ బక్కెట్లో పడి ఉండటాన్ని గమనించి,వెలికి తీసింది.ఈ ఘటనలో పాప శరీరమంతా కాలింది,ఆమెను ఆస్పత్రికి తీసుకుని వెళ్ళగా చికిత్స పొందుతూ పాప మరణించింది.ఘటనలో తల్లినిర్లక్ష్యం స్పష్టంగా ఉందని పోలీసులు తెలిపారు.

## శంఖవరంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

**వింజమూరు(నెల్లూరు), మార్చి31 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని వింజమూరు మండలం శంఖవరం గ్రామంలో పాతకక్షల నేపథ్యంలో రెండు వర్గాల వారు ఒకరిపై ఒకరు కర్రలు, ఇటుకరాళ్ళతో దాడిచేసుకున్న సంఘటనలో 7మంది గాయాలపాలయ్యారు. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో గ్రామంలోని కోదండరామస్వామి ఆలయంలో జరుగుతున్న శ్రీరామనవమి ఉత్సవాలకు ఉభయం తీసుకెళుతున్న సమయంలో ఇరువర్గాల వారు వాదో పవాదాలకు దిగి ఒకరిపై ఒకరు కర్రలు, ఇటుకరాళ్ళతో దాడి చేసుకున్నారన్నారు. గురువారం రాత్రి స్వల్ప వివాదం జరగింది. శుక్రవారం మధ్యాహ్నం జరిగిన దాడిలో సర్పంచ్ వర్గానికి చెందిన సానం గంగిరెడ్డి ,లింగాలదిన్నె రవీంద్రరెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. మరో వర్గానికి చెందిన నంబూరు శ్రీనివాసులురెడ్డి, లెక్కల సాయిరెడ్డి, నంబూరు సుబ్బారెడ్డి, లెక్కల సుమన్ లకు గాయాలు కావడంతో వారిని చికిత్సకై ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రోడ్లు మరియు భవనముల శాఖ

నెం. 15/TO/2022-23, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేది: 27.03.2023

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, (R&B) డివిజన్, పెద్దాపురం వారి ద్వారా 2 పనులకుగాను రూ.5.80 లక్షల వ్యయంతో క్లాస్-V మరియు ఆ పైన తరగతిలో నమోదైన సివిల్ కాంట్రాక్టర్ల నుండి టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి మరియు బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 03.04.2023న మ.3.30 గం.లు. మరియు టెండర్ల స్వీకరణ చివరి తేది: 17.04.2023న సా.4.00 గం.వరకు. మరిన్ని వివరములకు www.eprocurement.gov.in ను దర్శించండి. ఫోన్ నెం: 9440818526. సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B) డివిజన్, పెద్దాపురం

DIPR.No.8240/CL/Advt/1/1/2022-23, తేది: 31.03.2023

షెడ్యూల్ I
ఫారం A
బహిరంగ ప్రకటన

ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్‌రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా యొక్క రెగ్యులేషన్ 14 (వాలంటరీ లిక్విడేషన్ ప్రొసెస్) రెగ్యులేషన్స్, 2017)

M/s. చంద్ర షిప్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క స్టేక్ హోల్డర్స్ యొక్క గమనిక నిమిత్తం ప్రకటన

| | | |
|---|---|---|
| 1. | కార్పొరేట్ వ్యక్తి పేరు | M/s. చంద్ర షిప్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 2. | కార్పొరేట్ వ్యక్తి ఇన్‌కార్పొరేషన్ తేది: | 31వ మే 2001 |
| 3. | కార్పొరేట్ వ్యక్తి ఏ అథారిటీ క్రింద ఇన్‌కార్పొరేటెడ్/రిజిస్టర్డ్ అయినది | రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ ఆంధ్రప్రదేశ్ |
| 4. | కార్పొరేట్ వ్యక్తి యొక్క కార్పొరేట్ ఐడెంటిటీ నెంబర్/లిమిటెడ్ లయబిలిటీ ఐడెంటిటీ నెంబర్ | U50400AP2001PTC036819 |
| 5. | కార్పొరేట్ వ్యక్తి యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం మరియు ప్రిన్సిపల్ కార్యాయం (ఏదైనా) చిరునామా | C1, 11-1-7, మీనాక్షి మనోర్, ప్రకాశం వీధి, మూడులైట్ల జంక్షన్ దగ్గర, కాకినాడ, AP- 533003 IN |
| 6. | కార్పొరేట్ వ్యక్తి యొక్క లిక్విడేషన్ ప్రారంభ తేది | 28/03/2023 |
| 7. | లిక్విడేటర్ యొక్క పేరు, చిరునామా, ఇమెయిల్ చిరునామా, టెలిఫోన్ నెంబరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు | M. రమణారెడ్డి, లిక్విడేటర్, ఫ్లాట్ నెం.403, నిర్మల్ టవర్స్,ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, సాయిబాబా గుడి దగ్గర, హైదరాబాద్ 500082. మొబైల్: +91 9059779006 ఇ మెయిల్: chandrashipliquidation@gmail.com రిజిస్ట్రేషన్ నెం. 1BBI/IPA-003/ IP-N-00308/2020-2021/13452 |
| 8. | క్లైమ్స్ దాఖలుకు చివరి తేది | 26.04.2023 |

28వ మార్చి, 2023 తేదీన M/s. చంద్ర షిప్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ స్వచ్ఛందంగా లిక్విడేషన్ ప్రారంభించిందని ఇందుమూలముగా ప్రకటించడమైనది.
ఐటమ్ 7కు ఎదురుగా పేర్కొనబడిన చిరునామా వద్ద లిక్విడేటర్‌కు 26వ ఏప్రిల్, 2023న లేదా ముందుగా వారి క్లైమ్స్ రుజువుతో, దాఖలు చేయవలసినదిగా M/s. చంద్ర షిప్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క స్టేక్ హోల్డర్స్‌కు ఇందుమూలముగా పిలుపు ఇవ్వడమైనది. క్లైమ్స్‌ను నిర్దిష్ట ఫారములు B, C, D, E మరియు Fలో ది ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్‌రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (స్వచ్ఛంద లిక్విడేషన్ పద్ధతి) నిబంధనలు, 2017 యొక్క రెగ్యులేషన్ 16, 17, 18 మరియు 19 యొక్క గడువు ప్రకారం ఆపరేషనల్ క్రెడిటర్స్ (పని వారు మరియు ఉద్యోగులు తప్ప) ఫైనాన్షియల్ క్రెడిటర్‌లు, వర్క్‌మెన్ లేదా ఉద్యోగులు, వర్క్‌మెన్ లేదా ఉద్యోగుల అధీకృత ప్రతినిధులు మరియు తదితర సంబంధిత స్టేక్ హోల్డర్‌లు, కేస్ ఉన్న విధంగా దాఖలు చేయవలెను.
ఫైనాన్షియల్ క్రెడిటర్లు వారి క్లైమ్స్ యొక్క ఋజువులను ఎల్కక్ట్రానిక్ పద్ధతి ద్వారా మాత్రమే దాఖలు చేయవలెను. ఇతర స్టేక్ హోల్డర్‌లందరూ వారి క్లైమ్‌ల ఋజువులను స్వయంగాగానీ, లేదా పోస్ట్ లేదా ఎల్కక్ట్రానిక్ పద్ధతి ద్వారా దాఖలు చేయవచ్చును. క్లైమ్ యొక్క రుజువులు తప్పుదారిపట్టించేవి లేదా అసత్యమైనవి దాఖలు చేస్తే పెనాల్టీల విధింపువుంటుంది.

తేది: 31.03.2023 M. రమణారెడ్డి, లిక్విడేటర్.
ప్రదేశం : కాకినాడ

వార్త


ఈ ప్రపంచాన్ని సరిదిద్దాలని కృషి చేయడాన్ని మించిన మూర్ఖత్వం మరొకటి ఉండదు.

-మోలియర్

# విద్యావ్యాపారాన్ని అడ్డుకోలేమా?


ఆశ అత్యాశగా మారితే అవకతవకలకు, అవినీతికి అడ్డూఅదుపు లేకుండా ఉండదంటారు. అత్యాశకాస్త దురాశగా రూపాంతరం చెందితే ఎలాంటి ప్రమాదకరమైన దుష్పరిణామాలు దాపురిస్తాయో వేరే చెప్పక్కర్లేదు. దురదృష్టం కొద్దీఈ పరిస్థితి విద్యావిధానంలో చోటు చేసుకుంటుంది. రాత్రికి రాత్రే కోట్లు సంపాదించి తెల్లవారే సరికి కుబేరుల అవతారం ఎత్తాలని ఆరాటపడే దురాశపరులు మొత్తం విద్యావ్యవస్థ ప్రమాణాలను అడుగంటిస్తున్నారేమోననిపిస్తున్నది. అధ్యయనంతో విజ్ఞానం ఆర్జించి పరిశోధనతో మేధాసంపత్తిని పెంచి సమాజ అభ్యున్నతికి ఉపయోగపడేలా విద్యార్థినీవిద్యార్థులను తీర్చిదిద్దే విధంగా ఉండాల్సిన విద్యావిధానం వ్యాపార వస్తువుగా మార్చివేశారు. లక్ష్మీ ప్రసన్నులకే సరస్వతీకటాక్షం అన్నట్లుగా పరిస్థితి తయారైంది. డబ్బున్నవారికే నాణ్యమైన విద్యలభిస్తుంటే సామాన్యులకు అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. విద్యను కొనుక్కునే సంప్రదాయం రానురాను పెరిగిపోతున్నది. ప్రజల అవసరాలను, ప్రభుత్వరంగంలో పడిపోయిన విద్యా ప్రమాణాలను ఆసరాగా తీసుకొని కొన్ని ప్రైవేట్ విద్యా సంస్థలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్నారు. ఇప్పుడు ప్రస్తుతం ఈ విద్యాసంవత్సరం ఇంకా పూర్తికాలేదు. పరీక్షలు జరుగుతున్నాయి.అయినా వచ్చే విద్యాసంవత్సరానికి సంబంధించిన ఫీజుల వసూళ్ల కార్యక్రమం ఆరంభమైంది. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ఇలాంటి పరిస్థితులే నెలకొంటున్నాయి. విధిలేని పరిస్థితుల్లో కొందరు తల్లిదండ్రులు ప్రైవేట్ సంస్థలు అడిగిన ఫీజులు చెల్లిస్తుండగా మరికొందరు చెల్లించలేమంటూ గతంలో రోడ్లమీదకు వచ్చి నిరసనధ్వనులతో ఉద్యమాలు కూడా చేశారు. మరోకపక్క విద్యార్థి సంఘాలు రగిలిపోతున్నాయి. ప్రైవేట్ విద్యావ్యాపారం అధికారులు అదుపు చేయలేనంత స్థాయికి ఎదిగిపోయింది. కొన్ని సందర్భాల్లో కొన్ని ప్రైవేట్ సంస్థల యాజమాన్యాలే ప్రభుత్వ యంత్రాంగాన్ని నియంత్రిస్తున్నాయేమోననిపిస్తున్నది. ఈ వ్యాపారం ఇంత బరితెగించిపోవడానికి ముందుగా నిందించాల్సింది పాలకులనే. ప్రభుత్వరంగంలో పాఠశాలల్లో ప్రమాణాలు అడుగంటడంతో సామాన్యులే కాదు రోజువారీ కూలీలు సైతం ప్రైవేట్ విద్యపై మొగ్గు చూపుతున్నారు. అవునన్నా కాదన్నా ఏ అవకాశం లేక ఆర్థిక స్తోమత లేనివారే మరో గత్యంతరం లేక విధిలేని పరిస్థితుల్లో సర్కారు బడులకు పంపుతున్నారు. ప్రభుత్వంలోని కొందరు పెద్దలు మరికొందరు అధికారులు స్వలాభాపేక్షతో ఒక వ్యూహం ప్రకారం ప్రభుత్వరంగాల్లో విద్యాప్రమాణాలు దిగజార్చుతున్నారేమోననే ఆరోపణలను కొట్టివేయలేం. కొన్ని పాఠశాలల్లో గత నాలుగైదేళ్లుగా పరిశీలిస్తే వంద,రెండువందల శాతం వరకు పెంచిన యాజమాన్యాలున్నాయి. అంతేకాదు పుస్తకాలు తాము చెప్పినవే, తమవద్దనే, తాము నిర్ణయించిన ధరకే కొనాలనేది కొన్ని పాఠశాల యాజమాన్యాలు నిబంధనలు విధిస్తున్నాయి. స్కూల్ యూనిఫారమ్ దుస్తుల ఎంపిక నుండి చివరకు బ్యాడ్జీల అమ్మకాల్లో కూడా కమిషన్‌లకు అలవాటుపడిన యాజమాన్యాలు కూడా లేకపోలేదు. ఈ దోపిడీ ఇంత బహిరంగంగా జరుగుతున్నా పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం.చట్టాలు లేవని కాదు. ఉన్న చట్టాలు అమలు చేసే సత్తా అధికార గణానికి లేదేమోననిపిస్తున్నది. 1983లోనే చర్యలు తీసుకోవాలని పావులు కదపడం ఆరంభించారు. అప్పట్లోనే కొన్ని నిబంధనలు విధించారు.క్యాపిటేషన్ పేరుతో వసూలు చేస్తున్న సంస్థలపై చర్యలు తీసుకోవడం ఆరంభించారు. అది త్రికరణశుద్ధిగా అమలు చేయలేకపోయారు. 1984లో ఏకంగా ఒక జీవో జారీచేశారు. నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించే ప్రైవేట్ యాజమాన్యాలపై ఉక్కుపాదం తప్పదన్నట్లు హెచ్చరికలు జారీ చేశారు. ఆ తర్వాతఎన్నో ప్రకటనలు వెలువడ్డాయి. అవన్నీ ఉత్తరకుమార ప్రగల్భాలనితేలిపోయింది. ఆతర్వాత 2007లో ఎనిమిది మంది సభ్యులతో కమిటీని నియమించారు.కమిటీ సమగ్ర అధ్యయనం అనంతరం నివేదిక ప్రభుత్వానికి సమర్పించింది. ఆయా స్కూళ్లు కల్పిస్తున్న సౌకర్యాల ప్రకారం ఎ,బి,సి అంటూ మూడు కేటగిరులుగా పాఠశాలలనువిభజించారు. దీనిప్రకారం యేయే స్కూళ్లు ఎంతెంత ఫీజులు వసూలు చేయాలో సూచిస్తూ నివేదికలు ఇచ్చారు.ఆతర్వాత కూడా మరెన్నో జీవోలు వచ్చాయి. కానీ ఇవేమీ పట్టించుకున్న దాఖలాలు లేవు. ఒర్లిఒర్లివారుపోతారు వండుకతిని వీరుపోతారన్నట్లు పాలకుల హెచ్చరికల మీద హెచ్చరికలు జారీ చేస్తూనే ఉన్నారు. ఫీజుల వసూళ్ల ఏమాత్రం తగ్గడం లేదు.వారు అలాఎందుకు మాట్లాడుతున్నారో తమకు తెలుసు. వారికీ తెలుసు అన్నట్లుగా కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయి. ఇందులో ప్రైవేట్ యాజమాన్యాలను తప్పుపట్టాల్సిన పనిలేదు. విద్యను వ్యాపార వస్తువుగా మార్చి అంగడి సరుకుగా స్వేచ్ఛగా అమ్ముకునే అవకాశాలు కల్పించిన పాలకపెద్దలనే నిలదీయాలి. కొత్త చట్టాలు తీసుకువస్తామంటూ భయపెట్టాలనుకునే రోజులు పోయాయి. ఉన్న చట్టాలను అమలు చేయలేనివారు కొత్త చట్టాలు ఎలా తెస్తారు.తెచ్చినా ఏమేరకు అమలుచేస్తారు. అంతేకాదు ఆ చట్టాల నుంచి ఎలా తప్పించుకోవాలో తెలుసుకోలేని అమాయకులు కాదు. శతకోటిదరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు చట్టాల్లోని లొసుగులను వాడుకునేందుకు మార్గాలను అన్వేషించక మానరు.వారికి మార్గాలు చూపించేవారు ప్రభుత్వంలోనే కొందరు ఉంటారు.ఇప్పుడు కావాల్సింది కొత్తచట్టాలు, హెచ్చరికలు, పత్రికాప్రకటనలు కాదు. నిబంధనలకు వ్యతిరేకంగా ఫీజులు వసూలు చేస్తున్నయాజమాన్యాల గురించి తెలియంది కాదు. అది తెలుసుకోవడం కూడా పెద్దకష్టం కాదు.

ప్రతీకారాన్ని తీర్చుకుంటే ప్రతి వ్యక్తి తన శత్రువుతో సమానుడే. కాని దాన్ని వదులుకుంటే అతనికన్నా గొప్పవాడవుతాడు.



బేకన్

ఎవరైనా పొరపాటు చేయవచ్చు. అయితే ఒక్క అవివేకి తప్ప మరెవ్వరూ దానిని కొనసాగించలేరు.



సిసిరో

## ప్రజావాక్కు



### అమ్మో! ఏప్రిల్ ఒకటో తారీఖు

కొత్త ఆర్థిక సంవత్సరం సామాన్యులను పెరిగినధరలతో స్వాగతం పలుకుతుంది. జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాధికార సంస్థ సగటున ఐదు శాతం వరకు అధికంగా టోల్‌టాక్స్‌లు వసూలు చేయాలని నిర్ణయించింది. వివిధ రకాల మందుల ధరలు కూడా సుమారు 12 శాతం దాకా పెరగనున్నాయి. పెయిన్‌కిల్లర్స్,గుండె జబ్బులకువాడే మందులు, యాంటీ బయాటిక్స్,బిపి,షుగర్ వంటి వ్యాధులకు ఉపయోగించే టాబ్లెట్ల ధరలు మరింత ప్రియంకానున్నాయి. యూపిఐ లావాదేవీలపై ఏప్రిల్ ఒకటి నుంచి ఫీజులు వసూలు చేయనున్నారు. రూ.2వేలు, ఆపై లావాదేవీలపై 1.1 శాతం వరకు ఇంటర్ చేంజ్ రుసుముగా వసూలు చేయనున్నట్లు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. వ్యాపార లావాదేవీలపై ద్రవ్యోల్బణం జోరందుకుని సేవలు ఖరీదవుతున్న తరుణంలోవినియోగదారులకు పెరగనున్నధరలు అదనపు భారమే.

-చల్లాచంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### వీధి దీపాల కోసం కోర్టుకు వెళ్లాలా?

రాష్ట్ర హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాల కోసం హైకోర్టు ఆదేశించినా దీపాలు ఏర్పాటు చేయకపోవడం, ఆపైన సిఆర్‌డిఎ కమిషనర్‌ని స్వయంగా హాజరై వివరణ ఇవ్వాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో వీధి దీపాలు ఏర్పాటుకు చర్యలు ప్రారంభించారు. నాలుగు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేయాల్సిన వీధి దీపాలకు ఇంత రభస జరిగితేగానీ పరిష్కారం లభించలేదు.ఇక ఈపాలకులు మూడురాజధానులు కడతామంటే ఎవరైనా నమ్ముతారా? ఇటువంటి బాధ్యతారాహిత్య పాలన గతంలో ఎన్నడూ చూడలేదు. కనీసం అధికారులు కూడా సిగ్గుపడడటం లేదు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### చరిత్రను వక్రీకరించడమే

ప్రస్తుత భారత ప్రధానమంత్రిగారు ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీని పేరు నుండి గాంధీపేరుని తొలగించి నెహ్రూ పేరును పెట్టుకోమని అడగడం, పార్లమెంటులో ఇంటి పేరుని బట్టి ప్రతిపక్ష నాయకుడిని అపహాస్యం చేయడం చాలా బాధాకరం. ఏ కొద్దిపాటి విచక్షణాజ్ఞానం ఉన్న ఏ మనిషికైనా భారతదేశంలో కుటుంబాలు బంధాలు విలువలు తెలిసి ఉంటే పెళ్లయిన అమ్మాయికి వారి అత్తారింటి పేరు ఉంటుంది. వారి బిడ్డలకు ఆ ఇంటిపేరే ఉంటుంది. కానీ అమ్మాయి ఇంటిపేరు ఉండదు కదా.చరిత్రను వక్రీకరించాలని మంచివారిని చెడ్డవారిగా చిత్రీకరించడం ఏమాత్రం భావ్యంకాదు.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### ఆదేశాలతో సరి?

ఇక నుంచి ప్రతి సంవత్సరం మూడు నెలలు భూసార పరీక్షలు నిర్వహించాలని ముఖ్యమంత్రి తాజాగా ఆదేశించారు.ఈ భూసార పరీక్షలు గత ప్రభుత్వంలో యేటా క్రమం తప్పకుండా నిర్వహించేవారు. రైతులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చేవారు. వాస్తవం చెప్పాలంటే గత నాలుగు సంవత్సరాల నుంచి నామమాత్రంగా కూడా భూసార పరీక్షలు నిర్వహించడం లేదు. సిబ్బందికొరత,ప్రయోగశాలల్లో సదుపాయాలుమృగ్యం. ఇవేమీ సమీక్షించకుండా ఊరికే ఆదేశాలు ఇస్తే ప్రయోజనం లేదు. అధికారులు ముఖ్యమంత్రి మెప్పుకోసం ఏదో కాకి లెక్కలు చెప్పడం తప్పితే క్షేత్రస్థాయిలో వాస్తవాలు భిన్నంగా ఉంటున్నాయి.

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### చిన్న తప్పుకి పెద్ద శిక్ష

లండన్‌లో తాను మాట్లాడిన దానికి లోక్‌సభలో సమాధానం చెబుతానన్నారు రాహుల్‌గాంధీకాని బిజెపి నాయకులు ఆయనకు అవకాశం ఇవ్వలేదు. అనర్హతవేటుతో లోక్‌సభలో అడుగుపెట్టకుండా చేశారు. హైకోర్టులోను తీర్పుకు వ్యతిరేకంగా వస్తే రాహుల్ జైలులో కూర్చుండవలసి వస్తుంది. ఎనిమిదేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా ఉండదు. 2019 ఎన్నికల ర్యాలీలో మోడీ పేరుగలవారిని చిన్నమాట అనటమో దీనికంత టికికారణం. గతంలో ఎన్నోసార్లు బిజెపికి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపిలు,మంత్రులు,ముఖ్యమంత్రులువిద్వేషపూరితమైన మాటలు మాట్లాడారు. తమ మాటలతో ప్రత ్యర్థి పార్టీలకు చెందిన వారిని అతి దారుణంగా అవమానించారు. అయితే వీరికి ఎటువంటి శిక్షలు పడలేదు. పదవులూ పోలేదు. కానీ ఉన్నదున్నట్టు మాట్లాడిన రాహుల్ గాంధీకి మాత్రం అనర్హత వేటు జైలుశిక్ష. ఇదెక్కడి న్యాయం.

-మిథునం, హైదరాబాద్

### బస్సుల టైంటేబుల్

తెలంగాణ రాష్ట్రంలోని 12,769 నోటిఫైడ్ గ్రామపంచాయతీలో ప్రతి గ్రామానికి బస్సుసౌకర్యం కల్పించాలి. ప్రతి గ్రామంలో ప్రజలకుబస్సుల టైంటేబుల్ తెలియచేసే చార్టు గ్రామపంచాయతీలో, మినీబస్‌స్టాప్ బస్సులు ఆగే స్థలంలో ప్రదర్శించాలి. దీనివలన ప్రయాణికులకు విద్యార్థులకు,వ్యాపారస్తులకు, ప్రయాణ సమయపాలన సౌకర్యంగా ఉంటుంది.ఆర్టిసీ అధికారులు ప్రతిగ్రామంలోబస్సుల సమయపాలన టైంటేబుల్ ప్రదర్శించాలి. బస్సు సమయాల్లో మార్పులను ఎప్పటికప్పుడు చార్టుబోర్డులో ప్రదర్శించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# చిత్తశుద్ధి చూపండి.. ఈ దారుణాలనాపండి

**ఈ విషసంస్కృతి పెరిగే సూచనలు కన్పిస్తున్నాయి. ఇది ఆందోళనకరమైన పరిణామం. చిన్న చిన్న కారణాలతో హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదంటే పరిస్థితి ఎంతవరకు వెళ్లిందో ఊహించుకోవచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా శాంతిభద్రతలను కాపాడే విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన తరుణమిది. పోలీసులంటే నేరగాళ్లకు సింహస్వప్నంలా ఉండాలి. నేరం చేస్తే చట్టం నుంచి తప్పించుకోలేం. యేళ్లతరబడి జైలులో మగ్గాలనే భయం ఉండాలి. కానీ ఇప్పుడా పరిస్థితులు లేవు. రాజకీయ, ఆర్థికబలం ఉంటే ఎలాంటి నేరం నుంచి అయినా తప్పించుకోలేమనే నమ్మకం పెరిగిపోతున్నది.**

దామెర్ల సాయిబాబ

చదువు సంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పు రావాలి. సభ్యతాసంస్కారం మరింత పెరగాలి. సాంకేతికంగా అభివృద్ధిచెంది ఆధునిక పరిజ్ఞానం, విజ్ఞానం ఆర్జించేకొద్దీమంచేదో, చెడేదో గ్రహించే విచక్షణాజ్ఞానం పెరగాలి. కానీ దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోనిపిస్తున్నది. ఇటీవల జరిగిన, జరుగుతున్న సంఘటనలు ఆవేదనే కాదు, ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, సభ్యసమాజం తలవంచుకునేలా చేస్తున్నాయి.గత నాలుగైదువారాలుగా తెలుగు రాష్ట్రాల్లో జరిగిన సంఘటనలు ఒక్కసారిగా ఉలిక్కిపరుస్తున్నాయి. ఈ దారుణాలను నిరోధించలేరా? ఇవి నిరాటంకంగా జరగాల్సిందేనా? ఇంకెంత మంది బలికావాలి? తదితర ప్రశ్నలకు జవాబులు లేకుండాపోతున్నాయి. మనుషుల ప్రాణాలకు విలువ లేకుండాపోతున్నది. మానవత్వం కనుమరుగై రాక్షసత్వంతో గడ్డిపరకను పొలం నుంచి పీకివేసినట్లు అతి కిరాతకంగా మట్టుపెడుతున్నారు. చివరకు చిన్నచిన్న కారణాలు కూడా హత్యలకు దారితీస్తున్నాయి. మరోకపక్క కన్నుకు కన్ను, కాలుకు కాలు అనే అటవీక న్యాయాన్ని కూడా అమలు చేసేందుకు ఏమాత్రం వెనుకాడడం లేదు. నిన్న బుధవారం భూపాలపల్లిజిల్లాలో ఒక వ్యక్తి ఇంటర్మీడియేట్ చదువుతున్న తన సొంతకుమార్తెను, భార్యను అత్యంత కిరాతకరంగా నరికిచంపాడు. కేవలం మద్యం తాగేందుకు అడిగిన డబ్బులు ఇవ్వనందుకు భార్యపై దాడి చేసి విక్షణారహితంగా నరుకుతుండగా తల్లిని కాపాడేందుకు కుమార్తె అడ్డుపోవడంతో ఆమెను కూడా నరికివేశాడు. ఆ తరువాత కుమారుడిపై దాడికి తెగబడడంతో పారిపోయి తప్పించుకొన్నాడు. నిందితుడిని స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. అంతకుముందు కర్నూలు జిల్లాలో వివాహమైన రెండు వారాలకే నవ వధువును, ఆమె తల్లిని కొత్త పెళ్లికొడుకు, ఆయన తండ్రి కలిసి దారుణంగా కత్తితో పొడిచి హతమార్చారు. పెళ్లికుమార్తె తండ్రిపై సైతం దాడికి పాల్పడగా ఆయన గాయాలతో తప్పించుకున్నాడు. హైదరాబాద్ శివారులో ప్రేమకు అడ్డువస్తున్నాడనే అనుమానంతో ఒక యువకుడు తన స్నేహితుడ్ని దారుణంగా హత్యచేయడమే కాదు తల, గుండె లాంటి శరీరభాగాలను వేరుచేశాడు. ఇక నిన్నసంగారెడ్డి జిల్లాలో ఝురాసంఘం మండలం, బద్దిపూడులో పంట పొలంలో ఏర్పడిన చిన్న తగాదా సొంత పెద్దనాన్ననే హత్యచేశాడు. మంగళవారం మధ్యాహ్నం పెద్దనాన్న చంద్రయ్య పొలానికి పోతున్నాడని తెలుసుకున్న నిందితుడు స్కూటర్‌ను అడ్డగించి తల్వార్‌తో మెడపై వేటువేసి తలామొండెం వేరు చేశాడు. ఆ తర్వాత చంద్రయ్య తలతో ఊరిమధ్యలో ఉన్న బసవేశ్వర విగ్రహం వద్దకు తీసుకువచ్చి తానే చంపినట్లు ప్రకటించి ఆ తర్వాత తలతోపాటు ఆటోలో వెళ్లి రోడ్డుపక్కనే పడేసినట్టు పోలీసుల కథనం. అంతకుముందు నల్గొండజిల్లా త్రిపురార మండలం అంజనపల్లిలో ఒక యువకుడిని హత్యచేసి సెప్టిక్ ట్యాంక్‌లో పడేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వికారాబాద్ జిల్లా కోడంగల్‌లో మంగళవారం బీమా డబ్బుకోసం కన్నతండ్రినే హత్యచేసి రోడ్డుప్రమాదంగా నమ్మించే ప్రయత్నం చేశాడో ప్రబుద్ధుడు.రెండో కుమారుడు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.కడపజిల్లా పులివెందులలో పట్టపగలుఅందరు చూస్తుండగా ఒక యువకుడు జరిపిన కాల్పుల్లో మరొకరు మృతి చెందగా ఇంకొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక యువకుడు పెండ్లికి నిరాకరించిందని యువతిపై బెంగళూరులో ఒక్కసారిగా దాడిచేసి ఏకంగా పదహారుసార్లు కత్తితో కర్కశంగా పొడిచాడు. అందరూ చూస్తుండగానే రక్తపుమడుగులో ఆ యువతి కూలిపోయింది. నిందితుడు శ్రీకాకుళానికి చెందిన వ్యక్తికాగా, మృతిచెందిన యువతి కాకినాడ నివాసి. ఇలా ఏదో ఒకరోజు కాదు నిత్యం ఇలాంటి దారుణాలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. అంతకుముందు హైదరాబాద్‌నగర శివారు కూకటిపల్లిలో భార్యను కన్నబిడ్డను,అత్తను రాక్షసుడిగామారిన భర్త అత్యంత కిరాతంగా మట్టుపెట్టాడు. ఒకరి తర్వాత ఒకరిని నిర్దాక్షిణ్యంగా హతమార్చాడు. గచ్చిబౌలిలో ఒక మహిళను ముక్కలు ముక్కలుగా నరికి సంచిలోవేసి మూటకట్టి పడేశారు. చనిపోయిందెవరో తెలుసుకోవడానికి కూడా పోలీసులకు సవాల్‌గా మారింది. ఇక

**ఒక్క మాట**

దేవరకొండకు చెందిన ఒక గిరిజన యువతిని బండరాళ్లతో కొట్టిన సంఘటన కలకలం రేపింది. ఇలా నేరాలు పెరగడానికి కారణం, కారకులను అన్వేషిస్తే ముందుగా తప్పుపట్టాల్సింది, నిందించాల్సింది పాలకులనే. నేరప్రవృత్తి జరుగుతున్న మాట వాస్తవమే కావొచ్చు. క్షణికావేశాలకు మద్యం, మాదకద్రవ్యాలు తోడవుతున్న మాట కాదనలేని నిజం.ఈ మాదకద్రవ్యాలను నియంత్రించడంలో పాలకులు విఫలమవుతున్నారు.ఇక మద్యం విషయంలో పాలకులే ఆదాయం కోసం పెంచి పోషిస్తున్నారు. మద్యాదాయమే మహాప్రసాదంగా భావించి ప్రభుత్వమే తాగండి, తాగించండి అన్నట్లు వ్యవహరిస్తున్నది. ఇక ఆ విషయాలు అలా వదిలేస్తే చట్టంలోని లోపాలు కూడా నేరస్తుల్లో చట్టంపట్ల భయం, భక్తి సన్నగిల్లేలా చేస్తున్నాయి. దీనికితోడు దర్యాప్తుల్లో కూడా పోలీసులు అంతగా సఫలం కాలేకపోతున్నారు. గతంలో కంటే శిక్షల శాతం పెరిగినా నేటికి అధికశాతం కేసులు వీగిపోతున్నాయి.ఇందుకు దర్యాప్తులు, విచారణలో జరుగుతున్న జాప్యం ఒక కారణం కాగా, అవినీతి, ఆశ్రితపక్షపాతం,రాజకీయ జోక్యం కూడా ఇంకో కారణంగా చెప్పొచ్చు. గతంలో విజయవాడలో జరిగిన ఆయేషా కేసునే తీసుకుందాం. హాస్టల్లోనే మానభంగం చేసి హత్యచేశారు. అప్పట్లో అది పోలీసు శాఖకు సవాల్‌గా పరిణమించింది. దీంతో పెద్దల హస్తం ఉందని కూడా ఆరోపణలు వచ్చాయి. ఈ కేసులో నిందితుడైన వ్యక్తిని నిర్దోషిగా కోర్టు ప్రకటించింది. దీంతో అసలు దోషి ఎవరో ఇప్పటికీ వెలుగు చూడలేదంటే ఏమనుకోవాలి? మళ్లీ న్యాయస్థానం జోక్యం చేసుకుంది. ఏదిఏమైనా అప్పటి ఆయేషాహత్య, నిన్న అనూష హత్య, ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో ఉన్నాయి. రక్తంపంచి పెంచిన బిడ్డలు ఇలా అర్థరహిత ఉన్మాదానికి బలైతే ఆ తల్లుల గర్భశోకాన్ని తీర్చేదెవరు? ఏమిచ్చి తీరుస్తారు? ఇలా ఎన్ని కుటుంబాలు మనోవేదనకు గురవుతున్నాయో చెప్పలేం. పోలీసుల దృష్టికిరాని,వెలుగుచూడని కేసులు ఎన్నోఉన్నాయి. విషసంస్కృతి అంతకంతకు పెరిగిపోతుందనేందుకు వరుసగా జరుతున్న సంఘటనలు వెల్లడిస్తున్నాయి.సాంకేతికంగా ఎంతోఅభివృద్ధి సాధించాం, విద్యావిధానంలో ఎన్నో మార్పులు చేసుకుంటున్నాం. మనతెలుగు రాష్ట్రాలకు చెందిన ఒకరిద్దరు కాదు వేలసంఖ్యలో ఎంతో ప్రతిభావంతులైన యువతీయువకులు అహర్నిశలు కష్టపడి విదేశాల్లో గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఐటిరంగంలో కానీ, వైద్యరంగంలో కానీ మరెవరికి తీసిపోని విధంగా తెలుగు రాష్ట్రాల గౌరవప్రతిష్టలకు ప్రపంచపటంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిపెడుతున్నారు. మరోకపక్క పాశ్చాత్య మోజులోపడి మన సంస్కృతి, సంప్రదాయాలను విస్మరించి మంచి చెడులను పట్టించుకోకుండామద్యం, మాదకద్రవ్యాల మత్తులో పడి జోగుతూ ఏంచేస్తున్నారో దిక్కుతెలియని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్న యువకుల సంఖ్య తక్కువేమీ కాదు. ఇలాంటివారే చేయరాని, చేయకూడని పనులు చేస్తూ పతనం అంచుకు చేరుకుంటున్నారు. అదే జీవితమనే భ్రమలో విహరిస్తూ సభ్యసమాజం తలవంచుకునేలా ప్రవర్తిస్తున్నారు. ఈ విషసంస్కృతి పెరిగే సూచనలు కన్పిస్తున్నాయి. ఇది ఆందోళనకరమైన పరిణామం. చిన్న చిన్న కారణాలతో హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదంటే పరిస్థితి ఎంతవరకు వెళ్లిందో ఊహించుకోవచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా శాంతిభద్రతలను కాపాడే విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన తరుణమిది. పోలీసులంటే నేరగాళ్లకు సింహస్వప్నంలా ఉండాలి. నేరం చేస్తే చట్టం నుంచి తప్పించుకోలేం. యేళ్లతరబడి జైలులో మగ్గాలనే భయం ఉండాలి. కానీ ఇప్పుడా పరిస్థితులు లేవు. రాజకీయ,ఆర్థిక బలం ఉంటే ఎలాంటి నేరం నుంచి అయినా తప్పించుకోగలమనే నమ్మకం పెరిగిపోతున్నది. దీనికితోడు రాజకీయాలకు అతీతంగా ఎలాంటి ఒత్తిడులకు లొంగకుండా దృఢచిత్తంతో,నిజాయితీతో నిర్భయంగా నిష్పక్షపాతంగా వ్యవహరించగలిగే అధికారులు కరవైపోయారు. రాజకీయనాయకుల దయాదాక్షిణ్యాలపై పోస్టింగులు తెచ్చుకుంటూ వారి పెదవుల కదలికలకు అనుగుణంగా నడుచుకునే ఈ దురదృష్టపు రోజుల్లో ఆ సేవానిరతి ధైర్యసాహసాలను ఆశించడం పొరపాటే అవుతుంది.అలాంటి సమర్థులైన నీతి నిజాయితీ పరులైన అధికారులు అసలు లేరని చెప్పడంలేదు. కానీ వారి సంఖ్య రానురాను తగ్గిపోతున్నది. ఏదిఏమైనా నేరాలను నియంత్రించడం త్రికరణశుద్ధిగా రాజకీయాలకు అతీతంగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఉక్కుపాదం మోపితే తప్ప ఈ దారుణాలు ఆగే పరిస్థితి కన్పించడం లేదు. ●

# చైనా కొత్త నేస్తం హోండురస్


కనుమ ఎల్లారెడ్డి

హోండురస్ మధ్య అమెరికాలో కరేబియన్ సముద్ర తీరంలో ఉంది. ఇది స్పానిష్ పాలన నుండి క్రీస్తు శకం 1821లో స్వాతంత్ర్యం పొందింది. రాజధాని టిగుసిగల్పా. కరెన్సీ లెంపిరా, భాష స్పానిష్. హోండురస్‌లో అరటి విరివిగా పండుతుంది. అదేవారి ప్రధానమైన,ముఖ్యమైన పంట. అరటితోపాటు పొగాకు, పత్తి, మొక్కజొన్న,కాఫీ కూడా పండిస్తారు. ఇటీవల చైనా రాజధాని బీజింగ్‌లో ఇరుదేశాల విదేశాంగ మంత్రుల సమావేశం జరిగింది. చైనా విదేశాంగ మంత్రి అయిన క్విన్‌గాంగ్, హోండురస్ విదేశాంగ మంత్రి ఎడ్వ్యూరా రోరైనా దౌత్యసంబంధాలు ఏర్పరచుకోవాలని నిర్ణయించారు. ఇరువురు కలిసి పనిచేయాలని, కొన్ని ఒప్పందాలపై కూడా సంతకాలు చేసుకున్నారు. మా ఇద్దరి కలయిక నూతన శకానికి నాంది అని ప్రకటించారు. ఒకరి సార్వభౌమత్వం,ప్రాదేశిక సమగ్రతను పరిరక్షించుకోవాలని తీర్మానించారు. ముఖ్యంగా ఒకరి అంతరంగిక వ్యవహారాలలో మరొకరు జోక్యం చేసుకోవడం తగదు అని పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా, రిపబ్లిక్ ఆఫ్ హోండురస్ మధ్య బలమైన దౌత్యబంధం ఏర్పాటు అయింది. అయితే ఇది ఎంతకాలం ఉంటుందో చెప్పడంకష్టం. ఏదో లాభం ఆశించే చైనా హోండురస్‌తో జతకట్టింది. ప్రాదేశిక సమగ్రత అంటూ హోండు రస్‌ను కట్టిపడేసింది. అసలు కరేబియన్ దేశాలతో ఎన్నడూ చైనా ఒప్పందం చేసుకున్న దాఖలాలు లేవు. ఇప్పుడు ప్రస్తుతం హోండురస్‌తో జతకట్టింది అంటే అక్కడ విరివిగా పండుతున్న అరటితోటల విషయం కావొచ్చు. అలాగే కాఫీ, మొక్కజొన్న పంటల గురించి కావొచ్చు. తమ దేశ పౌరులకు కావలసిన ధాన్యం మొక్కజొన్న. మొక్కజొన్న హోండురస్‌లో బాగానే చెప్పుకో దగ్గస్థాయిలో పండుతుంది.ఆ అవసరం నిమిత్తం హోండురస్‌తో కొత్త పల్లవి అందుకుని స్నేహాన్ని కాంక్షిస్తుంది. హోండురస్ మాత్రం ఆసియాలో అత్యంత బలమైన దేశం చైనాతప్ప మరొకటి లేదని పేర్కొంది. తమ దేశభద్రత దృష్ట్యా చైనాతో చేతులు కలపవలసి వచ్చింది. ఈ చర్యలన్నింటిని భారత్, అమెరికా గమనిస్తున్నాయి. హోండురస్ దగ్గర ఎటువంటి మారణాయుధాలు లేవు. తమ దేశ భద్రత కోసమే హోండురస్, చైనా అక్కున చేరింది అనేది సుస్పష్టం. అందుకే చైనా ప్రాదేశిక సమగ్రత, దేశాల ఆక్రమణ వంటి చర్యలకు ఎవరు పూనుకోరాదని సెలవిచ్చింది. చైనా మాటలు ఎంతవరకు నమ్మశక్యంగా ఉంటాయో హోండురస్‌కు తెలియదు. ఒక అగ్రదేశంతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని అది సంబరపడిపోతోంది. ఈ దిశలో చైనా హోండురస్‌తోపాటు మరికొన్ని దేశాలను తమవైపునకు తిప్పుకోవాలని అభిలాషిస్తోంది. అందుకే బీజింగ్‌ను ఆహ్వానించింది. ఆ ఆహ్వానం మన్నించే హోండురస్ చైనాతో జతకట్టింది. ఈ కొత్త స్నేహం ఎన్నినాళ్లు ఉంటుందో కాలమే చెప్పాలి. అరటి దిగుమతిలో ఏమాత్రం తేడా వచ్చినా చైనా స్నేహంలో వైఖరిలో మార్పు వస్తుంది. అది హోండురస్ గ్రహించి ఆచితూచి అడుగులు వేయాలి. రెండు దేశాల పరస్పర అవగాహనతో ముందుకు వెళ్లితే మంచిది. లేకపోతే స్నేహం బెడిసి కొడుతుంది. ఈ కొత్త స్నేహం చరిత్రలో నిలబడాలని కోరుకుందాం. ఏమాత్రం తేడాలు, బేదాభిప్రాయాలు పొడచూపితే మాత్రం చైనా స్నేహాన్ని విశ్వంలో ఏ దేశం హర్షించదు. ●

# ఆత్మవిశ్వాసంతోనే గెలుపు సాధ్యం

తండా సదానందం

పాఠశాల విద్య పూర్తి చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి మొదటిమెట్టు లాంటిది పదవ తరగతి. పదవ తరగతి పాస్ అయితేనే ఉన్నత విద్యకు అంకురార్పణ జరుగుతుంది. ప్రతి విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన సంవత్సరం 10వ తరగతి. ఈ విద్యాసంవత్సరాన్ని విజయవంతంగా పూర్తి చేసుకొని 10 సంవత్సరాల పాఠశాల విద్యకు సార్థకత లభించేలా ఉత్తీర్ణత సాధించడం అత్యంత అవశ్యకం. అందుకు విద్యార్థి దగ్గర నుంచి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసికట్టుగా సమయస్ఫూర్తితో వ్యవహరించవలసిన అవసరం ఉంది. విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చేయూతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విద్యావిషయపరంగా ఉపాధ్యాయులు, భౌతిక వసతులు, ఆహారం వంటి అవసరమగు వనరులను అందించడానికి తల్లిదండ్రుల సహకారం అవసరం. నేడు విద్యావిషయపరంగా ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు పోటాపోటీగా విద్యార్థులకు తర్ఫీదు ఇస్తున్నాయి. ప్రభుత్వం కూడా ప్రభుత్వపాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ, ఆ తరగతులకు హాజరయ్యేందుకు ఉదయం సాయంత్రం అల్పాహారం స్నాక్స్ అందివ్వడం జరిగింది. అంత మాత్రమే కాకుండా ఆయా జిల్లాల కలెక్టర్లు వినూత్నంగా ఓరియంటేషన్ కార్యక్రమాలు ప్రిపరేటరీ పరీక్షలు, వందశాతం ఫలితాల సాధనకు లిటిల్ టీచర్ ప్రోగ్రాములు నిర్వహించడం, పరీక్షల్లో మంచి మార్కులు సాధించేవిధంగా ప్రత్యేక స్టడీ మెటీరియల్, ఎస్‌సిఆర్‌టి నుండి అభ్యాస దీపికలు ఇవ్వడం జరిగింది. పదవ తరగతి విద్యార్థుల మీద ప్రత్యేకశ్రద్ధ వహించడం, 100 శాతం ఫలితాల సాధన దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. ఉపాధ్యాయులు కూడా ఎన్ని అవరోధాలు వచ్చినప్పటికీ సకాలంలో డిసెంబర్ నెలాఖరుకు సిలబస్ పూర్తిచేసి విద్యార్థులను సమాయత్తం చేస్తున్నారు, చేశారు.పదవ తరగతి విజయవంతంగా పూర్తి చేయడానికి ఇదంతా ఒక ఎత్తైతే పరీక్షల సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించి సమయపాలన పాటించి చక్కగా ప్రజెంట్ చేయడం అత్యంత ప్రాముఖ్యత గల విషయం. సంవత్సరమంతా కష్టపడి చదివి సాధన చేసిన పరీక్షల రాయడంలో విఫలమైతే, ఫలితం తారుమారయ్యే అవకాశం ఉంటుంది. చాలా మంది విద్యార్థులు పరీక్షలు అనగానే భయాందోళనకు గురవుతుంటారు. కంగారుగా ఆత్రుతతో పరీక్షలలో తెలిసిన విషయాలను కూడా చక్కగా రాయక తక్కువ మార్కులు లేదా అనుత్తీర్ణత పొందటం జరుగుతుంది. వీటిని అరికట్టడానికి విద్యార్థులు జాగ్రత్తగా కొన్ని సూచనలు పాటించవలసిన అవసరం ఉంది. విద్యార్థులు సంవత్సరం ఆరంభం నుండి పబ్లిక్ పరీక్షల దృష్ట్యా అనేక పరీక్షలు రాయడం, వాటికి ప్రిపేర్ కావడం జరుగుతుంది. కనుక పరీక్షకు ముందు నూతనంగా కొత్త అంశాలను చదవకూడదు.చదివిన వాటినే పదేపదే మననం చేసుకోవాలి.ప్రతిరోజు ఒకే విధంగా సమయపాలన పాటించాలి.ఒకే సమయానికి నిద్రించడం, మేల్కొనడం, తినడం లాంటివి చేయాలి. వీలైనంతవరకు ఇష్టమైన చక్కటి శాఖాహారాన్ని మాత్రమే భుజించాలి. రాత్రులందు ఎక్కువగా మేల్కొనకుండా సరిపడ నిద్రపోవాలి. పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్ అందుకున్నాక అందులో పేర్కొన్న సెంటర్‌ను పరీక్షకు ముందురోజు గానీ, అంతకుముందు రోజుగానీ ఒకసారి వెళ్లి చూడాలి. సెంటరుకు చేరుకునే సమయం, ఎలాచేరుకోవాలి, ఇంటి దగ్గర నుంచి ఏ సమయానికి బయలుదేరాలి అనే విషయాలు బోధపడతాయి. రవాణా సౌకర్యం ఉండే విధంగా చూసుకోవాలి. వీలైనంతవరకు ప్రజారవాణాను లేదా అందరు కలిసి ఒక వాహనాన్ని ఏర్పాటు చేసుకోవాలి. అంతేకాని ఒంటరిగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించకూడదు. ద్విచక్ర వాహనం ఉపయోగించడం తప్పనిసరి అయితే పెద్దల సహాయంతో మాత్రమే ప్రయాణించాలి. పరీక్షకు వెళ్లే ముందు అల్పాహారం తప్పనిసరిగా తీసుకోవాలి. పరీక్ష సమయానికి అర్ధగంట ముందుగానే ఉదయం 9 గంటలలోపు సెంటర్‌కు చేరుకోవాలి. అక్కడ సెంటర్లో నిర్వాహకులు ఏర్పాటు చేసిన నోటీస్ బోర్డుప్రకారం ఏ రూమ్ కేటాయించబడిందో చూసుకొని, వారి అనుమతితో ఆ గదిలోకి వెళ్లి కేటాయించబడిన సీట్లో ప్రశాంతంగా కూర్చోవాలి. ఇన్విజిలేటర్ అందించిన ముఖ్య సమాధాన పత్రం ఓఎంఆర్ షీట్‌ను తీసుకొని తమదేనా కాదా అని, విద్యార్థి వివరాలన్నీ సరిగ్గా ఉన్నాయా లేదా అని నిర్ధారించుకోవాలి. ఓఎంఆర్‌షీట్‌పై ముఖ్య సమాధాన పత్రం నెంబర్ విధిగా వేయాలి. విద్యార్థికి కేటాయించిన బాక్స్లో సంతకం చేయాలి. ఫొటో ఐడెంటిటీ అటెండెన్స్ సీట్లో కూడా విధిగా సంతకం చేయాలి. తొమ్మిదిన్నర గంటలకు పరీక్ష ప్రశ్నాపత్రం అందుకున్న తర్వాత కంగారుపడకుండా ప్రశాంత చిత్తముతో ప్రశ్నపత్రాన్ని ఏకాగ్రతతో రెండు,మూడుసార్లు చదవాలి. ప్రశ్నపత్రంపై హాల్‌టికెట్ నెంబరు వేయాలి. తదుపరి బాగా తెలిసిన ప్రశ్నలకు ముందుగా సమాధానం రాయాలి. ఒక సెక్షన్ ప్రశ్నలు వీలైనంతవరకు ఒకే దగ్గర రాయడం మంచిది.ప్రతి ప్రశ్న సమాధానం తర్వాత ఒక లైన్‌కొట్టి కొంత స్థలాన్ని వదిలితే మంచిది.ప్రతి ప్రశ్నరాసే ముందు విధిగా దాని నెంబర్ వేయాలి. ప్రశ్న నెంబర్ వేయడం మర్చిపోకూడదు. ముఖ్య అంశాలను, సూత్రాలు, సాంకేతిక పదాలు, గుర్తులు రాసేటప్పుడు వాటిని ప్రత్యేకంగా కనిపించే విధంగా స్పష్టంగా రాయడం మంచిది. ప్రతి సమాధానం పాయింట్ల వారిగా రాస్తే బాగుంటుంది. రాయవలసిన ప్రశ్నలన్నింటికీ సమాధారం రాసిన తర్వాత, వాటిని ఒకసారి ప్రశ్నపత్రంలో ఉన్న నెంబర్ ప్రకారం సరిచూసుకొని, ఎక్కడ సమాధానాలు రాయాలనిపిస్తే రాయాలి. పార్ట్ ఎ ప్రశ్నాపత్రానికి సంబంధించిన సమాధానాలు సమయపాలన పాటిస్తూరెండున్నర గంటల్లోనే పూర్తి చేయాలి. చివరి అరగంటలో పార్ట్ బి ఇవ్వబడుతుంది. ఆ సమయానికి పార్ట్ ఏ ముఖ్య సమాధాన పత్రం, అదనపు సమాధాన పత్రాలను వరుస క్రమంలో ఉంచుకొని సిద్ధంగా ఉండాలి. అదనపు సమాధాన పత్రాలను తీసుకున్న వెంటనే పేజీ నెంబరు వేసుకోవడం మర్చిపోవద్దు.చివరగా పార్ట్ బి జతపరచవలెను. పార్ట్‌బిపై ముఖ్య సమాధాన పత్రం నెంబర్ వేయవలెను. ఓఎంఆర్‌పై ఎన్ని అదనపు సమాధాన పత్రాలు తీసుకున్నారో, దానికి సంబంధించిన కాలమ్‌లో నమోదు చేయాలి. ప్రతిరోజు కేంద్రంలో నిర్వాహకులు సూచించేసూచనలను పాటిస్తూ ధైర్యంగా పరీక్షలు రాయాలి. ఏదైనా సమస్య ఉన్నచో ఆ పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్‌ను నేరుగా కలిసి పరిష్కరించుకోవచ్చు. లేదా సంబంధిత పాఠశాల ఉపాధ్యాయుల ద్వారాపరిష్కరించుకోవచ్చు. అంతేగాని ఆందోళన ఒత్తిడితో ఉండకూడదు. అదే విధంగా దివ్యాంగ విద్యార్థులకు, పరీక్ష రాయలేనటువంటి వారికి రాసేందుకు మరొకరిని నియమించుకోవచ్చు. కానీ సంబంధిత పాఠశాల ద్వారా, ఆయా జిల్లా విద్యాశాఖ ద్వారా ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ గారి నుండి అనుమతి తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. ●



# రామనవమి ఊరేగింపులపై రాళ్ల దాడులు
## 24 మందిని అరెస్టుచేసిన వదోదర పోలీసులు



**వదోదర, మార్చి 31:** రాష్ట్రంలోని వదోదర నగరంలో కొనసాగిన రెండు శ్రీరామనవమి ర్యాలీలపై రాళ్లురువ్విన సంఘటనలతో ఆప్రాంతం తీవ్ర ఉద్రిక్తంగా మారింది. వెంటనే రంగంలోనికి దిగిన పోలీసులు ఈ సంఘటనలో మొత్తం 24 మందిని అరెస్టుచేసారు. వీరంతా ర్యాలీపై రాళ్లురువ్వారని తెలిపారు. శ్రీరామనవమి సందర్భంగా వదోదరలో భారీ ర్యాలీలు తీసారు. ఈ ఊరేగింపులపై కొందరు అల్లరి మూకలు రాళ్లు రువ్వడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. లాఠీఛార్జిచేయడంతో మొత్తంపరిస్థితి అదుపులోకి వచ్చిందని పోలీస్ కమిషనర్ షంషేర్‌సింగ్ తెలిపారు. ఈ సంఘటనపై 24 మందిని ఇప్పటివరకూ అదుపులోకి తీసుకున్నామని, కేసులునమోదుచేసినతర్వాత వారిని కోర్టుకు హాజరుపరుస్తామన్నారు. నగరంలోని మతపరంగా సమస్యాత్మక ప్రాంతాలుగా చెపుతున్న ఫతేపుర, సమీపంలోని కుంభార్‌వాడా ప్రాంతాలమీదుగా వెళుతుండగానే ఈ రాళ్లు రువ్వడంజరిగింది. ఈ సంఘటనలో ఇద్దరు తీవ్ర గాయాలపాలయినట్లు తెలిపారు. స్థానిక బిజెపి ఎమ్మెల్యే మనిషా వకీల్ ఈ ర్యాలీలోపాల్గొన్నారు. ఆయనపైనా కూడా కుంభారవాడాలో దాడి జరిగింది. రాళ్లురువ్వుతున్న ఘటనలో స్థానికులు పరుగులుతీస్తున్న విడియోలు సోషల్‌మీడియాలో హల్‌చల్‌చేసాయి. శ్రీరాముడిని తీసుకువెళుతున్న రథాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించారు. భక్తులు ఎంతో ధైర్యంతోఉందుకు కొనసాగించారు. ఇళ్లపైనుంచి తమపైకి రాళ్లు విసిరారని భక్తులు తెలిపారు. ఫతేపుర ఏరియాలో కూడా విహెచ్‌పి నిర్వహించిన రామనవమి ఊరేగింపుపై కొందరు అల్లరిమూకలు రాళ్లురువ్వారు. వ్యూహాత్మక కుట్రతోనే అల్లరిమూకలు రామనవమి ఊరేగింపులను టార్గెట్‌చేసుకుని రాళ్లు రువ్వారని భజరంగ్‌దళ్ వదోదర చీఫ్ కేతన్ త్రివేదిపేర్కొన్నారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు ఈప్రాంతంలో చోటుచేసుకు న్నప్పటికీ మరింత పోలీస్ బలగాలు ఈప్రాంతంలో మొహరించలేదని ఆయన అన్నారు.

# రెండులక్షలకోట్ల డాలర్లకు భారత్ ఎగుమతుల లక్ష్యం
## కొత్త విదేశీ వాణిజ్య విధాన ప్రణాళికను విడుదల చేసిన కేంద్రమంత్రి




**న్యూఢిల్లీ, మార్చి 31:** భారత్‌నుంచి 2030 నాటికి రెండులక్షలకోట్ల డాలర్ల ఎగుమతులకు చేరుకునే లక్ష్యంతోనే కొత్త విదేశీ వాణిజ్యవిధానం (ఎఫ్‌టిపి 2023)ను అమలుకు తెస్తున్నట్లు కేంద్ర వాణిజ్యమంత్రి పియూష్‌గోయల్ వెల్లడించారు. శుక్రవారం న్యూఢిల్లీలో ఆయన కొత్త వాణిజ్య విధానాన్ని లాంఛనంగాప్రారంభించారు. ప్రోత్సాహకాలు, రిమిషన్లనుంచి ఇపుడు ఎగుమతులు పెంచుకునేదిశగా వాణిజ్యవిధానం ఉందన్నారు. ఐదేళ్ల వాణిజ్యవిధానంవలే కాకుండా కొత్త వాణిజ్యవిధానానికి నిర్దిష్ట కాలపరిమితి అంటూ ఏదీలేదు. అవసరమైన సమయాల్లో ఈ విధానాన్ని అప్‌డేట్‌చేసుకునే వెసులుబాటు కల్పించినట్లు విదేశీ వాణిజ్యవిభాగం డైరెక్టర్‌జనరల్ సంతోష్ సారంగి తెలిపారు. అంతకుముందు వాణిజ్యమంత్రి ఈ కొత్త పాలసీని ఆవిష్కరించిన తర్వాత మాట్లాడుతూ ఈ కొత్త పాలసీ వచ్చే ఏప్రిల్ 1వ తేదీనుంచి అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ ఆర్థికసంవత్సరం ముగిసేనాటికి భారత్ 760 నుంచి 770 బిలియన్ డాలర్ల ఎగుమతులు నిర్వహిస్తుందని, అంతకుముందు ఏడాది 676 బిలియన్ డాలర్ల ఎగుమతులునిర్వహించినట్లు తెలిపారు. గడచిన ఐదేళ్ల పాలసీ 2015 ఏప్రిల్ ఒకటవ తేదీ అమలుకు తెచ్చారు. ఆ తర్వాత అనేకపర్యాయాలు పొడిగించారు. కరోనవైరస్ వ్యాప్తికారణంగాను,ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక కార్యకలాపాలు దెబ్బతినడం వంటి సంఘటనలతో ఈ పాలసీని పొడిగిస్తూ వచ్చారు. చివరిసారి గత ఏడాదిసెప్టెంబరులో పొడిగించి మార్చి 31వరకూ అమలుకు తెచ్చారు ప్రస్తుతం 39 వాణిజ్య అవకాశాలున్న నగరాలు ఈ పాలసీలో మరికొన్ని ఎగుమతులకు ఆస్కారం ఉన్న నగరాలను కూడా ఎంపికచేసారు. ఫరీదాబాద్; మొరాదాబాద్, మీర్జాపూర్, వారణాసి నగరాలను కూడాచేర్చారు. ఈ ప్రాంతాల్లో దుస్తులు, చేతివృత్తులు, చేతితో తయారుచేసిన కార్పెట్లు, చేనేత తయారీలు వంటివి మంచి నాణ్యతతో ఉంటున్నట్లు ప్రభుత్వ అధికారులు తెలిపారు. కొత్త వాణిజ్య విధానంలో కూడా పిఎం మిత్ర టెక్స్‌టైల్‌పార్కులు కూడా ఈ కొత్తపాలసీ ప్రయోజనాలు అందుకుంటాయని చెప్పారు. ఇకామర్స్ ఎగుమతులకు కూడా ఈ కొత్త వాణిజ్యవిధానం ప్రయోజనాలు వర్తింప చేస్తామని మంత్రి వివరించారు. ఇ కామర్స్ ఎగుమతులు 2030 నాటికి 200 నుంచి 300 బిలియన్ డాలర్లకు పెరుగుతాయని అంచనా. ఇపు కొరియర్ సర్వీసులద్వారా ఎగుమతుల పరిమితినిఒక్కొక్క కన్‌సైన్‌మెంట్‌కు ప్రస్తుతం ఉన్న ఐదునుంచి పదిలక్షలకు పెంచారు. కొత్త ఎఫ్‌టిపి భారతీయ కరెన్సీ రూపాయిని గ్లోబల్ కరెన్సీగా పరిగణించింది. అంతేకాకుండా అంత ర్జాతీయ వాణిజ్య సెటిల్‌మెంట్లు కూడా దేశీయ కరెన్సీలోనే జరుగుతాయని నిర్ణ యించారు.



# ఉగ్రవాదంపై భారత్ ఇజ్రాయెల్ ఉమ్మడిపోరు
## పార్లమెంటరీ బృందంతో స్పీకర్ ఓంబిర్లా

**న్యూఢిల్లీ, మార్చి 31:** ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించడంలో భారత్ ఇజ్రాయిల్‌లు సంయుక్తకృషి అనివార్యం అని ఇందుకోసం ఒక ఉమ్మడి వ్యూహం అనుసరించాలని, తద్వారా ప్రపంచానికి దిశా నిర్దేశంచేయాలని లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకుని భారత్ ఇజ్రాయిల్‌ల సంబందాలుకూడా ఆదిశగా పునరుద్ధరణ సాగాలని ఆకాంక్షించారు. ఇజ్రాయిలీ పార్లమెంట్‌ప్రతినిధులబృందం భారత్ పర్యటనకు వచ్చినసందర్భంగా స్పీకర్‌ను కలిసిన బృందంతో బిర్లా ఇష్టాగోష్టి నిర్వహించారు. ఇజ్రాయిల్ పార్లమెంటు నెస్సెట్ స్పీకర్ అమిర్ ఓహానా అధ్యక్షతన ఈ బృందం భారత్‌లోపర్యటిస్తోంది. ఉపరాష్ట్రపతి జగదీప్‌ధంకర్, స్పీకర్ ఓంబిర్లాలు భారత్ పర్యటనకు రావాలని ఈ బృందాన్ని ఆహ్వానించారు. ఏప్రిల్ 4వ తేదీ వరకూ ఈబృందం భారత్‌లోపర్యటిస్తుంది. స్పీకర్‌గా బాధ్యతలు తీసుకున్న తర్వాత ఇజ్రాయిల్‌నేత ఓహానా మొట్టమొదటి విదేశీ పర్యటనగా భారత్‌కు వచ్చారు. భారత్ ఇజ్రాయిల్ దేశాలమధ్య అత్యంత సన్నిహిత మైత్రీబంధం కొనసాగుతోందని, ప్రజాస్వామ్య వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్నాయని బిర్లా పేర్కొన్నారు. ఉగ్రవాదం మరింతగా పేట్రేగుతుండటంపై బిర్లా మాట్లాడుతూ ఈ రెండుదేశాలకు ఈ సమస్య ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఉగ్రవాదంపై పోరుకు భారత్ ఇజ్రాయిల్ రెండుదేశాలు ఉమ్మడిగాపోరాటంచేయాలని ఆయన సూచించారు. భారత్‌లోని జ్యూష్‌జాతీయులకు అత్యంత భద్రత రక్షణ కల్పిస్తున్నట్లు స్పీకర్ వివరించారు. ఇజ్రాయిలీ యువతకు భారత్ మంచి పర్యాటక ప్రాంతమని రెండుదేశాలమధ్య మరింతగా పర్యాటకరంగం వృద్ధిచెందాల్సి ఉందన్నారు. ఇజ్రాయిల్, భారత్ రెండుదేశాల్లోనూ ప్రాచీన నాగరికతలు కొనసాగుతున్నాయని, రానున్న కాలంలో రెండింటిమధ్య బంధం మరింత బలపడుతుందన్న నమ్మకాన్ని వ్యక్తంచేసారు. అన్నిరంగాల్లోను భారత్ అనూహ్యంగా అభివృద్ధిని సాధిస్తోందన్నారు. ఇండియా ఇజ్రాయిల్‌లమధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింతగా పటిష్టం అయ్యాయని, సమిష్టిగా ప్రపంచ సవాళ్లు ఎదుర్కొనగలవని ఇజ్రాయిల్ స్పీకర్ ఓహానా పేర్కొన్నారు.

# విపక్షాలతో భేటీకి స్టాలిన్ నిర్ణయం



**చెన్నై, మార్చి 31:** దేశంలో కమలం పార్టీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు విపక్షాల వ్యూహం పన్నుతున్నాయి. ప్రాంతీయ పార్టీలన్నీ ఏకం కావాలని నిర్ణయించాయి. తమ మధ్య ఉన్న విభేదాలు పక్కన పెట్టి మోడీని ఢీ కొట్టడమే టార్గెట్‌గా పనిచేయాలని భావిస్తున్నాయి. అయితే ఈ క్రమంలో విపక్ష నేతల మధ్య భిన్నాభిప్రాయాలు వీరి ఐక్యతను దెబ్బతీస్తున్నాయి. ఈ క్రమంలో కర్ణాటక ఎన్నికల ముంగిట్లో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. విపక్ష పార్టీలతో ఓ సమావేశం నిర్వహించాలని భావిస్తున్నారు. ఈ అంశమే ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారుతోంది. చెన్నై వేదికగా ఏప్రిల్ 3న దేశంలోని సామాజిక న్యాయంపై విపక్షాల చర్చ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తమిళనాడు సిఎం, డిఎంకే చీఫ్ స్టాలిన్ తెలిపారు. ఈ మీటింగ్‌కు కాంగ్రెస్‌తో పాటు సుమారు 20 పార్టీలు హాజరు అయ్యే అవకాశాలు ఉన్నట్లు స్పష్టం చేశారు. బిఆర్ఎస్ నుంచి కె.కేశవరావు, జార్ఖండ్ సిఎం హేమంత్ సోరన్, నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూఖ్ అబ్దుల్లా, ఆర్జేడీ తరపున తేజస్వీ యాదవ్, సిపిఐ, సిపిఐల నుంచి సీతారాం ఏచూరి, డి.రాజా, ఆమ్ ఆద్మీ తరపున సంజయ్ సింగ్, తృణమూల్ కాంగ్రెస్ ప్రతినిధిగా డెరెక్ ఒబ్రెయిన్‌తో పాటు మరికొంత మంది నేతు హాజరవుతారని స్టాలిన్ వివరించారు. స్వయంగా గానీ, విడియో కాన్ఫరెన్స్ ద్వారా గానీ ఈ మీటింగ్ జరిగే అవకాశాలు ఉన్నాయి. గత కొంతకాలంగా బిజెపి పెద్దలు సౌత్ ఇండియాపై దృష్టిసారించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలకు కర్ణాటక, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను మంచి అవకాశంగా ఉపయోగించుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఈక్రమంలో కర్ణాటక ఎన్నికల తేదీ వచ్చేసింది. దీంతో ఇక్కడ మోడీకి చెక్ పెట్టాలనేది విపక్షాల వ్యూహంగా తెలుస్తోంది. ఇందులో భాగంగా ఈ సమావేశంలో కీలక చర్చలు జరిగే అవకాశాలు లేకపోలేదనే టాక్ వినిపిస్తోంది. ఇటీవల జరిగిన స్టాలిన్ బర్త్ డే వేడుకల సందర్భంగా నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్ ఫరూఖ్ అబ్దుల్లా మాట్లాడుతూ ప్రధాని రేస్‌లో స్టాలిన్ ఎందుకు ఉండకూడదు అంటూ స్టాలిన్ వైపు అందరు దృష్టి మళ్లించారు. దీంతో సౌత్ ఇండియాకు చెందిన వ్యక్తికే ప్రధాని పదవి అనే అంశం విపక్షాల కూటమిలో జోరుగా జరుగుతోంది.

# అరగంట వ్యవధిలో 5,450 పిడుగులు



**భువనేశ్వర్, మార్చి 31:** ఒడిశాలోని భద్రక్ జిల్లా బాసుదేవపూర్‌లో అరగంట వ్యవధిలో 5,450 పిడుగులు పడ్డాయి. ప్రాణ, ఆస్తి నష్టం లేకపోయినప్పటికీ పిడుగుపాటు శబ్దాలకు బాసుదేవపూర్ ప్రజలు భయాందోళనకు గురయ్యారు. క్యుములోనింబస్ మేఘాలు రాపిడికి గురైనపుడు ఇలా జరుగుతుందని గోపాల్‌పూర్ డాప్లర్ రాడార్ కేంద్రం అధికారి ఉమాశంకర్ దాస్ తెలిపారు. ఇలాంటి ఘటనలు గతంలో జరిగాయని తెలిపారు. ప్రతి పిడుగుపాటును గుర్తించే అత్యాధునిక సాంకేతికత రాడార్ కేంద్రానికి ఉందని చెప్పారు.

# పోర్న్‌స్టార్‌తో అనైతిక ఒప్పందం కేసులో దోషిగా తేలిన డొనాల్డ్ ట్రంప్
## 4న మాన్‌హాట్టన్ కోర్టుకు మాజీ అధ్యక్షుడు



**న్యూయార్క్, మార్చి 31:** పోర్న్‌స్టార్‌తో సంబంధం బయటపడకుండా ఉండేందుకు ఆమెకు డబ్బు చెల్లించి అనైతిక ఒప్పందం చేసుకున్నాడన్న కేసులో..అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై నేరారోపణలు రుజువయ్యాయి. న్యూయార్క్ గ్రాండ్ జ్యూరీ ఆ ఆరోపణలను ధ్రువీకరించడంతో ట్రంప్ ప్రస్తుతం క్రిమినల్ ఛార్జ్‌లను ఎదుర్కోవాల్సి ఉంది. ఈ కేసులో ట్రంప్ లొంగుబాటుకు సంబంధించి మాన్‌హాట్టన్ జిల్లా అటార్నీ..న్యాయ నిపుణులతో చర్చిస్తున్నారు. ట్రంప్ లొంగిపోతే సుప్రీంకోర్టులో హాజరుపరిచే అవకాశాలున్నాయి. ప్రస్తుతం ఫ్లోరిడాలో ఉన్న ట్రంప్..సోమవారం న్యూయర్క్ వెళ్లనున్నట్లు తెలుస్తోంది. మంగళవారం(ఏప్రిల్ 4న) మాన్‌హాట్టన్ కోర్టులో హాజరయ్యే అవకాశాలున్నాయి. 2016 అధ్యక్ష ఎన్నికల ప్రచార సమయంలో స్ట్రోమీ డానియల్స్ అనే పోర్న్‌స్టార్‌తో తనకున్న శారీరక సంబంధం బయటపడకుండా ఆమెకు డబ్బు ఇచ్చి అనైతిక ఒప్పందం చేసుకున్నారనే ఆరోపణలను ట్రంప్ ఎదుర్కొంటున్నారు. ఆ ఒప్పందాన్ని రద్దు చేయాలని ఆ మహిళ రెండేళ్ల క్రితం కోర్టును ఆశ్రయించింది. ట్రంప్ ఆ ఆరోపణలను ఖండించారు. "ఇది పూర్తిగా రాజకీయ అణచివేత. ఎన్నికలపరంగా ఉన్నతస్థాయిలో జరుగుతున్న జోక్యమిది. అమెరికా అధ్యక్షుడిగా పనిచేసిన రాజకీయ ప్రత్యర్థిని అణచివేసేందుకు న్యాయ వ్యవస్థను ఆయుధంగా మార్చుకుంటున్నారు. ట్రంప్‌ను అణచివేసేందుకు డెమోక్రాట్లు అబద్ధాలు చెప్పారు. మోసాలకు పాల్పడ్డారు. మాన్‌హాట్టన్ అటార్నీ..బైడెన్ చెప్పినట్లుగా ఆడుతున్నారు. ఎన్నికల యేడాదిలో ఇదొక అవకాశవాద చర్య అని ట్రంప్ అన్నారు. దీనిపై ట్రంప్ న్యాయవాది కూడా స్పందించారు. "ట్రంప్ ఎలాంటి నేరానికీ పాల్పడలేదు. కోర్టులో దీనిపై మా పోరాటాన్ని కొనసాగిస్తాం అని న్యాయవాది అన్నారు. ట్రంప్‌పై నేరారోపణలు రుజువు కావడంపై పోర్న్‌స్టార్ స్ట్రోమీ డానియల్స్ ట్వీట్ చేశారు..ఎనాకు మద్దతు ఇచ్చిన వారికి ధన్యవాదాలు. ఈ సమయంలో నాకు ఎందోమంది సందేశాలు పంపారు. కానీ, ఇప్పుడే స్పందించలేను. సంబరాలు చేసుకోలేన్ను అని ఆమె పోస్ట్ చేశారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 3091, మృతి ఇద్దరు
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,15,786

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్31:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 3091 కేసులు నమోదయ్యాయి. మృతి ఆరుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,15,786కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,69,711 మంది కోలుకోగా 15,208 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,867కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,43,686కి చేరగా,79,92,229 మంది వరకు కోలుకున్నారు.1,48,441మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,35,918కి చేరింది.అందులో 67,60,446మంది కోలుకున్నారు.71,620మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,77,103కి చేరింది.

# యుపిలోని ఫ్యాక్టరీలో భారీ పేలుడు - నలుగురు మృతి



**బులంద్‌షహార్, మార్చి 31:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని బులంద్‌షహర్‌లో ఉన్న ఓ కెమికల్ ఫ్యాక్టరీలో శుక్రవారం మధ్యాహ్నం భారీ పేలుడు సంభవించింది. ఈ దుర్ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. నగర్‌కొత్వాలీ ప్రాంతంలోని ధికోలీ రోడ్డు పక్కన ఉన్న ఫ్యాక్టరీలో ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని సహాయక చర్యలు ప్రారంభించారు. పేలుడు శబ్దం తీవ్రంగా ఉన్నదని రెండు కిలోమీటర్లమేర వినిపించిందని స్థానికులు తెలిపారు. పేలుడు ధాటికి సమీపంలోని ఇళ్ల కిటికీలు కూడా పగిలిపోయాయని పేర్కొన్నారు. మృతదేహాలు ఘటనా స్థలం నుంచి దూరంగా ఎగిరిపడ్డట్లు అధికారులు తెలిపారు. ఘటనా స్థలంలో సిలిండర్ ముక్కల్ని గుర్తించారు. అయితే, పేలుడుకు కారణమేమిటన్నది ఇప్పుడే స్పష్టంగా తేల్చలేమని అధికారులు అన్నారు.

# మెట్లబావి పైకప్పు కూలిన ఘటనలో 36కు చేరిన మృతులు



**ఇండోర్, మార్చి 31:** మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగిన విషాద ఘటనలో మృతుల సంఖ్య 36కు చేరింది. గల్లంతైనట్లుగా భావించిన మరో వ్యక్తి మృతదేహం కూడా దొరికిందని అధికారులు శుక్రవారం వెల్లడించారు. ఇండోర్‌లోని బేలేశ్వర్ మహదేవ్ జూలేలాల్ ఆలయంలో గురువారం శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా మెట్లబావి వద్ద ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. వేడుకలను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో ఆలయంలో స్థలం చాలక పలువురు మెట్లబావి పైకప్పుపై కూర్చోగా ప్రమాదం జరిగింది. పైకప్పు ఒక్కసారిగా కూలడంతో దాదాపు 50మందికిపైగా బావిలోకి పడిపోయారు. ప్రమాదం గురించి తెలియగానే అక్కడికి చేరుకున్న సహాయక సిబ్బంది 16మందిని బావిలోంచి బయటకు తీశారు. శుక్రవారంవరకు 36 మృత దేహాలను వెలికి తీశారు. ప్రమాదానికి కారణాలపై అధికారులు దర్యాప్తు జరుపుతున్నారు. పురాతన కాలానికి చెందిన ఈ ఆలయంలో మెట్లబావి ఉండేది. అయితే, దాదాపు నాలుగు దశాబ్దాల క్రితం ఆ బావిని మూసేశారు. పైన శ్లాబ్‌తో ఫ్లోరింగ్ వేశారు. అది దృఢంగా ఉన్నదనుకొని పదుల సంఖ్యలో దానిపై కూర్చోవడంతో బరువుకు కుంగిపోయి ఒక్కసారిగా కూలడంతో ఈ దుర్ఘటన జరిగింది.

# 68.38 కోట్లకు పెరిగిన ప్రపంచ వైరస్ బాధితులు
## 68.30 లక్షలకు పెరిగిన కరోనా మరణాలు

**జెనీవా, మార్చి 31:** ప్రపంచదేశాల్లో కరోనా ఇప్పటికీ పెరుగుతూనే ఉంది. వైరస్ ఛాయలు చిన్నదేశాల్లో మరింతగా ఉధృతం అవుతున్నాయి. దీనికితోడు ఇన్‌ఫ్లుయేంజాకేసులు కూడాపెరుగుతుండటంతో అన్నింటా భయాందోళనలు పెరుగుతున్నాయి. శుక్రవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 68.38 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.30 లక్షలమంద ఇచనిపోయారు. మరో 39,913 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.67 కోట్లకుపైగా నమోదయి నప్పటికీ మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.78 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.30 లక్షలమంది చనిపోయారు. మరో 6458 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.34కోట్లకుపైగా నమోదు కాగా మరో 23.65 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.56 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా మరో 16.21 లక్షలమందిచనిపోయారు. మరో 7124 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.12 కోట్లకుపైగా నమోదుకాగా మరో 28.21 లక్షలమంది పరిస్థితి విషమంగా ఉంది. ఆసియా దేశాల్లో మొత్తం 21.52 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 15.40 లక్షలమందిచనిపోయారు. మరో 15,557 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.98 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 68.32 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా మరో 13.52 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.64 లక్షలకుపైగా నమోదు అయ్యాయి. మరో 5.72 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా కేసులు వెలుగులోకి రాగా 2,58,662 మరణాలు సంభవించాయి. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,71,086 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.40 కోట్లమందికి కరోనాసోకి వారిలో 26,702 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1,51,705 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు ఆదేశాల ఆరోగ్య శాఖలు పేర్కొంటున్నాయి.

# ఉత్తరకొరియాలో చిన్న నేరాలకే పెద్ద శిక్షలు
## గర్భిణులు, స్వలింగసంపర్కులకు ఉరిశిక్షలు


**దక్షిణకొరియా నివేదిక**

**ప్యాంగ్యాంగ్, మార్చి 31:** ఉత్తరకొరియాలో చిన్న నేరాలకే కఠిన శిక్షలు విధిస్తున్నారని దక్షిణకొరియా వెల్లడించింది. ఉత్తరకొరియా అధినేత కిమ్ ఆగడాలు మితిమీరుతున్నాయని ఆరోపించింది. చిన్నారులు, గర్భిణులను ఉరితీస్తూ ఆ దేశం మానవ హక్కులను ఉల్లంఘిస్తోందని ఆరోపించింది. దీనిపై దక్షిణకొరియా యూనిఫికేషన్ మినిస్ట్రీ నివేదికను వెల్లడించింది. ఉత్తర కొరియా ప్రజల జీవించే హక్కు ప్రమాదంలో ఉందని, చట్టంలోలేని ఉరిశిక్షలు విధిస్తున్నారని ఆరోపించింది. డ్రగ్స్ వినియోగించడం, దక్షిణ కొరియాకు చెందిన వీడియోలను వీక్షించడం లాంటి వాటిని తీవ్రమైన నేరాలుగా పరిగణిస్తూ మరణ దండన విధిస్తున్నారని పేర్కొంది. కిమ్ అమలు జరుపుతున్న కఠిన నిబంధనలు భరించలేక 2017 నుంచి 2022 వరకు ఇతర దేశాలకు వలస వెళ్లిన 500మంది ఉత్తర కొరియన్లను విచారించి దక్షిణకొరియా ఈ నివేదిక తయారు చేసింది. దివంగత కిమ్ ఇల్‌సంగ్ చిత్రపటాన్ని చూపిస్తూ ఓ మహిళ నృత్యం చేసిన వీడియో వైరల్ అయింది. దాన్ని నేరంగా పరిగణిస్తూ ఆరు నెలల గర్భిణిగా ఉన్న ఆ మహిళను బహిరంగంగా ఉరితీసిందని ఆ నివేదిక ఆరోపించింది. ఓ మరుగుజ్జు మహిళ గర్భాశయాన్ని తొలగించడానికి శస్త్రచికిత్స చేయించిందని వెల్లడించింది. మరుగుజ్జులు మానవ హక్కులు కోల్పోయారని, వారి ఇష్టానికి విరుద్ధంగా వారిపై వైద్య ప్రయోగాలు నిర్వహించారని నివేదిక పేర్కొంది. స్వలింగసంపర్కులకు ఉరిశిక్షలు విధిస్తున్నారు. వ్యక్తులకు రహస్యంగా నిద్ర మాత్ర లిచ్చి వారిని బలవంతంగా ఆస్పత్రుల్లో చేర్చి, వారిపై ప్రయోగాలు చేస్తున్నారని ఆరోపించింది.

# ఆరుగురి ప్రాణాలు తీసిన మస్కిటో కాయిల్

**న్యూఢిల్లీ, మార్చి 31:** దోమల నివారణకు వినియోగించే మస్కిటో కాయిల్ ఆరుగురి ప్రాణాలను బలిగొన్నది. ఈ ఘటన ఢిల్లీలోని శాస్త్రినగర్‌లో వెలుగు చూసింది. రాత్రిపూట మస్కిటో కాయిల్‌ను దోమల నివారణకు పెట్టి ఇంట్లో సభ్యులంతా నిద్రలోకి జారుకున్నారు. అయితే ఈ కాయిల్ వలన వెలువడిన ప్రమాదకరపు కార్బన్ మోనాక్సయిడ్‌ను పీల్చడం వల్ల స్పృహ కోల్పోయి, ఊపిరాడక నిద్రలోనే వీరు ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు వెల్లడించారు. ఆ సమయంలో వీరు ఎసి ఆన్ చేసి కాయిల్‌ను వెలిగించినట్లు పోలీసులు తెలిపారు. కాగా ఎసి ఆన్‌లో ఉన్నప్పుడు కాయిల్స్ వాడడం ప్రమాదకరమని, ఒకవేళ కాయిల్స్ కాల్చినట్లయితే కిటికీలు తెరిచి ఉంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# వచ్చేఏడాదికి భారత్‌లో వెయ్యి చెత్త రహిత నగరాలు
## కేంద్ర మంత్రి హార్‌దీప్‌సింగ్‌పూరీ



**న్యూఢిల్లీ, మార్చి 31:** దేశంలో సుమారు వెయ్యినగరాలు వచ్చే ఏడాది అక్టోబరునాటికి చెత్తరహిత నగరాలుగా మారనున్నట్లు కేంద్ర పట్టణాభివృద్ధిశాఖమంత్రి హార్‌దీప్‌సింగ్‌పూరి తెలిపారు. అంతర్జాతీయ జీరో వేస్ట్‌డే సందర్భంగా జరిగిన సమావేశంలో పూరి మాట్లాడుతూ నగరాలకు పారిశుధ్య నిర్వహణలో స్టార్‌రేటింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. పారిశుధ్యం మెరుగుపరచడంతో భారత్‌లోని పట్టణప్రాంత స్థానిక సంస్థల్లోనే పోటీ ప్రోత్సహిస్తున్నట్లు కేంద్ర మంత్రి వివరించారు. స్వచ్ఛదూత్స్ కార్యాచరణను దేశవ్యాప్తంగా అమలుచేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో పూర్తిగా బహిరంగ మరుగుదొడ్ల వ్యవస్థనునిర్మూలించామని, 4715 పట్టణ స్థానిక సంస్థలు పూర్తిగా నిర్మూలించాయని, మరో 3547 సంస్థలు బహిరంగ మరుగుదొడ్ల వ్యవస్థను నిర్మూలించడంతోపాటు ఆరోగ్యకరమైన స్వచ్ఛమైన కమ్యూనిటీ టాయిలెట్లను నిర్వహిస్తున్నాయని, మరో 1191 పట్టణాల్లో మరుగుదొడ్ల వ్యర్థాలను పూర్తిగా శుద్ధిచేస్తున్నాయని మంత్రి వివరించారు. వృధా, వ్యర్థాలను భారత్‌లో 2014లో 17 శాతం మాత్రమే వృద్ధినెలకొన్నదని, అదే ప్రస్తుతం 75శాతం శుద్ధి జరుగుతున్నట్లు తెలిపారు. ఇంటింటికీ తిరిగి చెత్తను సేకరించడంవల్ల పారిశుధ్యం మెరుగుపడుతోందన్నారు. మున్సిపాలిటీల్లో 90శాతం చెత్తసేకరణ ఇంటింటికీ తిరిగి సిబ్బందిసేకరించడంవల్లనే మెరుగుపడిందన్నారు.

# సిద్ధూ జైలు నుంచి విడుదలయ్యేది నేడే!

న్యూఢిల్లీ, మార్చి 31: కాంగ్రెస్ నేత, వెటరన్ క్రికెటర్ నవజోత్ సింగ్ సిద్ధూ నేడు జైలు నుంచి విడుదల కానున్నారు. 34యేళ్ల క్రితం కారు పార్కింగ్ విషయంలో తలెత్తిన ఓ గొడవకు సంబంధించిన కేసులో యేడాది జైలు శిక్ష పూర్తి చేసుకున్న సిద్ధూ శనివారం విడుదల అవుతున్నట్లు సిద్ధూ అధికారిక ట్విట్టర్‌లో తెలిపారు. ఇదే విషయాన్ని సిద్ధూ లాయర్ హెచ్‌పిఎస్ వర్మ ధృవీకరించారు. 1988, డిసెంబరు 27న కారు పార్కింగ్ విషయంలో గుర్నామ్ సింగ్ (65) అనే వ్యక్తితో సిద్ధూ, ఆయన ఫ్రెండ్ రూపీందర్ సింగ్ గొడవ పడ్డారు. గుర్నామ్ సింగ్‌ను కారు బయటకు లాగి తీవ్రంగా కొట్టారు.

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ ఉద్దేశాన్ని వివరిస్తూ మానవహారం



యానాం మార్చి 31,ప్రభాత వార్త: యానాం నియోజకవర్గం యానాం స్థానిక రాజీవ్ గాంధీ గవర్నమెంట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో విద్యార్థినీ విద్యార్థులు 100 మంది ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ అనే నినాదాన్ని ఇ బి ఎస్ బి అనే అక్షరాల్లో మానవహారంగా మలచారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నాగ నళిని కుమారి ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ ప్రధాన ఉద్దేశ్యం వివరిస్తూ భిన్నత్వంలో ఏకత్వానికి భారతదేశం గొప్ప ఉదాహరణ అని, వివిధ రాష్ట్రాల భాష,

- మిగతా 7లో..

## మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

### • కలెక్టర్ హిమాన్షు శుక్లా



అమలాపురం కలెక్టరేట్, మార్చి 31, ప్రభాతవార్త : ప్రభుత్వ పథకాల లబ్ధిని, బ్యాంకు లింకేజీ రుణాలను ఆదాయ వనరులు ఆర్జించే రంగాలలో పెట్టుబడిగా పెట్టి మంచి పారిశ్రామికవేత్తలుగా మహిళలు ఎదగాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం లో మహిళా పారిశ్రామికవేత్తలచే వస్తు, వస్త్ర ప్రదర్శన, అమ్మకాలను కలెక్టర్ శుక్లా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కోనసీమ జిల్లాలో దిగ్గజ కార్పొరేట్ సంస్థలు బ్యాంకర్ల సౌజన్యంతో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బిజినెస్ ఉమెన్ ఎక్స్పో పలువురుని విశేషంగా ఆకట్టుకుందన్నారు. డ్వాక్రా సంఘాలు తమ నైపుణ్యాలను ప్రతిభను ప్రదర్శించేందుకు తమ హస్తకళలు.

- మిగతా 7 లో..

## మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

### ⏭ ఎంపీ గీత, ఎమ్మెల్యే కన్నబాబు
### ⏭ రూరల్ మండలంలో 22.88 కోట్ల ఆసరా



కాకినాడ రూరల్, మార్చి 31 (ప్రభాతవార్త): రాష్ట్రంలో మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యంగా చేసుకుని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు మహిళలకు పెద్ద పేట వేయడం జరుగుతుందని కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీత, ఎమ్మెల్యే కన్నబాబు పేర్కొన్నారు. శుక్రవారం రూరల్ మండలం రమణయ్యపేట గ్రామం స్పందన ఫంక్షన్ హాల్ నందు వైయస్సార్ ఆసరా మూడో విడత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

⏭ తరువాయి 7లో..

## కన్నుల పండువుగా పెళ్ళిళ్ళ వెంకన్న కళ్యాణం



అమలాపురం, మార్చి31,ప్రభాతవార్త : అమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణం శుక్రవారం కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించారు. ఆలయంలో నూతనంగా నిర్మించిన కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను ఉత్సవమూర్తులుగా అలంకరించి కల్యాణ వేదిక పై తీసుకువచ్చిన అర్చకస్వాములు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

- మిగతా 12లో..

## "జర్నలిజం లో డిప్లొమా కోర్సు" కు నోటిఫికేషన్

### విడుదల చేసిన మంత్రి వేణు, ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని



రాజమహేంద్రవరం, మార్చి 31, ప్రభాతవార్త బ్యూరో: పాత్రికేయ వృత్తి ఎంతో నిబద్ధత కలిగి సమాజంలో ప్రజల్లో చైతన్యం తీసుకుని రావడం లో చురుకైన పాత్ర పోషించదగినిదిగా ఉండాలని జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార, సినిమాఆటోగ్రాఫి శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాల కృష్ణ, ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో శుక్రవారం సి.రాఘవాచారి ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో "జర్నలిజం లో డిప్లొమా కోర్సు" కు సంబంధించి నోటిఫికేషన్ ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ వేణుగోపాల కృష్ణ మాట్లాడుతూ, విలువలతో కూడిన జర్నలిజం కోసం పట్టణ - గ్రామీణ ప్రాంత జర్నలిస్టుల

- మిగతా 7లో..

## యానాంలో వరదరక్షణ

### గట్టుకు రూ.139కోట్లతో ప్రతిపాదనలు



యానాం మార్చి 31,ప్రభాత వార్త :

యానాం నియోజకవర్గం యానాం గోదావరి వరదలనుంచి రక్షణ కల్పించేవిధంగా చేపట్టే వరదనియంత్రణ గట్టు నిర్మాణానికి రూ.139 కోట్లతో కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు పిడబ్ల్యుడి మంత్రి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం పుదుచ్చేరి అసెంబ్లీలో ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ వరదరక్షణ ఏటిగట్టు నిర్మాణాన్ని త్వరితగతంగా చేపట్టాలని కోరారు. దీనికి మంత్రి లక్ష్మీనారాయణ సమాధానమిచ్చారు. గత ఏడాది జూలై నెలలో భారీ వరదలు వచ్చిన నేపథ్యంలో పలు ప్రాంతాలు తీవ్రంగా ముంపుకు గురయ్యాయన్నారు. దీంతో గవర్నర్ తమిళిసై స్పందించి అదేనెల 19న యానాంలో వరదప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారన్నారు. ఈ నేపథ్యంలో వరద గట్టు నిర్మాణం ఆవశ్యకత గూర్చి వివరించారన్నారు. అప్పుడే రక్షణగట్టుకు నిధులు మంజూరు కోరుతూ కేంద్రానికి ప్రతిపాదనలు పంపామని అవి మంజూరయినవెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అంచాలి

అమలాపురం రూరల్, మార్చి 31, (ప్రభాతవార్త): వైద్యులు, వైద్య సిబ్బంది ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అంచాలి ఎంపీపీ, పీహెచ్సీ సలహామండలి చైర్పర్సన్ కుడుపూడి భాగ్యలక్ష్మి సూచించారు. బండారులంక పిహెచ్సీలో శుక్రవారం జరిగిన ఆసుపత్రి సలహామండలి కమిటీ సమావేశానికి చైర్పర్సన్ భాగ్యలక్ష్మి అధ్యక్షత వహించి ప్రసంగించారు.

ఆసుప్రతి ప్రహరీ కూలిపోయిందని, నూతన గోడ నిర్మిచాలని వైద్యరాలు స్వర్ణ కమల కోరారు. త్వరలో ఓఎన్జీసీ నిధులతో నిర్మాణానికి కృషి చేస్తామని ఎంపీపీ హామీఇచ్చారు. ఆరోగ్యశ్రీ, ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలు ప్రజలకు సమర్ధవర్ధంగా అంచాలని జెడ్పీటీసీ పందిరి శ్రీహరిరామ్గోపాల్ కోరారు. ఎంపీడీవో కాశీ విజయప్రసాద్. డాక్టర్ వాసునాయక్, సర్పంచ్లు పెనుమాల సునీత, పందిరి విజయ, ఎంపీటీసీ



అంకం భారతి, సొసైటీ అధ్యక్షుడు దంగేటి బుల్లబ్బులు ఎంపీహెచ్వో శేషుబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎందరో పసిపిల్లల ప్రాణాలను కాపాడగలిగినందుకు ఆనందంగా ఉంది

### • జీజీహెచ్తో పదేళ్లుగా అనుబంధం కొనసాగుతోంది
### • కోరమాండల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (న్యూట్రియంట్ బిజినెస్) శంకర సుబ్రమణియన్



కాకినాడ సిటీ,మార్చి 31, (ప్రభాతవార్త) : కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్- కాకినాడ.. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద కాకినాడ జిల్లా ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి చిన్నపిల్లల వార్డుకు రూ. 22 లక్షలతో బేబీ వార్మర్లు, ఫొటో థెరఫీ యూనిట్లు, ఎయిర్ కంప్రెషర్లు, వాక్యూమ్ పంపులు తదితరాలను సమకూర్చింది. దీనికి సంబంధించి శుక్రవారం జీజీహెచ్లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. హేమలతకు కోరమాండల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (న్యూట్రియంట్ బిజినెస్) శంకర సుబ్రమణియన్ అందజేశారు. ఈ కార్యక్రమానికి జీజీహెచ్ పీడియాట్రిక్ హెచ్వోడీ డా. ఎంఎస్ రాజు అధ్యక్షత వహించగా, కార్యక్రమాన్ని ఉద్దేశించి శంకర సుబ్రహ్మణియన్ మాట్లాడుతూ పదేళ్లుగా చిన్నపిల్లల ప్రాణాలను కాపాడటంలోనూ, వారి ఆరోగ్యాన్ని సంరక్షించడంలో, పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి

⏭ తరువాయి 7లో..



**"జర్నలిజం లో డిప్లొమా కోర్సు" కు నోటిఫికేషన్**

వృత్తి నైపుణ్యం పెంచడం, జర్నలిజంలో విద్యార్హత కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేయడం లో భాగంగా జర్నలిజం లో డిప్లొమా కోర్సు ను రూపొందించి ఈరోజు నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతోందని అన్నారు. జర్నలిజం లో డిప్లొమా కోర్సు" ను ఈ సంవత్సరం (2023) నుంచి ప్రారంభించడం జరుగుతోందని, జర్నలిజం కరెస్పాండెన్స్ విధానంలో (ఆన్ లైన్) క్లాసులు నిర్వహణ చెయ్యడం జరుగుతుందని అన్నారు.. ఆరోగ్య శ్రీ ట్రస్ట్ 8699 మంది జర్నలిస్టులుకు ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులు అందచేశామని మంత్రి వేణుగోపాల్ అన్నారు. వైద్య సేవలు అందించడం వలన రు. 2.70 కోట్లు మేర చెల్లింపులు చెయ్యడం ద్వారా సుమారు 2700 మంది లబ్ది పొందినట్లు తెలిపారు. సి రాఘవాచారి ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో "జర్నలిజం లో డిప్లొమా కోర్సు" కై నాగార్జున యూనివర్సిటీస్ తో ఒప్పందం చేసుకున్నామని రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. నేటి నుంచి ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో దరఖాస్తుల స్వీకరణ చేస్తున్నామని ప్రకటించారు. https://pressacademy.ap.gov.in వెబ్ సైట్ నుండి దరఖాస్తులు డౌన్ లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు.దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీ: 15.04, 2023 గా పేర్కొన్నారు. జర్నలిజం వృత్తి చాలా ఛాలెంజ్ తో కూడిన వృత్తి అని పేర్కొన్నారు. జర్నలిస్టులకు రూ. 1500/-, జర్నలిజం పట్ల అభిరుచి కలిగిన ఇతరులకు రూ. 2000/- ఫీజ్ గా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ప్రెస్ సెక్రటరీ, ప్రెస్ అకాడమీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ పేరే డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా మాత్రమే ఫీజు చెల్లించాలని కోరారు..జర్నలిస్టులకు ఇంటర్మీడియేట్, ఇతరులకు డిగ్రీ కనీస విద్యార్హత ఉండాలని పేర్కొన్నారు. కారక్రమంలో ఎపి ప్రెస్ అకాడమీ ఏకడామిక్ డైరెక్టర్ ఎల్. వి కృష్ణా రెడ్డి, కార్యదర్శి బాల గంగాధర్ తిలక్, ఓ ఎస్ డి.. ఎస్. శ్రీనివాస్ జీవన్, రాజమండ్రి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఎమ్. శ్రీరామమూర్తి, రాజమండ్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుడుపూడి పార్ధ సారధి, గౌరవ పాత్రికేయులు పాల్గొన్నారు. అనంతరం సీనియర్ జర్నలిస్ట్ సత్యనారాయణ మూర్తిని మంత్రివర్యులు సన్మానించారు.

# అక్రమ మట్టి తవ్వకాలకు అడ్డుకట్ట వేస్తాను

## తాసిల్దార్ సత్యనారాయణ



**కాత్రేనికోన మార్చి 31 ప్రభాతవార్త:** కాత్రేనికోన మండలంలో ఎక్కడైనా మట్టి అక్రమ తవ్వకాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వస్తే సంబంధిత వ్యక్తులపై తక్షణమే చర్యలు తీసుకుంటామని కాత్రేనికోన తాసిల్దారుగా శుక్రవారం బాధ్యతలు చేపట్టినవి.వి.వి సత్యనారాయణ హెచ్చరించారు స్థానిక విలేకరులతో ఆయన ముచ్చటించారు మండలంలో ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు అందించవలసిన ఇళ్ల స్థలాల విషయమై చర్యలు తీసుకుంటామన్నారు ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో బాధ్యతలు నిర్వహిస్తున్న తాను ట్రైనింగ్ నిమిత్తం గతంలో రావులపాలెం తాసిల్దార్ రావడం జరిగిందని తర్వాత డిప్యూటేషన్ పై కాత్రేనికోన వచ్చినట్లు ఆయన వివరించారు.

# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

చేనేత కళలు ద్వారా రూపొందించిన వస్తువులకు అమ్మకాలు నిర్వహించుకునేందుకు వీలుగా ఈ వేదిక దోహదపడుతుందని కలెక్టర్ శుక్లా అన్నారు. వ్యాపార అభివృద్ధికి స్థానికంగా బ్యాంకర్లు ముద్ర స్టాండప్ ఇండియా, ప్రధానమంత్రి ఉపాధి కల్పన, జగనన్న బడుగు వికాసం, చేయూత వివిధ పథకాల ద్వారా రుణాలు గరిష్ట పరిమితిలో అందించి బిజినెస్ ఎక్స్పో ద్వారా ప్రమోట్ చేయడంతో పాటు వ్యాపార పురోగతికి రాయితీలతో ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. రుతుపవనాలు వచ్చే లోపు మరో రెండు బిజినెస్ ఉమెన్ ఎక్స్పోలు నిర్వహించేందుకు చర్యలు చేపడతామన్నారు. బిజినెస్ ఉమెన్ ఎక్స్పోకు మంచి స్పందన వచ్చిందని పది రోజులుగా నిర్వహించే ఈ ఎక్స్ పో ను అమలాపురం ప్రాంత వాసులు తిలకించి కళాకృతులను చేనేత కళల వస్తు విక్రయాలను అన్ని విధాల ప్రోత్సహించాలని కలెక్టర్ శుక్లా అన్నారు. డి ఆర్ డి ఏ. పి డి వి శివ శంకర ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ చొరవతో వెన్ను దాదాపుగా 100 స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇప్పటివరకు 80 స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ పంజాబ్ రాష్ట్రాల నుంచి కూడా స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రదర్శన అమ్మకాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్బిఐ ప్రాంతీయ మేనేజర్ గుణేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ రాయితీలతో బ్యాంకుల ద్వారా రుణాలు పొంది ప్రతి మహిళ వ్యాపారవేత్తగా అంచెలంచెలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ ఖాదర్, హితకారిణి సమాజం అధ్యక్షురాలు కాశీ బాల ముని కుమారి, రాష్ట్ర దృశ్యకళల అకాడమీ చైర్మన్ కుడిపూడి సత్య శైలజ, పురపాలక సంఘ అధ్యక్షురాలు రెడ్డి సత్య నాగేంద్ర మణి, ఎంపీపీ కె భాగ్యలక్ష్మి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుమలత, సిపిఓ వెంకటేశ్వర్లు, చీఫ్ కోచ్ సురేష్ కుమార్, డి ఐ పి ఆర్ ఓ కె లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా , కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీత,కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు పాల్గొన్నారు. రూరల్ మండలంలో 2799 మహిళా పొదుపు సంఘాలలో ఉన్న 28015 మంది లబ్ధిదారులకు 228753697/-రూపాయల నమూనా చెక్కును అక్క చెల్లెమ్మలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీల మేరకు 2019 ఎన్నికల నాటికి పొదుపు సంఘాల మహిళల పేరిట ఉండే రుణాల మొత్తాన్ని నాలుగు దఫాలుగా వారి చేతికే అందిస్తానని ఇచ్చిన హామీని అమలు చేశారని అన్నారు. ప్రజల బ్యాంకు ఖాతాలో నేరుగా సుమారు రెండు లక్షల కోట్లు సంక్షేమ పథకాల ద్వారా అందజేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. రాష్ట్ర మహిళా విభాగం జోనల్

ఇంచార్జ్ జమ్మలమడక నాగమణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైయస్సార్ ఆసరా పథకం ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధిస్తున్నారని, సీఎం జగన్ చేపట్టిన సంక్షేమ పథకాలు అన్నింటిలోనూ మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ప్రసంగించారు. అనంతరం సీఎం జగన్ చిత్రపటానికి మహిళలంతా పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ, జడ్పిటిసి సభ్యులు నురుకుర్తి రామకృష్ణ, ఎంపీపీ గోపిశెట్టి పద్మజా బాబ్జి, వైస్ ఎంపీపీ బందిలి వీరేష, తహసిల్దార్ మురార్జీ, డిఎల్డిఓ పాఠం శెట్టి నారాయణమూర్తి, ఎండిఓ జై శ్రీనివాస్, ఇన్చార్జ్ ఏపీఎమ్ సత్యనారాయణ, రమణయ్యపేట పంచాయితీ కార్యదర్శి దవులూరి వెంకటరమణ,కాకినాడ జిల్లా వైసీపీ మహిళా అధ్యక్షురాలు వర్ధినిడి సుజాత, సర్పంచ్లు బెజవాడ వీర వెంకట సత్యనారాయణ, శీలం నాగేశ్వరరావు, కోటిపల్లి ఉమా సతీష్, దున్న జనార్ధన్ రావు వైసిపి నాయకులు జంగా గగారిన్, మొక కృష్ణంరాజు, డ్వాక్రా సంఘం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోరుకొండఫిలింనగర్ కు తక్షణమే త్రాగునీరు అందించాలి : బత్తుల కృష్ణ డిమాండ్

**కోరుకొండ మార్చి 31 (ప్రభాతవార్త) :** కోరుకొండ మండల ప్రధాన కేంద్రంలో ఫిలింనగర్ కి గత కొన్నాళ్లుగా మంచినీరు సదుపాయం లేదని వారు పలు ఇబ్బందులకు గురవుతున్నారని రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మిలు డిమాండ్ చేశారు. అధికారులు, పంచాయతీవారు స్పందించకశు క్రవారం కోరుకొండ బస్టాండ్ సమీపంలో జాతీయ రహదారిపై వినూత్నంగా బిందెలతోరాస్తారోకో నిర్వహించారు. సుమారు ఐదు గంటల పాటు నిర్వహించిన ఈ రాస్తారోకోలో వారు మాట్లాడుతూ..కోరుకొండ గ్రామం ఫిలింనగర్ లో నివాసంఉంటున్న (షెడ్యూల్డ్ తెగ) సామాజిక వర్గానికి చెందిన సుమారు 200 మంది కూలీపని చేసుకుంటూజీవనోపాధి కొనసాగిస్తారని,వారి కాలనీకి గత రెండు నెలలుగా త్రాగునీరు లేక, ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా ఈ వేసవికాలం కావడంతో త్రాగడానికి మంచినీరు లేక కటకట లాడుతూ కోరుకొండ గ్రామ సచివాలయంవద్దసంబంధిత అధికారులను నిలదీయగా వారి నుంచి సరైన సమాధానం రాకపోవడంతో వారికిసంఘీభావంగా వారి పక్షానపోరాడుతున్నామని, అయితేపంచాయతీ సిబ్బంది సరైన సమాధానం చెప్పకపోగా అక్కడకు చేరుకున్న వైసీపీ కార్యకర్తలుకుట్రపూరితంగా కావాలని రెచ్చగొట్టి మహిళలపై దౌర్జన్యానికి దిగారని అన్నారు.వారి క్రూర చర్యలను నిరసిస్తూ స్థానిక ఫిలింనగర్



మహిళల సమస్య తీర్చే విధంగా తాము ఈమహా ధర్నా నిర్వహించామని అన్నారు. కాలనీవాసులకు తక్షణమేమంచినీరు నిత్యం సరఫరా చేయాలని అలానే ఎస్టీ మహిళలపై దౌర్జన్యానికి దిగిన వైసిపి కార్యకర్తలను అరెస్టు చేసి శిక్షించాలని,న్యాయబద్ధంగా చేస్తున్న ఈ న్యాయ పోరాటాన్ని భగ్నం చేసేందుకు వైసిపి నాయకులు మరొక మారు వివిధ కులాలను రెచ్చగొట్టి, ధర్నాను భగ్నం చేసేందుకు, వైసిపి కి చెందిన కొన్ని వర్గాల వారిని రెచ్చగొట్టి కులరాజకీయంచేయడానికి విఫలయత్నం చేసారన్నారు.పరిస్థితిని గమనించిన మేము జనశ్రేణులనుకు సర్ది చెప్పి శాంతియుతంగానే ధర్నా నిర్వహించాలని పిలుపునివ్వగా దానికి అనుగుణంగానే సుమారు నాలుగు గంటల పాటు సాగిన ఈ మహాధర్నా కార్యక్రమానికి అధికారులు, వైసిపి నాయకులు, సంబంధిత పంచాయతీ అధికారులు కోరుకొండ తహసిల్దార్ పి.పాపారావు, నార్త్ జోన్ డి.ఎస్.పి కడలి వెంకటేశ్వరరావు, పోలీస్ సిబ్బంది ధర్నా ప్రదేశానికి చేరుకుని తక్షణమే ఫిలింనగర్ కాలనీకి మంచినీరు మంజూరు చేస్తామని,అలానే మహిళలపై దౌర్జన్యం దిగిన వైసీపీ కార్యకర్తలపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించడం జరిగిందన్నారు.అనంతరం ఫిలింనగర్ వాసులు తమ పక్షాన పోరాడినందుకు బత్తుల బాలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కోరుకొండ ఎస్సై శారదా సతీష్, గోకవరం ఎస్సై నాగబాబు, సిబ్బంది,ఫిలింనగర్ కు చెందిన సుమారు 200 మంది మహిళలు,జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ ఉద్దేశాన్ని వివరిస్తూ మానవహారం

సంస్కృతి, సంప్రదాయాలను మిగిలిన రాష్ట్రాలు కూడా తెలుసుకుని సామరస్యంగా మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి, కరైకాల్, మాహే, యానాం కు చెందిన చిత్రాలతో కూడిన వాల్ మాగజైన్, స్క్రాప్ బుక్, ఫాన్సీ డ్రెస్, విభిన్న భాషలలో పాటలు, గ్రూప్ డాన్సులు, తమిళ్ వాక్యాలు, సామెతల పఠనం, చిత్రలేఖనం, క్రాఫ్ట్ వంటి పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.

# ఇంటర్నేషనల్ స్థాయి మ్యాథ్స్‌లో ప్రతిభ చాటిన శ్రీవాగ్దేవి స్టూడెంట్స్



**అమలాపురం టౌన్, మార్చి 31 ప్రభాతవార్త :** సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ ఢిల్లీ వారు అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన మాథ్స్ ఒలింపియాడ్ లో స్థానిక శ్రీవాగ్దేవి పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరచారు. అంతర్జాతీయ స్థాయిలో రెండవ తరగతికి చెందిన పి.ధన్యశ్రీ 2వ ర్యాంకు, ఒకటవ తరగతికి చెందిన వి. ఎడ్విన్ జోష్వా 9వ ర్యాంకు, నాలుగోవ తరగతికి చెందిన బి. రిథిమ 12వ ర్యాంకు, ఒకటవ తరగతి చెందిన ఎ.ప్రసన్న కుమార్ 16వ, ఎ. పూర్విశ్రీ 19వ ర్యాంకులతో గోల్డ్ మెడల్ అఫ్ డెక్టిషన్ సాధించి పాఠశాల ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి చేర్చారు. పాఠశాల నుండి మొత్తం 41 మంది బంగారు పతకాలు సాధించి విద్యార్థి బంగారు భవిష్యత్తుకు చిరునామా శ్రీ వాగ్దేవి పాఠశాల అని నిరూపించారు. బహుమతి ప్రధానోత్సవంలో పాఠశాల డైరక్టర్ పరసా భరత్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఆరోగ్యకరమైన కాంపిటేటివ్ స్పిరిట్ తో విద్యాభోధన జరిగే విధానాల్ని అనుసరిస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయనడంలో సందేహం లేదని మా విద్యార్థులు నిరూపించారని అన్నారు. విద్యార్థుల్ని బహుముఖ ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా? శ్రీరామచంద్రమూర్తి, ప్రధానోపాధ్యాయులు పి. సుబ్రహ్మణ్యం మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థుల్ని అభినందించారు.

# ఎందరో పసిపిల్లల ప్రాణాలను కాపాడగలిగినందుకు ఆనందంగా ఉంది

వైద్య సేవలందించడంలో తోడ్పాటునందిస్తున్నట్లు తెలిపారు. ఇది తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. జీజీహెచ్ యంత్రాంగం సమన్వయంతో గత పదేళ్లుగా ఎంతో మంది పసిపిల్లల ప్రాణాలు కాపాడగలిగామని ... ఇలాంటి బృహత్తర కార్యక్రమంలో తమకు అవకాశం కల్పించినందుకు కోరమాండల్.. జిల్లా పాలనా యంత్రాంగానికి, జీజీహెచ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. హేమలత మాట్లాడుతూ కోరమాండల్ ఇంటర్నేషనల్ సహాయంతో శిశుమరణాల రేటును గణనీయంగా తగ్గించగలిగామని అందుకు పేద, మధ్యతరగతి ప్రజలు, జీజీహెచ్ తరపున కోరమాండల్ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ పీడియాట్రిక్ హెచ్‌వోడీ ఎంఎస్ రాజు, రంగరాయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డి.ఎస్.వి.ఎల్.నరసింహం, సీపీవో పి.త్రినాథ్, కోరమాండల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అమీర్ అల్వీ, కోరమాండల్ యూనిట్ హెడ్ సీహెచ్ శ్రీనివాసరావు, జీఎంహెచ్‌ఆర్ పద్మనాభం, జీజీహెచ్ వైద్యులు, సిబ్బంది, కోరమాండల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ధాన్యం కొనుగోలుకు పటిష్ట కార్యాచరణ అమలుచేయాలి : జేసి ధ్యానచంద్ర



**అమలాపురం కలెక్టరేట్, మార్చి 31, ప్రభాతవార్త :** ప్రస్తుత రబీ సీజన్లో ధాన్యం కొనుగోలులో గతంలో ఉత్పన్నమైన సమస్యలు పునరావృతం కాకుండా పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికలను అమలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. శు క్రవారం స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లా స్థాయి అధికారులతోను, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతో ధాన్యం కొనుగోలు నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో, 1,71, 721 ఎకరాలలో రబీ సాగు చేయబడిందని తద్వారా 6,30, 857 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కంట్రోల్ రూమ్ నె%శీ%బర్లు 8309432487, 94416 92272 లలో రైతులు సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాల న్నారు. రైతు భరోసా కేంద్రాలను గ్రామ వ్యవసాయ సహాయకులు (వి .ఎ .ఎ )ఇ క్రాప్ తేమ శాతం నిబంధనలు ప్రకారం నమూనాల పరిశీలన అనంతరం మొబైల్ యాప్ లో కూపన్లను రూపొందించి రైతులకు జారీ చేయాలన్నారు. గోనెసంచులు హమాలీలు, రవాణా వసతులతో మ్యాపింగ్ చేయాలన్నారు. తక్కువ శ్రేణి గింజలు కేలీలు తదితర నాణ్యత పరీక్షలు నిర్వహించాలని తేమ శాతం 17 గా ఉండాలని ధాన్యం యొక్క విశ్లేషణ పద్ధతులు నిబంధన ప్రకారం చేపట్టాలని జేసి ధ్యానచంద్ర సూచించారు. సాధారణ రకం ధాన్యం 75 కేజీలు రూ 1,530, గ్రేడ్ ఏ రకం 75 కేజీలు రూ.1,545లు నిర్ణయించడం జరిగిందన్నారు. రైతులు వాలంటీర్లును ఈ ధాన్యం సేకరణ ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. తూనికలు కొలతలు నియంత్రణ అధికారులు మండల అధికారుల అవసరాల మేరకు తూనికలు కాటాలు, తూనికల మిషన్లను సిద్ధం చేయాలన్నారు. త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందని అందుకు అన్ని విధాలుగా సన్నద్ధతతో ఉండాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లా రవాణా శాఖ అధికారులు రైతుల సాగు క్షేత్రాల నుండి ధాన్యం రైస్ మిల్లుల వరకు రవాణాకు ఉపయోగించే వాహనాలు రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిర్వహించాలన్నారు. వాహనాల రవాణా చార్జీలు ఎవరికి చెల్లించాలని విషయంలో డేటా ఎంట్రీ స్పష్టం గా నిర్వహించాలన్నారు. జిల్లా పౌర సరఫరాల అధికారి 75 కేజీలు 40 కేజీలు సామర్థ్యం గల గోనె సంచులను మిల్లర్ల ద్వారా రైతులకు అందించే ఏర్పాట్లను సమర్థవంతంగా చేపట్టాలన్నారు. సహాయ కార్మిక కమి షనర్ ధాన్యం పట్టుబడికి అవస రమైన హమాలీలను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా సహకార అధికారి రైతు భరోసా కేంద్రాలలో అవసరమైన ధాన్యం నాణ్యత పరిశీలనకు అవసరమయ్యే పరిక రాలు సమకూర్చాలని ఆయన సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి మండల వ్యవసాయ అధికారులను ధాన్యం కొనుగోలు కు సంబంధించి ఇన్చార్జిలుగా నియమించాలని జేసి ధ్యానచంద్ర ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ కె తులసి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ పాపారావు, జిల్లా వ్యవసాయ అధికారి కె నాగేశ్వ రరావు, సహాయ కార్మిక కమిషనర్ నాగలక్ష్మి, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ సహాయ సంచాలకులు కే విశాలాక్షి, జిల్లా సహకార అధికారి రాధాకృష్ణారావు, జిల్లా రవాణా అధికారి అశోక్ ప్రతాప్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ పై ప్రజల్లో విస్తృత స్థాయి చర్చ జరగాలి

## కోనసీమ కన్స్యూమర్స్ ఆర్గనైజేషన్ ఫెడరేషన్



**అమలాపురం, మార్చి31,ప్రభాతవార్త :** అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ పై ప్రజల్లో విస్తృత స్థాయి చర్చ జరగాలని కోకో ఫెడ్ చైర్మన్ అరిగెల బలరాం మూర్తి అన్నారు.అమలాపురం ప్రెస్ క్లబ్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం లో పలువురు ఆడా పై అభిప్రాయాలు వెల్లడించారు.ఈ చర్చ వేదికలో వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నాయకులు, వ్యాపారసంస్థల ప్రతినిధులు, వినియోగదారుల సంఘాల ప్రతి నిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్య దర్శి కె. సత్తి బాబు మాట్లాడుతూ అడా ఏర్పాటు పై ప్రజల్లో అపోహలు వున్నాయని, చైర్మన్, వైస్ చైర్మెన్ లు అవగాహన కల్పించి కార్యక్రమాలు చేపట్టి వారిలో వున్నభయందోళనలు పోగొట్టాలని కోరారు.సీనియర్ పాత్రి కేయులు ఎమ్ ఎన్ వి ప్రసాద్ మాట్లాడుతూ అడా చట్టంపై వివరించారు.మాకి రెడ్డి మనోజ్ మాట్లాడుతూ అడా లో విలీనం చేసిన గ్రామాలు, పట్టణాల్లో వేటిపై చర్చ సాగాలన్నారు.కోకో ఫెడ్ చైర్మన్ అరిగెలబలరాం మూర్తి మాట్లాడుతూ ప్రజలకు నష్టం లేని విధంగా ఏర్పాటు జరగాలిగానీ వారి నెత్తిపై పెనుభారం కాకూడదన్నారు. ఈ చర్చ వేదికలో కోకో ఫెడ్ సెక్రటరీ ఎస్ ఆదిత్య కిరణ్, కాంగ్రెస్ నేత వంటెద్దు బాబీ, జనసేన నేత లింగోలు పండు, టీడీపీ నేత మాకిరెడ్డి వి ఎన్ ఎఫ్ పూర్ణిమ, బీజేపీ నేత మోకా వెంకట సుబ్బారావు, ట్రేడ్ యూనియన్ నాయకులు కుసుమ సూర్య మోహన్ రావు,ఛాంబర్ అధ్యక్షులు బోణం సత్తి బాబు,బండి రామ కృష్ణ, వలవల శివరావు, సలాది బుచ్చి నారాయణ, కోకో ఫెడ్ డివిజన్ కో ఆర్డినేటర్ వెంకట రామారావు, అమలాపురం విని యోగ సంఘ ప్రతినిధులు రెమెళ్ల శ్రీనివాస్, బి వివి సత్య నారాయణ పోల్గొన్నారు.



## గైట్ కళాశాలలో జెఎన్టియుకె సెంట్రల్ జోన్ క్రీడా పోటీలు ప్రారంభం

**రాజానగరం మార్చి 31 (ప్రభాత వార్త)** : గోదావరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో జెఎన్టియూకె సెంట్రల్ జోన్ క్రీడా పోటీలు చదరంగం , షటిల్ బ్యాడ్మింటన్ ఆటలు శుక్రవారం ప్రారంభమయ్యాయని గైట్ కళాశాల వ్యాయామ అధ్యాపకుడు డాక్టర్ సీఎం హెన్రీ తెలిపారు ఈ పోటీలు రెండు రోజులపాటు జరుగుతాయని తెలియజేశారు ఈ క్రీడా పోటీలకు జేఎన్టియూకే పరిధిలోని 34 కళాశాలల నుంచి 200 మంది క్రీడాకారులు హాజరయ్యారన్నారు విజేత లకు బహుమతులను అందజేయడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గైట్ డైరెక్టర్ డా.పి సుబ్బారావు,ప్రిన్సిపాల్ డా.పి ఎం ఎస్ శర్మ,డా.పి జె రామానుజం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామివారి 9వ వార్షికోత్సవం



**కొత్తపేట మార్చి 31, ప్రభాత వార్త** : కొత్తపేట బోడిపల్లి వంతెన వద్ద వేంచేసి ఉన్న గౌతమి అయ్యప్ప స్వామివారి 9వ వార్షికోత్సవ సందర్భంగా శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. సలాది బ్రహ్మాజీరావు ( చిన్నా) దంపతులచే గణపతి హోమం,గ్రంథినాగేశ్వరరావు దంపతులచే స్వామివారికి పంచామృతాభిషేకం.ప్రసాద నివేదన తదితర కార్యక్ర మాలు నిర్వహించారు అనంతరం దాతల సహకారంతో భారీ అన్న సమారాధన నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## సత్యకుమార్ పై దాడిని ఖండించిన పాలూరి

**కొత్తపేట (ప్రభాత వార్త) మార్చి 31** : మూడు రాజధానుల శిబిరం వద్ద సత్య కుమార్ వాహనంపై దాడి దుండగుల రాళ్లదాడిలో కారు అద్దాలు ధ్వంసం అమరావతి ఉద్యమానికి మద్దతు పలికి వస్తున్న బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ పై దాడిని ఖండిస్తున్నామని స్వచ్ఛభారత్ సభియాన్ రాష్ట్ర కన్వీనర్ పాలూరి సత్యానందం అన్నారు. పక్కా ప్రణాళికలతోనే ఈ దాడి జరిగిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై వైసీపీ మూకలు దాడులకు పాల్పడుతున్నాయని అక్కడే ఉన్న పోలీసులు కూడా అడ్డుకోకపోవడం మాని చోద్యం చేస్తున్నారని వైసిపి దుష్ట దుర్మార్గానికి వ్యతిరేక గళం లేకుండా చేయాలనుకొంటుందని అన్నారు.అక్కడ రైతులు తరతరాలుగా బతుకు ఆధారమైన భూములిచ్చి ప్రజారాజధాని అమరావతికోసం ఇచ్చిన మీత్యాగం వృధాగా పోదని ఒకేరాజధాని- ఒకే రాష్ట్రం నినాదంతో మీరుచేపట్టిన అలుపెరగని ఉద్యమానికిఅంతిమ విజయం మూడుముక్కలాట సర్కారు కుట్రలు, నిర్బంధాలు,దాడులకి ఎదురొడ్డి నిలిచి 1200 రోజులుగా పోరాడుతున్న మీ అందరికీ ఉద్యామాభివందనాలు ఉద్యమిస్తున్న రైతులకు మద్దతు తెలిపారు అమరావతి 29 గ్రామాలకు కాదు ప్రపంచంలోని కోట్లాది తెలుగువారిది అమరావతి అప్పుడు ముద్దు ఇప్పుడు ఎందుకు కాదో జగన్ సమాధానం చెప్పాలని పాలూరి. డిమాండ్ చేశారు.అమరావతే రాజధానిగా బిజెపి కట్టుబడి ఉందని అన్నారు.



## పదో తరగతి ఆశ్రమ విద్యార్థినుల పరీక్షలకు ఉపయోగపడే వస్తువుల సహాయం

**రాజవొమ్మంగి, మార్చి 31, ప్రభాతవార్త** : అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం డివిజన్, రాజవొమ్మంగి మండలం గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత ఆశ్రమ పాఠశాలలో మొట్టమొదటిగా ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు వ్రాయనున్న 28 మంది గిరిజన విద్యార్థినులకు అట్టలు, పెన్నులు, వాటర్ బాటిల్స్, పెన్సిల్స్ వంటి ఆరు రకాల వస్తువులను ఉపాధ్యాయులందరూ ఏర్పాటు చేయించారు. ఈ సామాగ్రిని శుక్రవారం ప్రధానోపాధ్యాయురాలు వారాతి శైలజ పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు అందరూ విద్యార్థులకు అందించిన వస్తువులను వినియోగించుకుని అత్యున్నత మార్కులను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వారాతి శైలజ, ఉపాధ్యాయులు కె శ్రీదేవి, కె వినయ్, టి సూర్యకాంతం, కె సత్యనారాయణమ్మ, ఎస్ సుజాత, బి లక్ష్మమ్మ, కె పద్మావతి, ఇ హైమ, కె శాంతి, ఎస్ సత్యనారాయణ, వార్డెన్ కోటం కన్నయమ్మ పాల్గొన్నారు.



# శ్రావన్ కుమార్‌పై శెట్టి బత్తుల రాజబాబు ఫైర్

**అమలాపురం, మార్చి31,ప్రభాతవార్త** : కోనసీమ అల్లర్లు వెనక జనసేన పార్టీ ప్రముఖ నాయకుడి పాత్ర వుందని,జనసేన పార్టీ హస్తముందని భారత జైభీం పార్టీ శ్రావణకుమార్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని జనసేన పార్టీ అమలాపురం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ శెట్టిబత్తుల రాజబాబు ఆరోపించారు.ఇది పూర్తి అవాస్తవమని స్థానికంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీ దగ్గర ఆధారాలు వున్నాయాఅని నిలదీశారు. దమ్ము ధైర్యం ఉంటే ఆ ఆధారాలు బయట పెట్టాలని లేని పక్షంలో జనసేన పార్టీకి బహిరంగ క్షమాపణ చెప్పాలని రాజబాబు డిమాండ్ చేశారు.శ్రావణ్ కుమార్ ఆరోపణల వెనుక ఏ పార్టీకి రాజకీయలబ్ధి చేకూర్చే దురుద్దేశం వుందని నిలదీశారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం పైన దళితుల అభ్యున్నతి కోసం ఏర్పడిన పార్టీ జనసేన పార్టీ అని రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగాన్ని అరికట్టాలనిమొట్టమొదట సదస్సు నిర్వహించిన పార్టీ జనసేనపార్టీఅని,మొట్ట మొదట గా స్పందించిన రాజకీయపార్టీ నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు.కోనసీమకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాగా నామకరణం చేయాలని మొట్టమొదట తీర్మానం చేసిన రాజకీయ పార్టీ జనసేన పార్టీ అని,కోనసీమ అల్లర్లను మొట్ట మొదటగా ఖండించిన నేత తమ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. ఇవన్నీ శ్రావణ్కుమార్ తెలుసుకుని మాట్లాడాలని పైగా శ్రావణ్ కుమార్ జనసేన పార్టీ జెండాను దళిత వాడల్లో పాతేస్తాం అన్నట్టుగా మాట్లాడడం తగదన్నారు.జనసేన పార్టీ జోలికొస్తే తన్ని తగలేస్తామని రాజబాబు మండి పడ్డారు.జనసేన పార్టీలో ఉన్న దళిత ప్రతినిధులుగా నీకు చాలెంజ్ చేస్తున్నామని హెచ్చరించారు.మేజిస్ట్రేట్ ఉద్యోగంలో ఆరోపణలు ఎదుర్కొని రాజీనామా చేసిన తర్వాత మీడియాలో మాత్రమే దళిత హక్కుల కోసం మాట్లాడడమే తప్పా ఏనాడు ప్రజాక్షేత్రంలో దళిత హక్కుల కోసం పోరాడలేదని కేవలం మీడియా పులిగా మాత్రమే నీవు మిగిలావు అంటూ శ్రవణ్ పై రాజబాబు ఆగ్రహం వ్యక్తం చేసారు.శ్రావణ్ కుమార్ ఇప్పటికైనా విజ్ఞతతో వ్యవహరించాలని లేనిపక్షంలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ రాష్ట్ర కార్యదర్శి మహాదశ నాగేశ్వరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నందాడి శ్రీనుబాబు, జిల్లా కార్యదర్శి చిక్కాల సతీష్, పార్టీ సీనియర్ నాయకులు మోకా బాలయోగి, ముత్తాబత్తుల శ్రీను,ఆకుల బుజ్జి, తాళ్ల రవి,తూము రమేష్,ఆర్డపల్లి దుర్గ పాల్గొన్నారు.




# కాలయాపన తప్ప అభివృద్ధి శూన్యం

## మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో సభ్యులు

**అల్లవరం, మార్చి 31, ప్రభాతవార్త** : గడచిన నాలుగేళ్ల కాలంలో విషయంలో కాలయాపన తప్ప అభివృద్ధి శూన్యమని పలువురు సభ్యులు ఆరోపించారు. అల్లవరం మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో మండల పరిషత్తు సమావేశపు మందిరంలో శు క్రవారం ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు అధ్యక్షతన జరిగింది. పలు శాఖలు పనితీరు, మండలంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల విషయంలో ఆయాశాఖల అధికారులు వివరించారు. అదే సమయంలో ఆయాశాఖలో జాప్యం అవుతోన్న బిల్లులు చెల్లింపులు, తాగునీరు, విద్యుత్తు, అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహణ, గ్రామాల్లో అనధికార ఫ్లెక్సీలు తదితర అంశాలపై పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు గళమెత్తారు. ఇప్పటికే కాలాతీతమై ఎటువంటి పురోగతి లేని పరిస్థితి ఉందని ఇప్పటికైనా గ్రామాల్లో వేగవంతంగా పెండింగ్ లో ఉన్న పనులు పూర్తిచేయాలని కోరారు. ఇంటినిర్మాణాల బిల్లుల విషయంలో ఇప్పటికే నిర్మించిన ఇళ్లకు బిల్లులు చెల్లించని పరిస్థితి ఉండగా నూతనంగా నిర్మించుకునేందుకు కూడా ఈప్రభుత్వంలో అవకాశం లేకుండా పోయిందని తుమ్మలపల్లి సర్పంచ్ వడ్డి సుభాషిణి ఆరోపించారు. సచివాలయ భవనాల నిర్మాణాలకు సంబంధించి బిల్లులు రాక పనులు జాప్యం జరుగుతున్నాయని సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు సాధనాల వెంకట్రావు, కొడూరుపాడు సర్పంచ్ నడింపల్లి సుబ్రహ్మణ్యంరాజు ప్రశ్నించారు. గ్రామంలో అనధికార ఫ్లెక్సీలు విచ్చలవిడిగా పెడుతున్నారని వీటిని తొలగించాలని ఆయన కోరారు. బోడసకుర్రు అరబ్బూయిస్ ప్రాజెక్టు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో సిల్టును తొలగించాలని ఆగ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వాహణ అసలు బాగోలేదని, పై అధికారులు పర్యవేక్షించాలని గూడాల సర్పంచ్ దాకారపు చిరంజీవి కోరారు. గోడి గ్రామంలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను మరలా వేస్తామని తీసుకెళ్లారని, ఇప్పటివరకు తిరిగి ఏర్పాటుచేయని పరిస్థితి ఉందని ఆ గ్రామ సర్పంచ్ తోట శ్రీదేవి ఆరోపించారు. అయితే ఎలక్ట్రికల్ ఏఈ సూర్యనారాయణ గైర్హాజరయ్యారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ సభ్యురాలు కొనుకు గౌతమి, వైస్ ఎంపీపీలు ముత్యాల రామకృష్ణ, వడ్డి గంగ, ఎంపీడీవో జి.సరోవర్‌రావు, తహసీల్దార్ ఎన్ఎస్ఎన్ ప్రసాద్, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా రసవాహిని 30వ వార్షికోత్సవం

**అమలాపురం, మార్చి31,ప్రభాతవార్త** : సమాజంలోని దురాచారాలకు, సాంఘిక నాటకాలు పరిష్కారాలు సూచిస్తాయని రసవాహిని వ్యవస్థాపక అధ్యక్షులు మహ్మద్ షెహన్ షా పేర్కొన్నారు. స్థానిక రోటరీ కళావేదికపై జరిగిన రసవాహిని సాంస్కృతిక కళావేదిక 30 వ వార్షికోత్సవాన్ని ఆయన ప్రారంభించారు. ప్రముఖ వైద్యురాలు సత్యదేవుని జ్యోతి ప్రజ్వలన చేసి, నటరాజ పూజ చేశారు.డాక్టర్ జి.గంగరాజు అధ్యక్షతన జరిగిన సభలో నాటక రంగానికి విశేష సేవలందించిన ముగ్గురు ప్రముఖులకు దివంగత నల్లా సత్యనారాయణ రంగస్థల సేవా పురస్కారాలను అందించారు.కళాకారులు దొగిపర్తి శంకర్రావు(విజయవాడ), కొండబత్తుల నరసింహ మూర్తి (అమలాపురం), పి.సి.హెచ్ నాయుడు (అనకాపల్లి) లను దుశ్శాలువా, మెమెంటో, నూతన వస్త్రాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం శాస్త్రీయ నృత్యం, వెస్ట్రన్ నృత్యం జూనియర్, సీనియర్ విభాగాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించి,బహుమతులు అందజేశారు.

**ఆలోచింపచేసిన "స్వీకారం" నాటిక..** మహ్మద్ షెహన్ షా నటన, దర్శకత్వంలో ప్రదర్శించిన స్వీకారం నాటిక ప్రేక్షకులను అలరించి, ఆలోచింపచేసింది.కొడుకు ప్రేమలో పడి, వాడు చేసే అకృత్యాలకు అడ్డుకట్ట వేయలేని తల్లిదండ్రులకు హెచ్చరిక చేసింది ప్రదర్శన.పున్నామ నరకాలను తప్పించడానికి పుత్రుడే అక్కర్లేదు అని చాటింది. శ్రీ రావి నాగేశ్వరరావు రచనకు నటీనటుల ప్రతిభ తోడవడంతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది ప్రదర్శన.సభలో డాక్టర్ జి. నాగేంద్రరావు, కంకిపాటి వెంకటేశ్వరరావు తదితరులు, పెద్దసంఖ్యలో ప్రేక్షకులు పాల్గొన్నారు.


## దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి..

**అంబాజీపేట, మార్చి 31, ప్రభాతవార్త** : వేసవి తాపం నుండి సేద తీరేందుకు చలివేంద్రాలతో ఉపశమనం పొందవచ్చని, ప్రతి గ్రామంలోని ముఖ్య కూడళ్లల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని వైఎస్సార్సీపీ యువ నాయకుడు బండారు మల్లిబాబు అన్నారు. మండలంలోని ముక్కామలలో మల్లిబాబు సహకారంతో శ్రీకాల వెంకట్రావు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మల్లిబాబు శుక్రవారం ప్రారంభించారు. ప్రతీ గ్రామంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకుదాతలు ముందుకు రావాలని మల్లిబాబు కోరారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## అల్లర్ల కేసులు ఎత్తివేయడం రాజ్యాంగ విరుద్ధం

**అమలాపురం రూరల్, మార్చి 31, (ప్రభాతవార్త)**: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జిల్లా పేరుని వ్యతిరేకిస్తూ కొందరు పక్కా ప్రణాళికతో అమలాపురంలో అల్లర్లకు పాల్పడ్డారని, వారిపై నమోదైన కేసులు ఎత్తివేయడం రాజ్యాంగ విరుద్ధమని దళిత ప్రజా సంఘాల నాయకులు మండిపడ్డారు. దళిత మంత్రి విశ్వరూప్ , బీసీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ల నివాస గృహాలు, ప్రభుత్వ ఆస్తులను దహనం చేయడమే కాకుండా మంత్రి, ఎమ్మెల్యే నివాస గృహాల్లో ఉన్నటువంటి మనుషులను సజీవ దహనం చేయడానికి ప్రయత్నించారని, అడ్డుకున్న పోలీసులపై దాడి చేసి ఒక జిల్లా ఎస్పీని గాయపరిచి రణరంగం సృష్టించారన్నారు. ఈ అల్లర్ల కేసులో డీజీపీ స్థాయిలో విచారణ జరిపి అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను గుర్తించి అరెస్ట్ చేసే నేరస్తులందరినీ కఠినంగా శిక్షించాల్సింది పోయి ఇప్పుడు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం నేరస్తులందరు అమాయకులని, వారందరి మీద కేసులు ఎత్తేస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటన చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఇలా చేయడం వల్ల నేరస్తులు మరిన్ని నేరాలు చేసే విధంగా ప్రోత్సహించడమేనని దళిత ప్రజా సంఘాల నాయకులు స్పష్టం చేశారు. అమలాపురం అల్లర్ల కేసులను రాష్ట్ర ప్రభుత్వం ఎత్తివేస్తామని చేసిన ప్రకటన, దళితులపై జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తూ శుక్రవారం దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అమలాపురం రూరల్ మండలం ఈదరపల్లి అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో శు క్రవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అల్లర్ల కేసుల ఎత్తివేత ప్రకటనను విరమించుకోవాలని, నిందితులందరినీ అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, అల్లర్ల సూత్ర, పాత్రధారులను గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొంతు రమణ, గిడ్ల వెంకటేశ్వరరావు, రేవు తిరుపతిరావు, ముత్తాబత్తుల రమణ, నక్కా సంపత్ కుమార్, నూతనపాటి వివేక్, శెట్టి బత్తుల తులసిరావు, ముత్తాబత్తుల శ్రీనివాసరావు, గెద్దాడ బుద్ధరాజ్, పాము సత్యనారాయణ, కాట్రు కృష్ణ, పోతుల రవి సబ్బతి సృజన్, విప్పర్తి రమణ, మెండి డేవిడ్, అంబేద్కర్, పరమట భీమా మహేష్, బుడితి రాజు, తదితరులు పాల్గొన్నారు.






## దివ్య విద్యా సంస్థల్లో ఘనంగా నిర్వహించిన యాన్యువల్ డేలి

**రాజానగరం మార్చి 31 (ప్రభాత వార్త)** : స్థానిక దివ్య విద్యాసంస్థల్లో దివ్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులకు యాన్యువల్ డే ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యాసంస్థల చైర్మన్ బర్ల సత్యనారాయణ,సెక్రటరీ %a%కరస్పాండెంట్ బర్ల సుబ్బలక్ష్మి పాల్గొన్నారు ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులందరూ చక్కని విద్యతో పాటు, క్రమశిక్షణ కలిగి ఉండాలని విద్యార్థులందరికి జరగబోయే పరీక్షలకు సంబంధించి కొన్ని సూచనలను తెలియజేసారు పదవ తరగతి విద్యార్థులు ప్రతి ఒక్కరు పరీక్షకు హాజరై మంచి మార్కులతో విజయం పొందాలన్నారు అనంతరం పదో తరగతి విద్యార్థులకు పరీక్ష హాల్ టికెట్లను,రైటింగ్ ప్యాడ్ లను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, చిన్నారులు చేసినటువంటి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు,డాన్సులు అందరికీ ఉత్సాహాన్ని కలిగించయన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు తల్లిదండ్రులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా అడ్వకేట్ సందీప్ కుమార్

**కొత్తపేట మార్చి 31, ప్రభాత వార్త** : బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా సందీప్ కుమార్ఎన్నికయ్యారు. శు క్రవారం జరిగిన కొత్తపేట బార్ అసోసియేసన్ అధ్యక్ష ఎన్నికలు లో అధ్యక్షా పదవికి సత్యవాడ సందీప్ కుమార్, ఎలిశెట్టి వెంకటేశ్వర ప్రసాద్ లు పోటీ చేయగా ఎన్నికల్లో 115 ఓట్లు పోల్ అయ్యాయి. సందీప్ కుమార్ కి 77 ఓట్లు , సమీప ప్రత్యర్థి వై వి ఆర్ కు 38 ఓట్లు లభించాయి .దీనితో అధ్యక్షుడుగా అడ్వకేట్ సందీప్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ గా కె ఎస్ ఎన్ రెడ్డి, కార్యదర్శిగా ఉంగరాల నారాయణ మూర్తి ఎన్నికయ్యారు. ఎన్నికైన వారిని సహచర అడ్వకేట్ లు పూలమాలతో ఘనంగా సత్కరించారు.



# బీచ్ అభివృద్ధికి కోరమండల్ 30 లక్షల నిధులు



**కాకినాడ రూరల్ మార్చి 31(ప్రభాతవార్త) :** సూర్యారావుపేట బీచ్ అభివృద్ధి పనులకు కోరమండల్ ఇంటర్నేషనల్ కర్మాగారం యాజమాన్యం 30 లక్షల రూపాయల డిడి జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ కు అందజేశారు.సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా కాకినాడ బీచ్ రోడ్ విద్యుదీకరణ, వీధి లైట్ల ఏర్పాటు కోసం శుక్రవారం కోరమాండల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (న్యూట్రియంట్ బిజినెస్) శంకర సుబ్రహ్మణియన్ కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ తో సమావేశమయ్యారు. బీచ్ రోడ్ అభివృద్ధిలో భాగంగా వాహనదారులను రోడ్డు ప్రమాదాలనుండి రక్షించడమే కాకుండా, వీధి దీపాలు ఏర్పాటు చేయడం ద్వారా బీచ్ రోడ్ లో జరిగే పలు అసాంఘిక కార్యకలాపాలను నిరోధించడం జరుగుతుందని కోరమాండల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తెలియజేశారు. కోరమాండల్ యాజమాన్యం వాకలపూడి, వలసపాకల గ్రామపంచాయతీలలో పారిశుధ్యం మెరుగుపరచడానికి ఆయా గ్రామపంచాయితీలకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని తెలిపారు. పంచాయతీలలో ప్రజా అవసరాల నిమిత్తం కమ్యూనిటీ భవాల నిర్మాణం, ఆర్ఓ ప్లాంటు నిర్మాణ దశలో ఉన్నాయని, వాటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి పూర్తి చేస్తామని అన్నారు. వాకలపూడి, వలస పాకల ప్రాంతంలోని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని శంకర సుబ్రహ్మణియన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోరమాండల్ యూనిట్ హెడ్ సి.హెచ్.శ్రీనివాసరావు, జీఎం (హెచ్ఆర్) పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

# మేజర్ పంచాయతీకి "చెత్త" సమస్య..

## సమస్య పరిష్కారానికి చర్యలు : ఆర్డీవో ముక్కంటి



**అంబాజీపేట, మార్చి 31, ప్రభాతవార్త :** మండలంలో సుమారు 20 వేల మంది పైగా జనాభా కలిగిన మాచవరం మేజర్ పంచాయతీని "చెత్త" సమస్య పట్టిపీడిస్తోంది. బుధవారం జరిగే కూరగాయలు, పశువుల వారపు సంతలతో రోజువారి మార్కెట్, ప్రతి ఇంటి నుండి బయట వేసే చెత్తను తీసుకువెళ్లి వేసేందుకు కావలసిన శాశ్వతమైన డంపింగ్ యార్డ్ లేకపోవడంతో పంచాయతీ అధికారులతో పాటు గ్రామ ప్రజలు పలు ఇబ్బందులు అంబాజీపేట హడ్కోకాలనీ శివారున స్మశాన వాటిక, మాచవరం శివాలయం చెంతనే ఉన్న డంపింగ్ యార్డులలో చెత్తతోపాటు చేపలు, మాంసం వ్యర్ధాలను వేసేందుకు ఆయా స్థానికులు అంగీకరించకపోవడంతో గ్రామమంతా కంపొత్తిపోతోంది. దీని పరిష్కారానికి జిల్లా పంచాయతీ అధికారులతో పాటు కొత్తపేట ఆర్డీవో పడుదపాలుగా చర్చించిన ఆశించిన ఫలితం దక్కలేదు. పంచాయతీ శివారున ఖాళీ స్థలాన్ని కొనుగోలు చేసి డంపింగ్ యార్డ్ నిర్మించాలని నెల క్రితం అంగీకారానికి వచ్చిన ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదు. ఇప్పటివరకు కొనసాగుతున్న డంపింగ్ యార్డ్ లో చెత్త వేసేందుకు స్థానికులు అంగీకరించకపోవడంతో పది రోజులుగా గ్రామం పారిశుధ్యానికి నోచుకోలేదు. దీంతో ఎటు వెళ్లినా చెత్తకుప్పల తో పాటు దుర్గంధం వెదజల్లుతోంది. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఓ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబుకు గ్రామస్తులు తాము ఎదుర్కొంటున్న సమస్యను వివరించారు. దీంతో గ్రామస్తులతోపాటు డంపింగ్ యార్డ వద్ద అడ్డుకుంటున్న స్థానికులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. గ్రామంలో పేరుకుపోయిన చెత్త నుండి దుర్వాసన వెదజల్లుతుందని రక్షణమే చెత్తను తొలగించేలా మార్గం చూడాలంటూ కొర్లపాటివారిపాలెం, హడ్కో కాలనీ, మాచవరం గ్రామస్తులు ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబును కోరారు. డంపింగ్ యార్డు లేక పోవడం వల్ల చెత్తను తొలగించలేదని పంచాయతీ కార్యదర్శి జి.జి.వి. కుమార్ వివరించారు. చెత్తను కాలనీ నుండి తీసుకు వెళితే అడ్డుకుంటామని, ఆ చెత్త వల్ల కాలనీ వాసులు అనారోగ్యాల బారీన పడుతున్నారని హడ్కోవాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. వారపు సంత జరిగే ప్రాంతంలో చెత్తను, మాంస విక్రయాల ప్రదేశంలో వదిలేసిన వ్యర్థాలను తొలగించకుంటే వచ్చే బుధవారం సంత జరగకుండా అడ్డుకుంటామని కొర్లపాటివారిపాలెం వాసులు హెచ్చరించారు. సమస్యను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కొత్తపేట ఆర్డీఓ ముక్కంటికి ఎమ్మెల్యే చిట్టిబాబు వివరించారు. దాంతో హడ్కోకాలనీలో చెత్త వేసే ప్రాంతాన్ని ఆర్డీవో పరిశీలించారు. డంపింగ్ యార్డు నిర్మాణానికి స్థలం అవసరమై ఉందన్నారు. అందుకు గాను పంచాయతీ అధికారుల నుండి లిఖిత పూర్వకంగా న్నతాధికారులకు నివేదించాల్సి ఉందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థల సేకరణ చేసి డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం చూపించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట తహసీల్దార్ టి. మంగతాయారు,స్థానికులు పాల్గొన్నారు.

# కన్నుల పండువుగాపెళ్ళిళ్ళ వెంకన్న కళ్యాణం





**అమలాపురం, మార్చి31,ప్రభాతవార్త :** అమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణం శుక్రవారం కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించారు.ఆలయంలో నూతనంగా నిర్మించిన కల్యాణ మండపంలో స్వామి,అమ్మవార్లను ఉత్సవమూర్తులుగా అలంకరించి కల్యాణ వేదిక పై తీసుకువచ్చిన అర్చకస్వాములు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.తదుపరి వేదపండితులు మంత్రోచ్చారణలతో మాంగల్యపూజ,మాంగల్య ధారణ,తలంబ్రాలు కార్యక్రమాలు వేడుకగా నిర్వహించారు.మారుమ్రోగుతున్న గోవింద నామాలు నడుమ వెంకటేశ్వరుని కల్యాణాన్ని బండిగుప్తాపు పాండురంగ వెంకట సుధారాణి దంపతుల చేతుల మీదుగా అర్చకులు సుదర్శన మురళీకృష్ణాచార్యులు, పెద్దింటి సత్యనారాయణాచార్యులు,పెద్దింటి వి.బిఎల్ఎన్ ఆచార్యులు బృందం కనుల వైభవంగా కల్యాణం జరిపించారు.కళ్యాణానికి విశేష సంఖ్యలో హాజరైన భక్తులు కల్యాణాన్ని కనులారా తిలకించి పులకించిపోయారు.గోవిందనామ సంకీర్తనలతో ఆలయ ప్రాంగణంలో కల్యాణ కార్యక్రమం తిలకించేందుకు భారీగా ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు తరలివచ్చారు.ఆలయ ప్రాంగణమంతా కిటకిట లాడడంతో భక్తులకోసం దేవస్థానం వారు ఏర్పాటు చేసిన ఎల్సీడీలో కల్యాణ కార్యక్రమాన్ని తిలకించారు.కల్యాణ తలంబ్రాలు, ముత్యాలు,ప్రసాద వితరణ కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పినిపే విశ్వరూప్ దంపతులు,ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.కాగా సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ చైర్ పర్సన్ దూడల విరీతదేవి,ఈ.ఓ సాయిబాబు, కమిటీ సభ్యులు, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసారు.పట్టణ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రెడ్డి నాగేంద్ర మణి,నాయకులు జక్కంపూడి కిరణ్,కుడుపూడి భాగ్యలక్ష్మి, చెల్లుబోయిన శ్రీనివాసరావు,వంటెద్దు వెంకన్నాయుడు, పరసా పరమేశ్వరావు,చిక్కాల గణేష్,ఆశెట్టి ఆదిబాబు, తిక్కిరెడ్డి వెంకటేష్,రుద్రరాజు నానిరాజు, మట్టపర్తి నాగేంద్ర,పట్టణ వైసీపీ యువజన అధ్యక్షులు దూడల ఫణి,ట్రస్ట్ బోర్డు సభ్యులు నడింపల్లి వర్మ, తదితరులు పాల్గొన్నారు.కాగా రాజేశ్వరి కళ్యాణ మండపం వైపున వేసిన టెంట్ పై టపాసు పడి అది దగ్ధమైంది.


# అభివృద్ధి పథంలో పి.గన్నవరం నియోజకవర్గం

## రూ.1,690 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు





**అంబాజీపేట, మార్చి 31, ప్రభాతవార్త :** అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో పి.గన్నవరం నియోజకవర్గం ముందంజలో ఉందని పి. గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ప్రభాతవార్తకు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమంలను రెండు కళ్ళుగా భావిస్తూ సంక్షేమ పాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో నియోజకవర్గానికి రూ.1,690 నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నానన్నారు. రూ.568 కోట్లతో 2.64 లక్షల మందికి నవరత్నాల పథకం అమలు, రూ.233 కోట్లతో గ్రామ సచివాలయ, ఆర్బీ, వెల్నెస్ కేంద్రం భవనాల నిర్మాణం, రూ.158 కోట్లతో 7922 మందికి ఇళ్ళ స్థలాల పట్టాలు, రూ.31 కోట్లతో 202 పాఠశాలల అభివృద్ధి, రూ.3 కోట్లతో పి.గన్నవరం సీహెచ్సీ అభివృద్ధి, రూ.2.96 కోట్లతో హాస్పిటల్స్ నాడు- నేడు ఫేజ్-1, రూ.11 కోట్లతో 17 కి.మీ.సీసీ రోడ్లు, 6.82 కి.మీ. సీసీ డ్రైన్లు, రూ.49.50 కోట్లతో ఊడిమూడిలంక బ్రిడ్జి మంజూరు, రూ.2.20 కోట్లతో పి.గన్నవరంలో అగ్నిమాపక కేంద్రం మంజూరు, రూ.275 కోట్లతో అయినవిల్లి మండలంలో 400/132 కె.వి. సబ్ స్టేషన్, రూ.1.80 కోట్లతో పాసర్లపూడిలంక సబ్ స్టేషన్, రూ.6.71 కోట్లతో 2099 మంది 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణీ, రూ.8.20 కోట్లతో గడపగడపకూ-మన ప్రభుత్వం నిధులు, రూ.98.50 కోట్లతో జలజీవన్ మిషన్ పథరంలో ఇంటింటికీ త్రాగునీరు, రూ.46.46 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ అప్పనపల్లి ఎల్-1 స్కీమ్, మోడరైజేషన్ ఆప్ మొండెపులంక, రూ.17.20 కోట్లతో ముక్తేశ్వరం తొరగపాయ వంతెన మంజూరు, రూ.50 కోట్లతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ మంజూరు, రూ.126.75 కోట్లతో 80.47 కి.మీ.ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణం (పనులు జరుగుచున్నవి), గంటి పెదపూడి- చాకలిపాలె రోడ్లు వెడల్పు, నిర్మాణం, అప్పనపల్లి కాజ్వే, పాసర్లపూడి-అప్పనపల్లి రోడ్డు నిర్మాణం, చాకలిపాలెం-వాడ్రేవుపల్లి వై జంక్షన్ వరకు రోడ్డు వెడల్పు, నిర్మాణం, వాకలగరువు-అంబాజీపుట వరకు రోడ్డు వెడల్పు, నిర్మాణం, నరేంద్రపురం-బెల్లంపూడి రోడ్డు వెడల్పు, నిర్మాణం, ముక్కామల-సిరిపల్లి, సిరిపల్లి-మాగం రోడ్డు వెడల్పు, నిర్మాణం, ముక్కామల-మడుపల్లి రోడ్డు వెడల్పు, నిర్మాణం, మానేపల్లి- పెదపట్నం రోడ్డు వెడల్పు, నిర్మాణం, అంబాజీపేట-పి. గన్నవరం రోడ్డు వెడల్పు, నిర్మాణం, పోతవరం-ఆర్.ఏనుగుపల్లి రహదారి నిర్మాణం చేపట్టినట్లు ఎమ్మెల్యే చిట్టిబాబు తెలిపారు. ప్రతీ గడపకు 'నవరత్నాలు' ద్వారా కుల, మత, పార్టీల బేధం లేకుండా అందరికీ సంక్షేమం అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి నాయకత్వంలో పని ఎంతో గర్వపడుతున్నానని రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసేందుకు నియోజకవర్గ ప్రజలు సహకరించాలని కోరారు. గడపగడపకు- మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నియోజకవర్గంలో దాదాపు పూర్తి చేశామని, నియోజకవర్గ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే చిట్టిబాబు తెలిపారు.



**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps



# విజయదశమికి ఆయుధ పూజ

గాడ్ ఆఫ్ మాసెస్ నటసింహ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి క్రేజీమాస్ యాక్షన్ ఎంటర్ టైనర్ ఎన్‌బికె 108.. తగినంత ఫ్యామిలీ ఎలిమెంట్స్‌తో రూపొందుతోంది.. డెడ్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహుగారపాటి, హరీష్ పెద్ది భారీఎత్తున నిర్మిస్తున్నారు.. ఉగాది సందర్భంగా మేకర్స్ విడుదల చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా దసరాకి ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నా మని ప్రకటించారు.. విజయదశమికి ఆయుధ పూజ అని అనౌన్స్ చేశారు..అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో బాలకృష్ణ చాలా ఇంటెన్స్ లుక్‌లోకన్పిస్తున్నారు.. పోస్టర్‌లో కాళీమాత విగ్రహం కూడ ఉంది.. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీలీల కీలకపాత్రలో కన్పించనుంది.. ఈచిత్రంలో ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.. ఎన్‌బికె 108 కి థమన్ సంగీతం అందిస్తున్నారు.

# శ్రీరామ నవమి వైభవాన్ని చాటిన 'ఆదిపురుష్' పోస్టర్

ఇండియన్ టాప్ స్టార్ ప్రభాస్, కృతిసనన్ జంటగా నటించిన సినిమా ఆదిపురుష్,.. ఓమ్‌రౌత్ దర్శకత్వంలోరామాయణ ఇతిహాస నేపథ్యంలో రూపొందిన ఈచిత్రంలో సైఫ్ ఆలీఖాన్ రావణుడు పాత్రలో, హనుమంతుడి పాత్రలో సన్నీసింగ్ నటిస్తున్నారు. శ్రీరామ నవమి సందర్భంగా ఈచిత్రం నుంచి కొత్త పోస్టర్ విడుదల చేశారు.. ఈ పోస్టర్‌లోరాముడిగా ప్రభాస్, జానకిగా కృతిసనన్, శేష్‌గా సన్నీసింగ్, భజరంజ్‌గా దేవదత్తా నాగే వారికి నమస్కరిస్తున్నట్టు ఉంది.. శ్రీరామ ధర్మాని మరోసారి చాటిచెప్పేలా ఈచిత్రాన్ని రూపొందించారు.. అందుకు తగ్గట్టుగానే శ్రీరాముడి



నైజాలైన ధర్మం, ధైర్యం, త్యాగం వంటి అంశాలు పోస్టర్‌లో కన్పించాయి.. శ్రీరామ నవమి అంటే శ్రీరాముని జన్మదినం, వివాహ మహోత్సవం.. ఆయన మంచితనానికిన ప్రారంభంగా ఆ రోజును జరుపుకుంటున్నారు.. అందుకే అధర్మాన్ని ఓడించి, ధర్మస్థాపన చేసిన రాముడిగా ప్రభాస్ లుక్‌ను డిజైన్ చేశారు. ఇకరీసెంట్‌గా వైష్ణోదేవి ఆలయంలో ఆశీస్సులు అందుకుని మూవీ ప్రమోషన్స్‌ను ఈ శ్రీరామనవమి నుంచి ప్రారంభిస్తున్నామని తెలిపారు. అందుకు తగ్గట్టుగానే ఈ పోస్టర్‌తో అభిమానుల్లో ఆనందాన్ని నింపారు. త్వలరో మరింత అగ్రెసివ్‌గా ప్రమోషన్స్ స్టార్ట్ కాబోతున్నాయి.. ఓం రౌత్ దర్శకత్వం వహించిన ఆదిపురుష్ చిత్రాన్ని మూవీ క్రియేషన్స్‌కు చెంది వంవీ, ప్రమోద్‌లతో కలిసి టిసిరీస్ భూషణ్ కుమార్ , క్రిషన్ కుమార్, ఓంరౌత్, ప్రసాద్ సుతార్, రెట్రో ఫైల్స్ రాజేష్ నాయర్ నిర్మించారు. అద్భుతమైన విజువల్ ఎఫెక్ట్స్‌తో రూపొందిన ఆదిపురుష్ ఏడాది జూన్ 16న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# అతీంద్రియ శక్తుల నేపథ్యంలో



అతీంద్రియ శక్తుల నేపథ్యంలో ది పోప్స్ ఎక్సార్సిస్ట్ చిత్రం రూపొందింది.. ఈ చిత్రానికి జూలి యస్ అవేర్ దర్శకత్వం వహించారు. అమెరికన్ అతీంద్రియ భయానక చిత్రం ఇది.. పోప్ యొక్క భూతవైద్యుడు ఫాదర్ గాబ్రియెల్ అమోర్త్‌గా రస్సెల్ క్రోవ్ నటించారు. ఈచిత్రంలో డేనియర్ జోనట్టో , అలెక్స్ ఎస్సో , ఫ్రాంకో నీరో కూడ నటించారు. సోని పిక్చర్స్ ద్వారా ఇంగ్లీషు, తమిళ, తెలుగు, హిందీ భాషల్లో ఏప్రిల్ 7న రాబోతోంది.. కథగా చెప్పాలంటే తండ్రి గాబ్రియేల్ ఒక యువకుడిని భయంకరమైన పరిశోధనను ట్రైనింగ్ ఇస్తాడు.. అపుడు వాటికన్ శతాబ్దాల నాటి కుట్రను వెతికి తీస్తాడు.. ఆ క్రమంలో ఒక ప్రొఫెషనల్ ఇన్వెస్టిగేటర్ దెయ్యంపట్టిన ఒకరిని బయటకు పంపటానికి ప్రయత్నిసాడు.. అపుడు అస్థిరమైన దెయ్యాల నివాసం, శతాబ్దాల నాటి రహస్యం వెనుక చాలా పెద్దకుట్ర వెలుగులోకి వస్తుంది.. వాటికన్ నుంచి హెచ్చరికలు ఉన్నప్పటికీ కథనం సాగుతున్న కొద్దీ, మరిన్ని ఆశ్చర్యకరమైనవిగా అన్పిస్తాయి.. వాటికన్‌లో జరిగిన ఓ సంఘటన ఆధారంగా సినిమా తెరకెక్కింది..

# 'శాకుంతలం' నుంచి మల్లికా మల్లికా సాంగ్



సమంత టైటిల్ పాత్రలో నటించిన సినిమా శాకుంతలం.. దిల్ రాజు సమర్పిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై రూపొందుతోంది.. గుణటీమ్ వర్క్స్ నిర్మించింది.. ఏప్రిల్ 14న ఈచిత్రం విడుదల కానుంది.. నీలిమ గుణ నిర్మాత. గుణశేఖర్ రచించి దర్శకత్వం వహించారు.. తాజాగా ఈచిత్రం నుంచి మల్లికా మల్లికా వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. ఈసందర భంగా సమంత మాట్లాడారు.. శాకుంతలం చూశాను. అత్యంత అద్భుతంగా అన్పించింది. ఆ క్షణం నుంచి వీడియో సాంగ్స్ విడుదల చేసేద్దామా అన్నంత ఆతృతగా ఉంది.. ఈ విషయాన్ని గుణశేఖర్‌గారితో పంచుకున్నాను. సినిమాలో నాకు అత్యంత ఇష్టమైన పాట మల్లికా మల్లికా... ఇపుడువీడియోలో చూడటం చాలా ఆనందంగాఉందన్నారు.. చైతన్య ప్రసాద్ సాహిత్యం అందించారు. మణిశర్మ సంగీతం అందించారు. గుణశేఖర్ మాట్లాడుతూ, ఈ పాటకుయూనిట్‌లోనూస్పెషల్ అభిమానులున్నారని అన్నారు. సమంతగారికి ఈ పాట ఇష్టమని ఆమె ఇటీవల ఇంటర్వ్యూల్లో చెప్పారని అన్నారు. రికార్డింగ్ సమయంతో ఎంతగా ఆస్వాదించామో, ఈ పాటను తెరమీద చూస్తున్నపుడు అంతే సంతోషం కల్గిందన్నారు. నిర్మాత నీలిమ గుణ మాట్లాడుతూ, యూత్‌కి బాగా నచ్చే పాట అనానరు.. రమ్య బెహర అద్భుతంగా ఆలపించారని అన్నారు.. విన్న ప్రతిఒక్కరూ బాగుందన్నారు. ఇపుడువీడియో సాంగ్‌కు మంచి స్పందన వస్తోందన్నారు.. సినిమాలో ఈ పాట ఇంకా గొప్పగా ఉంటుందన్నారు. ఏప్రిల్ 14న విడుదల కానుందని తెలిపారు.

# 'ఊరు పేరు భైరవకోన'

సందీప్ కిషన్, దర్శకుడు విఐ ఆనంద్ రెండోసారి మరో ఆసక్తికరమైన ప్రాజెక్టు ఊరు పేరు భైరవకోన.. కోసం జతకట్టారు. ఫాంటసీ అడ్వంచర్‌గా రూపొందుతున్న ఈచిత్రానిన హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఏకెఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర



సమర్పిస్తున్నారు.. బాలాజీ గుత్తా ఈచిత్రానికి సహనిర్మాత.. సందీప్ పుట్టినరోజు సంరద్భంగా విడుదల చేసిన ఫస్ట్‌లుక్‌కుమంచి స ్పందన వచ్చింది..తాజాగా మేకర్స్ మొదటిసింగిల్ నిజమే నే చెబుతున్నా.. ను విడుదలచేశారు. సందీప్ కిషన్, వర్ష బొల్లమ్మపై ఈపాటనుచిత్రీకరించారు. హీరో, హీరోయిన్లు చాలా అందంగా కన్పించారు. కాగా కావ్య థపర్ మరో హీరోయిన్‌గా నటిస్తోంది..

# వెంకటేష్ ల్యాండ్ మార్క్ 75వ చిత్రం



విక్టరీ వెంకటేష్, ల్యాండ్ మార్క్ 75వ చిత్రం సైంధవ్.. టాలెంటెడ్ దర్శకుడు శైలేష్ కొలను దర్శకత్వంలో నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది.. ఈ షూట్‌లోవెంకటేష్, ఇతర తారా గణం పాల్గొన్నారు.. ఈసినిమా నిర్మాణ దశలో ఉన్నప్పటికీ, నిర్మాతలు సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేశారు.. సైంధవ్ డిసెంబర్ 22న ప్రపంచ వ్యాప్తం గా గ్రాండ్ రిలీజ్ కానుంది.. డిసెంబర్ 25న క్రిస్మస్ మొదటి సోమవారం సెలవుదినం కాబట్టి, సినిమా లాంగ్ వీకెండ్నఇ ఎంజాయ్ చేయనుంది.. అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో వెంకటేష్ చేతిలో మెషీన్ గన్ పట్టుకుని కంటైనర్ పైన కూర్చోవటం కన్పిస్తుంది.. కంటైనర్‌లో కొన్ని పేలు డు పదార్థాలను గమనించ వచ్చు.. పోస్టర్‌లో వెంకటేష సీరియస్‌గా కన్పిస్తున్నారు. మేకర్స్ ఇదివరమే విడుదల చేసిన టైటిల్ పోస్టర్, గ్లింప్స్‌లో వెంకటేష్ ఇంటెన్స్ అవతారంలో కన్పించారు. సైంధవ్ భారీ బడ్జెట్‌తో రూపొందు తోంది.. వెంకటేష్ కెరీర్‌లో ఇది ఖరీదైన మూవీ.. బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీ ఈచిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. పలువురు ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు.. సంతోష్ నారాయణ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రాన్ని అన్ని దక్షిణాది భాషలు, హిందీలో కూడ విడుదల కానుంది.

# 'అన్నీ మంచి శకునములే'



ఫీల్‌గుడ్ ఎమోషన్స్‌తో కూడిన ఫ్యామిలీ ఎంటర్‌టైనరన్లు అన్నివర్గాల ప్రేక్షకులకు, ముఖ్యంగా కుటుంబ సభ్యులతో కలిసి సినిమా చూడాలనుకునేవారికి ప్రైమ్ ఛాయిస్.. ఈ వేసవిలో పూర్తి వినోదాన్ని అందించటానికి సంతోష్ శోభన్, మాళవిక నాయర్ నటిస్తున్న అన్నీ మంచి శకునములే.. థియేటర్లలోకి వస్తోంది.. ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్ చాలా ఆకర్షణీయంగా ఉంది.. టీజర్, టైటిల్ సాంగ్ సినిమాపై ఆసక్తిని రేకెత్తించాయి.. శ్రీరామ నవమి సందర్భంగా మేకర్స్ రెండోసింగిల్ సీతా కళ్యాణం పాటను విడుల చేశారు.. శ్రీరామ నవమి వేడుకకు తగిన పాట సీతా కళ్యాణ వైభోగమే. పాటంతా ఒక పండగలా ఉంది.. ఈసీజన్‌లోపెళ్లి పాటగా అలరించబోతుంది.. విజువల్స్ వివాహ వేడుకలను అద్భుతంగా చూపించాయి.. మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నారు.. రాజేంద్రప్రసాద , రావు రమేష్, నరేష్, గౌతమి,షావుకారు జానకి, వాసుకి తదితరులు నటిసు న్నారు. మిత్ర విందా మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ నిర్మించారు.. దివ్య విజయ్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ ఏడాది మే 18న వేసవి కానుకగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# వెండి'తెర' పెద్దయ్య చిత్తూరు నాగయ్య

తెలుగు సినిమా తొలితరం సీనియర్ నటుడు నాగయ్యజీవితం సందేశాత్మకమని ఎపి హైకోర్టు పూర్వన్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ అన్నారు. శుక్రవారం వనస్థలిపురం హిల్‌కాలనీలో ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో సీనియర్‌నటుడు చిత్తూరు నాగయ్య 119వ జయంతిని ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జస్టిస్‌చంద్రకుమార్ నాగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. అనంతరం ఆయన మాట్లాడారు. నటుడిగా,




గాయకుడిగా, సంగీత దర్శకుడిగా నిర్మాత, దర్శకుడుగా బహుముఖ ప్రతిభాశాలి అన్నారు. ఒక త్యాగయ్యగా, పోతనగా, భక్తరామదాసుగా ఆయాపాత్రల్లో పరకాయప్రవేశం చేశారన్నారు. కార్యక్రమంలో ప్రముఖ సినీ కవి, దర్శకుడు డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ, సెన్సార్ బోర్డు సభ్యుడు సిరిపురం అప్పారావు, తె.వి కీర్తి పురస్కార గ్రహీత ఆకృతి సుధాకర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో రెడీ టూ సర్వ్ ప్రతినిధి శంకర్, మదర్‌థెరిసా స్వచ్ఛంద సంస్థ చైర్మన్ చేపూరి శంకర్ పాల్గొన్నారు.




# థియేటర్లలో రఫ్ఫాడించేస్తుంది:



టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో యంగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా తెరకెక్కిన మాస్ ఎంటర్‌టైనర్ మీటర్.. నూతన దర్శకుడు రమేష్‌కదూరి దర్శకత్వం వహిస్తున్నారు ఈచిత్రాన్ని క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మిస్తోంది.. నవీన్ యెర్నేని, రవి శంకర్ యలమంచిలి సమర్పణలో చిరంజీవి. హేమలత పెదమల్లు నిర్మిస్తున్నారు. ఆతుల్య రవి హీరోయిన్‌గా నటిస్తోంది.. సమ్మర్ స్పె షల్‌గా ఏప్రిల్ 7న సినిమా గ్రాండ్‌గా విడు దల కానున్న నేపథ్యంలో దర్శకుడురమేష్ కదూరి ఈచిత్రం విశేషాలను తెలిపారు.ఆయన మాటల్లోనే..రచయిత శ్రీకాంత్ విస్సా మైత్రీ మూవీ మేకర్స్‌కి రిఫర్ చేశారు.తర్వాత బాబీగారు, గోపీచంద్ మలినేనిగారి ప్రోత్సా హంతో ఈజీ అయ్యింది. కరోనా లాక్ డౌన్ తర్వాత ప్రాజెక్టు ఓకే అయ్యింది.మీటర్ అంటే కొలత.. ఇందులో హీరోయిజానికి సంబం దించిన ఒక కొలత. ఎమోషన్, ప్రేమకు సం బంధించిన ఒక కొలత.. కిరణ్ అబ్బవరంకు ఇది డిఫరెంట్‌గా ఉంటుంది. ఇందులో తన పాత్ర ఒక డిఫరెంట్ పోలీసు ఆఫీసర్‌గా ఉంటుంది..

# నా కల నెరవేరింది..

**రవితేజ మోస్ట్ ఎవైటెడ్ క్రైమ్ యాక్షన్ మూవీ రావణాసుర.. సుధీర్‌వర్మ దర్శకత్వం వహించిన ఈచిత్రాన్ని అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టీ టీమ్ వర్క్స్‌పై అభిషేక్ నామా, రవితేజ గ్రాండ్‌గా నిర్మించారు.. హర్షవర్ధన్ రామేశ్వర్, భీమ్స్ సిసిరోలియో ద్వయం సంగీతం అందించారు. ఏప్రిల్ 7న సమ్మర్ స్పెషల్ ఈచిత్రం రాబోతోంది.. ఈనేపథ్యంలో సంగీత దర్శకుడు హర్షవర్ధన్ రామేశ్వర్ మీడియాతో మాట్లాడారు.**



**ఈచిత్రం జర్నీ ఎలా సాగింది?**

అభిషేక్ గారి ప్రొడక్షన్‌లో డెవిల్ సినిమా చేస్తున్నాను. అభిషేక్ గారు ఒక రోజు కాల్ చేసి రావణాసుర టైటిల్ ఎలా ఉందని అడిగారు. చాలా వపర్‌ఫుల్ టైటిల్ అని చెప్పాను.. దీనికి థీమ్ సాంగ్ కావాలని కొన్ని వివరాలు చెప్పారు. ఒక ట్యూన్ చేసి పంపాను.. కొన్ని రోజుల తర్వాత ఒక రోజుస్టూడియోకి అభిషేక్‌గారు, సుధీర్‌వర్మగారు వచ్చారు. రావణా సురకి నువ్వే మ్యూజిక్ చేస్తున్నావని అన్నారు. నాకు చాలా సర్‌ప్రైజింగ్ అన్పించింది.. వెంటనే మరో సర్‌ప్రైజ్ ఇచ్చారు.. ఇందులో రవితేజగారు హీరో అని చెప్పారు.. నా మైండ్ బ్లాంక్ అయ్యింది.. రవితేజగారికి పెద్దఫ్యాన్‌ని. ఆయన సినిమాకు పనిచేయటం డ్రీమ్ కం ట్రూ మూమెంట్

**ఈచిత్రానికి ఇద్దరు సంగీతదర్శకులు పనిచేశారు కదా.. వర్క్‌ని ఎలా డివైడ్ చేసుకున్నారు?**

నేను రావణాసురలో నాలుగు పాటలుతో పాటు నేపథ్య సంగీతం చేశాను. భీమ్స్ గారు ఒక ఐటెం సాంగ్ ఏశారు.

**రావణాసురకి స్పెషల్ మ్యూజిక్ వర్క్ ఉందా?**

రావణాసుర సినిమా మొత్తం స్పెషల్‌గా ఉంటుంది.. సుధీర్ వర్మగా డిఫరెంట్‌గా ఆలోచిస్తారు. సౌండింగ్ కొత్తగా ఉండాలని ఎదురుచూస్తున్నారు.. రావణాసురకి వర్క్‌చేయటం ఛాలెంజింగ్‌గా అన్పించింది. సాంగ్స్, నేపథ్య సంగీతం చాలా కొత్తగా చేయటం జరిగింది.. ప్రేక్షకులు కచ్చితంగా ఇష్టపడతారు.

**రవితేజతోపనిచేయటం ఎలా అన్పించింది?**

రవితేజగారితో పనిచేయటం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్ . ఆయన ఇచ్చే సలహాలు సూచనలు చాలా ఇన్నోవేటివ్‌గా ఉంటాయి.. వెయ్యినొక్క జిల్లా వరకు రీమిక్స్ చేసినపుడు ఒక చోట స్ట్రింగ్ వాయిద్యం వాడాను.. రవితేజగారు అక్కడ విజిల్ సౌండ్ వాడితే బావుంటుందని చెప్పారు. నిజంగా అది చాలా బాగా వర్కవుట్ అయ్యింది..

**కొత్తగాచేస్తున్న సినిమాలు?**

కళ్యాణ్‌రామ్‌గారి డెవిల్, సందీప్‌గారి యానిమల్ సినిమాలకు పనిచేస్తున్నా.

# ఎందరికో ఉపాధి కల్పిస్తూ..



**'నీకేమైనా పిచ్చా బంగారం లాంటి ఉద్యోగం వదిలి ఊరికొస్తానంటున్నావ్' సుష్మ నిర్ణయం విన్నాక ప్రతి ఒక్కరూ అన్న మాట ఇదే. వేల మైళ్ల దూరంలో లక్షల జీతం కోసం పని చేయడం కంటే.. ఉన్న ఊళ్లో ఆర్థిక భరోసా సాధించడమే ముఖ్యమనుకున్నారామె. ఉద్యోగాన్ని వదిలి వచ్చిన ఆవిడ ఇప్పుడు కోటి రూపాయల టర్నోవర్‌ని సాధించారు. మరెందరికో ఉపాధినీ కల్పిస్తున్నారు. ఆ స్ఫూర్తి ప్రయాణం తెలుసుకుందాం.**

కర్ణాటకలోని సూరత్‌కల్ ఎన్ఐటిలో ఎంటెక్ చేసి కొన్నాళ్లు ఉద్యోగం చేశా. పెళ్లయ్యాక మా ఇద్దరికీ మలేషియాలో పనిచేసే అవకాశం వచ్చింది. విదేశంలో ఉద్యోగం కాబట్టి అక్కడ కొన్నాళ్లు పనిచేస్తే కొంత డబ్బు వెనకేసుకోవచ్చు. ఆ మొత్తంతో వ్యాపారం చేయాలన్నది నా ఆలోచన. అందుకు తగ్గట్టే.. 2017లో మలేషియాలో క్రూడాయిల్, పామాయిల్ ధరలు పడిపోవడంతో ఆ దేశంలో ఆర్థిక మాంద్యం ఏర్పడింది. ఉద్యోగాలు పోతాయనే భయం.. మమ్మల్ని ఆలోచనల్లో పడేసింది. ఇప్పుడైనా రిస్క్ తీసుకోకపోతే ఇక ఎప్పటికీ ముందుకు వెళ్లలేమన్నది నా ఆలోచన. అందుకే, నేనే ఉద్యోగం మానేసి మా సొంతూరు కడప జిల్లా వేంపల్లె వచ్చేశా.

ఎన్నో చేయాలనుకున్నా.. ఊరికైతే తిరిగి వచ్చా కానీ.. ఏం చేయానల్నదానిపై స్పష్టత లేదు. మొదట సేంద్రియ వ్యవసాయం చేసి ఆర్గానిక్ ఉత్పత్తులు పండించాలనుకున్నా. తర్వాత సిబిఎస్ఇ సిలబస్‌తో ఓ పాఠశాల నిర్వహించాలనుకున్నా. ఇలా చాలా ఐడియాలు ప్రారంభ దశలోనే ఆగిపోయాయి. కొత్త ఆలోచనల కోసం ప్రతిదీ నిశితంగా గమనించే తత్వం. ఫ్యాషన్ పోకడలపైనా కాస్త పట్టుంది. అందరూ డిజైనర్ దుస్తులపై పెంచుకుంటోన్న మక్కువ. నన్ను బొటిక్ ఏర్పాటు దిశగా అడుగులు వేసేలా చేసింది. ఎప్పుడో నేర్చుకున్న మగ్గం వర్క్, పిల్లలకు అప్పుడప్పుడూ గౌన్లు కుట్టడం మాత్రమే నాకు తెలుసు. ఆ అవగాహన సరిపోదనుకున్నా. అందుకే వినియోగదారుల అవసరాలనూ, మారిన టెక్నాలజీ వంటి విషయాల్లోనూ అవగాహన తెచ్చుకున్నా. చివరికి 2017లో ఒక దర్జీ సాయంతో బొటిక్‌ని ఏర్పాటు చేశా. ఇదంతా చూసి బందుమిత్రులు ఉద్యోగం మానేసి ఈ పిచ్చి పనులేంటి అన్నారు. విదేశాల్లో ఉద్యోగం, లక్షల జీతం వదిలేసి ఈ పల్లెటూళ్లో టైలర్ దుకాణం పెట్టుకున్నావా అంటూ హేళన చేశారు. అడుగు వేయకుండానే ఈ మాటలకు భయపడి వెనకడుగు వేస్తే.. సాధించ లేనేమో అన్న భయంతో అవేవీ చెవికెక్కించుకోలేదు.



స్థానిక మహిళల కోసం.. బొటిక్ ప్రారంభించిన కొద్ది రోజులకే గిరాకీ పెరిగింది. వ్యాపారమున్నాక లాభనష్టాలు ఉండనే ఉంటాయి. పైగా ఈ వ్యాపారంలో పోటీ ఎక్కువ. నేను బొటిక్ ప్రారంభించినప్పుడు పోటీగా మరొకరు వ్యాపారం మొదలుపెట్టారు. నా దగ్గర పనివాళ్లను వారి వైపు తిప్పుకొన్నారు. అప్పుడు ఒకేసారి ఆరుగురు మానేయడంతో కొంత ఇబ్బంది ఎదుర్కొన్నా. ఊహించని పరిణామంతో కొంత కంగారు పడానా.. ధైర్యం తెచ్చుకుని నిలబడ్డా. స్థానిక దర్జీలను ఉపయోగించుకుందామంటే వారి నైపుణ్యం చాలలేదు. దాంతో ఓ స్నేహితురాలి సాయంతో కుట్టుపనిలో నిష్ణాతులైన బెంగాల్ టైలర్‌ను వేంపల్లెకు రప్పించా. దీంతో పనిలో వైవిద్యం పెరిగి.. మంచి ప్రచారమై వచ్చింది. అతని సాయంతో మరో పది మందినీ పిలిపించా. ఇక, ఎన్నాళ్లని ఎక్కడి నుంచో టైలర్లు వస్తారు. వాళ్లూ మానేస్తే అన్న ఆలోచన వచ్చి తర్వాత నుంచి స్థానిక మహిళలకే శిక్షణ ఇప్పించి.. ఉపయోగించుకుంటున్నా. దీనివల్ల వారంతా ఇరవై ఐదు నుంచి నలభైవేల రూపాయల జీతాన్ని అందుకుంటూ ఉపాధి పొందుతున్నారు. ప్రస్తుతం మా సుమంగళి బొటిక్‌లో 25 మంది టైలర్లు పనిచేస్తున్నారు. వేంపల్లెతో పాటూ దేశవ్యాప్తంగానూ, నెదర్లాండ్, అమెరికా, ఆస్ట్రేలియా వంటి వివిధ దేశాల్లోనూ మా సంస్థకు వినియోగదారులున్నారు. సంస్థ టర్నోవర్ కోటి రూపాయలకు చేరుకుంది. ఆడపిల్ల ఏం పని ఇస్తుంది. నాలుగు రోజులు పోతే చేయడానికి తనకే ఏ పనీ ఉండదనే వారు. మా బొటిక్ వద్దకు వినియోగదారులను రానిచ్చే వారు కాదు. వాటన్నింటినీ తట్టుకుంటూ ఒక్కో అడుగు జాగ్రత్తగా వేసుకుంటూ ముందుకు వెళ్లా. నలుగురికి ఉపాధినిస్తూ.. నేను స్వతంత్రంగా పని చేసుకోవడం ఎంతో సంతృప్తిగా ఉంది. ❑

# ఎండల్లో శిశువుల భద్రమిలా..



**ఎండలు తెచ్చే తంటాలు అన్నీ ఇన్నీ కావు. చిరాకు, చెమట, చర్మ సంబంధిత సమస్యలు ఉఫ్.. ఒకటా రెండా చెబుతుంటే ఓ పెద్ద జాబి తానే తయారవుతుంది. మరి మనమే అపసోపాలు పడితే చిన్నారుల పరిస్థితేంటి అంటారా? వారికి ఉపశమనం అందించే సూచనలివిగో...**

**పలుచటి దుస్తులే మేలు...** దుస్తులకు ఎన్ని లేయర్స్ ఉంటే శిశువులు అంత బొద్దుగా, అందంగా కనిపిస్తారని భావించేవారు పెరిగారు. ఇలా ఫ్యాషన్‌లకి పెద్ద పీట వేసే ఈ తరం తల్లులకు ఈ కాలంలో కాస్త పగ్గాలు అవసరం. ఎండలు పెరుగుతున్నప్పుడు గాలి బాగా తగిలే, పలుచటి దుస్తులను మాత్రమే వేయాలి. అప్పుడే వారు ఉక్కిరిబిక్కిరి కాకుండా ఉంటారు.

**డైపర్స్ తగ్గించండి...** సౌకర్యమని చెబుతూ.. రోజంతా పిల్లలకు డైపర్లు వేసి ఉంచేయొద్దు. వీటిని ప్లాస్టిక్‌తో తయారుచేయడం వల్ల గాలి తగలక ఇన్‌ఫెక్షన్లు పొక్కులు వచ్చే ప్రమాదం ఉంది. బదులుగా కాటన్ లంగోటీలను వాడితే సరి. వీటిని కూడా ఎప్పటికప్పుడు మార్చడమూ ముఖ్యమే.

**ద్రవ పదార్థాలు ఇవ్వాలి. ..** పెదలు ఎండిపోయే సమస్యలు మనకే కాదు. పిల్లల్లోనూ ఎక్కువే నీళ్లతో పాటూ కొబ్బరి, బార్లీ వంటి వాటిని దరచూ ఇవ్వండి ఇవి డీ హైడ్రేషన్‌ని దరి చేరనివ్వవు.

**అతి వద్దు...** ఎండలు ముండి పోతున్నాయని పసివాళ్లని రోజంతా ఎసి గదుల్లో ఉంచుతున్నారా? అలా తరచూ చేస్తే.. వాతావరణంలో హెచ్చు తగ్గులు వారికి మరిన్ని సమస్యలు తెచ్చిపెడతాయన్న సంగతి మరవొద్దు.

**రెండు సార్లు స్నానం...** అమ్మో బుజ్జాయిలకు స్నానం చేయించడమంటే పెద్ద పని, అలాగని వదిలేయకండి. ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా నీళ్లు పోయండి. కుదరని రోజు తడి వస్త్రంతో అయినా తుడవండి. అప్పుడే వేసవి చికాకులకు దూరంగా ఉంటారు. ❑

## ఆరోగ్య భాగ్యం

# ఆస్థా-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**రకాలు :** కారణాన్ని బట్టి రెండు రకాలు

**ఎ. ఎలర్జిక్ ఆస్త్మా :** దీన్నే బాహ్య రకం ఆస్త్మా అంటారు. ఇది సర్వసాధారణమైనవి. 70-80% మందిలో 3 దశల వారిగా వస్తుంది. 0-4 సంవత్సరాలు, 5-11 సం. 12-27 సంవత్సరాలు మధ్య వచ్చి యుక్త వయస్సులో తగ్గుతుంది. పెద్దయిన తర్వాత తిరిగి వచ్చే అవకాశముంది. పెద్దవారిలో వచ్చే ఆస్త్మాని అడల్ట్‌హ్యాడ్ ఆస్త్మా అంటారు. ఇన్ఫెక్షన్స్, ఎలర్జీన్ ముక్కు, చర్మం ఊపిరితిత్తుల్లో ఉంటుంది. కొన్ని ప్రత్యేక సీజన్స్‌లో వచ్చే ఆస్త్మా ఎటాక్స్‌నే సీజనల్ ఆస్త్మా అంటారు. వంశపారంపర్యంగా, జెనిటిక్‌గా వచ్చే ఆస్త్మానే హెరిడిటరీ ఆస్త్మా అంటారు.

**నాన్ ఎలర్జిక్ ఆస్త్మా :** దీన్నే అంతర్గత ఆస్త్మా అంటారు. 36 సంవత్సరాలు పైబడ్డా తర్వాత వస్తుంది. ఎలర్జీలతో సంబంధం కల్గి ఉండదు. స్త్రీలలో ఎక్కువ స్థూలకాయులు, శ్వాసకోశ రోగుల్లో చికిత్స కష్టం. దీర్ఘకాలంగా ఏడాది పొడవుగా వ్యాధి లక్షణాలు కన్పిస్తాయి. కొందరిలో ఎక్సర్‌సైజ్ చేసేటప్పుడు, పొడి వాతావరణంలో ఆస్త్మా కన్పిస్తే ఎక్సర్‌సైజ్ వల్ల వచ్చే ఆస్త్మా అంటారు. వృత్తి పనివారిలో కన్పించే ఆస్త్మాని అక్యూపేషనల్ ఆస్త్మా, సిఒపిడి, గుండె జబ్బులతో వచ్చే ఆస్త్మానే పల్మోనరీ ఆస్త్మా అంటారు. పొగ, ఘాటైన వాసనలు, డిటర్జెంట్స్, సెంట్స్, రసాయనాల వల్ల శరీరానికి పడని ఇరిటెంట్స్ వల్ల వచ్చే ఆస్త్మాని ఇరిటెంట్ ఆస్త్మా అంటారు.

**ఆస్త్మా స్టేజ్ : స్టేజ్ 1:** లో వ్యాధి లక్షణాలు కొద్దిగా ఆగి ఆగి వారానికి రెండు సార్లు రావడం. **స్టేజ్ 2:** వ్యాధి లక్షణాలు కొద్దిగా కంటిన్యూగా ఉండడం. **స్టేజ్ 3:** వ్యాధి తీవ్రత కొంచెం తక్కువగా ఉండి ప్రతి రోజూ ఉండడం. **స్టేజ్ 4:** వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉండడం.


**వ్యాధి లక్షణాలు :** తరుచు దగ్గు రావడం, మెడ, ఛాతీ కండరాలు పట్టేసినట్లుండడం, ఛాతీలో అనీజీ, ఆయాసం, పిల్లికూతలు, గురక ఊపిరి తీస్తున్నప్పుడు ఉండడం, దద్దుర్లు, విరేచనాలు, వికారం, వాంతులు, కడుపులో అనీజీ, కడుపునొప్పి, పెదవులు, నాలుక, గొంతు వాపు దురదలు, ముక్కు, కండ్లు దురద లు, నీళ్ల కారడం, పిల్లలు పాలు త్రాగడానికి, తిన దానికి ఇబ్బంది. కంటి చుట్టూ నల్లని వలయాలు, కఫం పడడం, లోబిపి, కన్ ఫ్యూజన్, ఊపిరాడక పోవడం, పల్స్, హార్ట్‌రేటులో తేడా ఉంటుంది.

**రిస్క్ ఫ్యాక్టరీ :** స్మోకర్స్, పొల్యూషన్, పేదరికం, స్థూలకాయంలు, న్యూమోనియా, జలుబు, సైనసైటిస్, గ్యాస్ట్రిక్ రోగులు, నాసల్ ఎలర్జీస్, నెలలు నిండకుండా, బరువు తక్కువగా పుట్టిన పిల్లలు, రసాయనాలు, మందులు.

**కాంప్లికేషన్స్ :** సిస్టిక్ ఫైబ్రోసిస్, సిఒపిడి, నిస్సత్తువ, లంగ్ ఫంక్షన్స్ తగ్గిపోవడం, సయోనోసిస్, డిప్రెషన్ ఎదుగుదల లోపం, చదువులో, ఆటపాటల్లో, పనిలో వెనుకబడి ఉండడం, అలసట, ఆందోళన అధిక శ్రమ వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**నిర్థారణ :** రక్త పరీక్షలు, ఎలర్జీటెస్ట్స్, ఎక్స్ రే, స్పైరోమెట్రీ, పల్మోనరీ ఫంక్షన్స్ టెస్ట్స్, ఫిజికల్ ఎగ్జామినేషన్ స్కానింగ్ ద్వారా వ్యాధిని గుర్తించవచ్చు.

**జాగ్రత్తలు-చికిత్స :** బ్రాంకో డైలేటర్స్, ఇన్‌హేలర్స్, నుబ్యులైజర్, నాన్ ఇన్‌ఫ్ల మేటరీ స్టీరాయిడ్స్, ఆంటి హిస్టమిన్స్, హ్యూమిడిఫైయిర్స్ వ్యాధి తీవ్రతను బట్టి వాడాలి. ఇల్లు, పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత అవసరం. దుమ్ము, ధూళి, చల్లని వస్తువులకి దూరంగా ఉండాలి. బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్‌లు, ధ్యానం, యోగ చేయాలి. తేలికపాటి వ్యాయామాల వల్ల రక్త ప్రసరణ పెరిగి, కేలరీలు వినియోగం బరువు తగ్గడం, వ్యాధి తీవ్రత తగ్గుతుంది. దానిమ్మ, ఆపిల్, బొప్పాయి, ఉసిరి, ఫైనాపిల్, కమల, నారింజ, కాప్సికం, బీన్స్, అల్లరి, టయోటాలు, సూప్స్ ఆహారంలో వాడాలి. హోమియోలో బ్లాటా, ఎరీలియా, ఆంటిమ్ టార్ట్, ఎలాంథియన్, పల్స్, ఇపికాక్ మందుల్ని వాడాల్సి ఉంటుంది. ❑



# అదిరే అసిమెట్రిక్ అందాలు !



సింపుల్‌గా ఉంటూనే స్టైలిష్ లుక్‌లో అదరగొట్టేయాలనుకునే నేటితరం యువత మనసు దోచేస్తున్నాయి. అసిమెట్రికల్ డిజైనర్ దుస్తులు. టీషర్ట్‌ల నుంచి లెహంగాల వరకు అన్నింటా ఇదే శైలి. గుండ్రంగా ఉండాల్సిన దుస్తుల అంచులు ఎగుడు దిగుడుగా ఉండటమే దీని పత్యేకత. ధరించిన వారికి కొత్తదనాన్ని తెచ్చి పెట్టే ఈ దుస్తులపై మీరూ ఓ లుక్కేయండి.







## చెలి చిట్కా

లెదర్ బ్యాగు లను అరటి తొక్కలతో రుద్ది పొడివస్త్రంతో తుడిస్తే వాటిమీద చేరుకున్న దుమ్ము తొలగిపోయి కొత్తవాటిలా కనిపిస్తాయి. ❑

# వ్యాస వాల్మీకులు

**భారతీయ వేదాంత పురాణేతి** హాస గగనంలో అత్యంత తేజస్సుతో వెలిగి యావద్భారత జాతికి వెలుగు ను ప్రసరించిన దివ్యతారలు వ్యాస వ్యాల్మీకులు. గగన పథంలోని తారలు ఏనాటికైనా రాలిపోవచ్చునేమో కానీ భారతీ య స్మృతి పథం నుండి వ్యాస వాల్మీకులు రాలిపోరు. 'వ్యాసుడు' వాల్మీకి' అనునవి ప్రత్యేక వ్యక్తుల పేర్లు కావని, ఎందరో వ్యాసులు, వాల్మీకులు ఉండేవారని పండితులంటారు. 'వేదాంత సూత్రకర్త అయిన వ్యాసుడూ, మహాభారత కర్తఐన వ్యాసుడూ ఒక్కరేనా అను విషయంలో అభిప్రాయభేదం ఉంది. 'వేదవ్యాస అను పేరుగల వ్యక్తులు పలువురు ఉండేవారని అంటారు స్వామి వివేకానంద. 'వారిలో గీతాకారుడెవరు? బాదరా యణ వ్యాసుడా లేక ద్వైపాయన వ్యాసుడా? వ్యాసుడనేది ఒక బిరుదు మాత్రమే. కొత్త పురాణాన్ని రచించిన వ్యక్తిని వ్యాసుడంటారు 'విక్రమాదిత్య' నామం మాదిరి 'వ్యాస' నామంకూడా వర్గ నామమే' అంటారు వివేకానంద స్వామి. ఇక కంచి పీఠాధిపతి జగద్గురు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామి వారు జనక మహారాజు అంటే కేవలం ఒక వ్యక్తి కాదంటారు. 'ఎందరో జనకులుండారు. నిమి వంశానికి చెందిన వారిని జనకులంటారు. వారు మిథిలా నగరాన్ని రాజధానిగా చేసుకొని విదేహ రాజ్యాన్ని పరిపాలిస్తూ ఉండేవారు. సీత తండ్రిపేరు సీర ధ్వజుడు', అని పరమా చార్యులవారు అంటారు. ఇవన్నీ వింటే మనసుకు ఆందోళన కల్గుతుందంటారు సామాన్యులు. మనలో మానసిక ఆందోళన కల్గించటానికి కాదు ఆ మహానీయులు చెప్పేది, ఆలోచనను రేకెత్తించటానికి ప్రశ్నించే గుణము, పరిశీలించే తత్త్వము, పరిశోధించే అలవాటును మనలో నాటటానికి వారు కృషి చేస్తారు నిరంతరం. ఒక్కొక్క మహాయుగానికి ఒక్కొక్క వ్యాసుడుంటాడని అట్టే 24వ మహాయుగానికి వాల్మీకి మహర్షియే వ్యాసుడని విష్ణు వివరాణం చెబుతోంది. మనకు తెలిసినదేమో రామాయణాన్ని రచించినది వాల్మీకి, భాగవతాన్ని రచించినది వేద వ్యాసుడు. తమసానదిలో స్నానంచేసి వస్తున్న వాల్మీకి మహర్షికి ఒక బోయవాడు తన బాణంతో క్రౌంచపక్షిని చంపే దృశ్యం కనబడింది. వెంటనే ఆయన నోటి వెంట ఆ ప్రయత్నంగా ఛందో బద్ధమైన సమానాక్షరాలతో కూడి శ్లోకం వెలువడింది. ఆ శ్లోక వృత్తంతో రామాయణ కావ్యాన్ని రచించాడు ఆయన. అది పవిత్రగ్రంథమై తరతరాలుగా మన జాతికి జ్ఞానోపదేశం చేసింది. ఇక మనలో భక్తిని ప్రేరేపించే భాగవతాన్ని మనకు అందించటమే కాక వ్యాసుల వారు 'ఓం నమో భగవతే వాసు దేవాయ' అను మంత్రంలోని 12 అక్షరాలతో 12 శ్లోకాలు గల 'శ్రీవాసుదేవ ద్వాద శాక్షరీ మంత్ర స్తోత్రాన్ని అందించారు. ❑

ఆధ్యాత్మికం

# మహిళలకే జ్ఞాపకశక్తి ఎక్కువట !

నా కళ్లద్దాలెక్కడున్నాయ్ అంటూ భర్త అరుపు, అమ్మా నా హోంవర్క్ పుస్తకం ఎక్కడుంది అని చింటూ కేకలు. పొయిపై వంట చేస్తేనే ఇంట్లో అందరి అవసరాలు, వస్తువులనూ గుర్తుపెట్టుకొని మరీ అందిస్తుంది మహిళ. ఒకేసారి నాలుగైదు పనులను బాధ్యతగా పూర్తి చేయగల సామర్థ్యమూ మనదే అని చాలా అధ్యయనాలు ఇప్పటికే చెప్పాయి. తాజా సర్వేలో జ్ఞాపక శక్తిలోనూ మగవారికన్నా మహిళలే ముందని తేలింది.

పురుషులకన్నా ఆడవారే ఎక్కువ పదాలను గుర్తు పెట్టుకుంటారట. బెర్జెన్ నార్వే విశ్వవిద్యాలయం పరిశోధకులు మెటా-అనాలిసిస్ పేరుతో అధ్యయనం నిర్వహించారు. ఇందులో భాగంగా మొత్తం 3,50,000 మంది శాస్త్రవేత్తల పిహెచ్‌డి, మాస్టర్ థీసిస్, సైంటిఫిక్ జర్నల్స్‌లో ప్రచురితమైన అధ్యయనాలను విశ్లేషించారు. ఈ మెటా-అనాలిసిస్‌లో దాదాపు 500 రకాల కొలమానాలను తీసుకొని పరిశీలించగా మగవారి నివేదికల్లో కన్నా మహిళా శాస్త్రవేత్తల థీసిస్ నివేదికల్లో ఎక్కువ మహిళా ప్రయోజనాలను తీసుకొని పరిశోధన చేపట్టి వాటి గురించి పొందుపరచడం గుర్తించారు. మేధో సంబంధిత నైపుణ్యాలు, పనితీరును గమనిస్తే మగవారికి, మహిళలకు మధ్య గణనీయమైన తేడా కనిపించింది. కొన్ని రకాల అంశాల్లో చేసిన పరిశోధనలను పరిశీలించగా ఇరువురిలో మహిళ శాస్త్రవేత్తలు ఎక్కువ ఛాలెంజ్‌గా పనిచేసినట్లు తేలింది. ఎక్కువ అంశాలు, పదాలు గుర్తించడంలోనే కాకుండా, వాటిని మరవకుండా పొందుపరచడంలోనూ. మెరుగైన జ్ఞాపకశక్తి ప్రదర్శించడంలోనూ మహిళలే ముందు ఉన్నట్లు ఈ సర్వే తెల్చి చెప్పింది. ❑



# సత్తువనిచ్చే కొబ్బరి నీళ్లు..

సూర్యుడు అప్పుడే తన ప్రభావం చూపించడం మొదలు పెట్టాడు. దీంతో డీహైడ్రేషన్ సమస్య. ఇలాంటప్పుడు ఒంట్లో సత్తువా తగ్గిపోతుంది. దీనికి చక్కటి ఔషధం కొబ్బరినీళ్లు. మరి దాని ప్రయోనాలేంటో చూద్దామా !

- గర్భిణులకు కొబ్బరి నీళ్ల ఎంతో మంచి చేస్తాయి. ఇందులో ఉండే విటమిన్ బి9 కడుపులో బిడ్డ ఎదుగుదలకు దోహద పడుతుంది. ఈ సమయంలో వచ్చే జీర్ణ సమస్యలు తగ్గిపోతాయి. కొబ్బరి నీళ్ల లారిక్ యాసిడ్‌ని ఉత్తత్తి చేయడం వల్ల తల్లిపాలు సమృద్ధిగా పడతాయి.
- కొబ్బరి నీళ్లల్లో దాహాన్ని తీర్చే గుణం మాత్రమే ఉంటుందనుకుంటే పొరపాటు. పొటాషియం, క్యాల్షియం, మెగ్నీషియం, సోడియం, వంటి ఖనిజ లవణాలు రక్తపోటుని అదుపులో ఉంచుతాయి. ఇందులోని ఎలక్ట్రోలైట్స్ తక్షణ శక్తిని అందించి ఆరోగ్యంగా మారుస్తాయి.

3. తక్కువ కొవ్వులు ఉండే కొబ్బరి నీళ్ల లారిక్ యాసిడ్‌ని ఉత్పత్తి చేయడం వల్ల తల్లిపాలు సమృద్ధిగా పడతాయి.



- కొబ్బరి నీళ్లల్లో దాహాన్ని తీర్చే గుణం మాత్రమే ఉంటుందనుకుంటే పొరపాటు. పొటాషియం, క్యాల్షియం, మెగ్నీషియం, సోడియం.. వంటి ఖనిజ లవణాలు రక్తపోటుని అదుపులో ఉంచుతాయి. ఇందులోని ఎలక్ట్రోలైట్ తక్షణ శక్తిని అందించి ఆరోగ్యంగా మారుస్తాయి.
- తక్కువ కొవ్వులు ఉండే కొబ్బరినీళ్లను రోజూ తీసుకోవడం వల్ల బరువు అదుపులో ఉంటుంది. శరీరానికి కావలసిన పోషకాలూ అందుతాయి. ముఖ్యంగా డీ హైడ్రేషన్ సమస్య ఎదురుకాదు. ❑



## ముంబయి ఇండియన్స్‌కు సందీప్‌వారియర్

**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్ అట్టహాసంగా ప్రారంభం అయిన తరుణంలో కొన్ని జట్లలో కొంతమంది కీలక క్రికెటర్లస్థానంలో కొత్తవారిని తీసుకున్నారు. ఢిల్లీకేపిటల్స్ రిషబ్‌పంత్ స్థానంలో అభిషేక్‌పోరెల్‌ను తీసుకుంది. ముంబయి ఇండియన్స్ జస్‌ప్రీత్‌బుమ్రా స్థానంలో సందీప్ వారియర్‌ను తీసుకుంది. పంత్ ఢిల్లీనుంచి డెహ్రాడూన్ వెళుతూ రోడ్డుప్రమాదంలో గాయపడి ఇప్పటికీ చికిత్సలోనే ఉన్నాడు. ఆసియాకప్, టి20 ప్రపంచ కప్‌కుకూడా బుమ్రా దూరం అయ్యాడు. వికెట్‌కీపర్ బ్యాటర్ అయిన అభిషేక్‌పోరెల్ బెంగాల్‌తరపున మూడు లిస్ట్‌ఎ మ్యాచ్‌తోపాటు 17 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు టి20లుకూడా ఆడాడు.

గతంలో కోల్‌కత్తా నైట్‌రైడర్స్, రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుకు ఆడాడు. పోరెల్‌ను ఢిల్లీ 20 లక్షలకు కొనుగోలుచేస్తే సందీప్ వారియర్‌ను ముంబయి ఇండియన్స్ 50 లక్షలకు సొంతంచేసుకుంది. ఏప్రిల్ రెండున బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీతో జరిగే మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ తలపడనుంది.

## అట్టహాసంగా ప్రారంభమైన
# ఐపిఎల్-2023



**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్ ప్రారంభ వేడుకలు నగరంలోని మోతేరా స్టేడియంలో అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. సాయంత్రం ఆరుగంటలనుంచే వేడుకలు ప్రారంభం అయ్యాయి. ఈ ఈవెంట్‌లో పాన్ ఇండియా హీరోయిన్స్ రష్మిక మందన, తమన్నా భాటియాలు నృత్యాలతో అలరించారు. ప్రముఖ సింగర్ అరిజిత్‌సింగ్ లైవ్ షో చేస్తున్నాడు. కొన్ని సాంస్కృతిక ప్రదర్శనలు కూడా జరిగాయి. 2019 సీజన్‌కు కూడా ఆరంభ వేడుకలు సిద్ధంచేసినా పుల్వామా దాడిలో భారత సైనికులు ప్రాణాలు కోల్పోవడంతో ఆరంభ వేడుకలు రద్దుచేసి ఆఖర్చుని సైనికుల కుటుంబాలకు బిసిసిఐ అందించింది. తర్వాత 2020, 2022వరకూ కరోనాకారణంగా వేడుకలు నిర్వహించలేదు. తొలిమ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌తో చెన్నై సూపర్‌కింగ్స్ తలపడేందుకు బరిలోకి దిగింది. వేలాదిమంది ప్రేక్షకుల హర్షధ్వానాలమధ్య తొలి మ్యాచ్‌ప్రారంభం అయింది. ఆరంభ వేడుకలకు బిసిసిఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి అమిత్‌షా సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ ఇతర క్రికెట్‌రంగానికి చెందినప్రముఖులు పలువురు హాజరయ్యారు. బాలివుడ్‌నటి మందిరాబేడి ఐపిఎల్ యాంకర్‌గా మళ్లీ తళుక్కుమని మెరిసింది. బాలివుడ్‌సింగర్ అర్జిత్‌సింగ్‌తన గానా బజానాతో అభిమానులను అలరించాడు. తమన్నా టమ్‌టమ్ అంటూ పాటకు స్టెప్పులేసిన తమన్నా, ఊ అంటావా మామా అంటూ ఉర్రూతలూగించింది. పుష్ప క్రేజ్‌తో పానిండియా లెవెల్లో సత్తాచాటుతున్న రష్మిక మందన్నా సామీసామీ అంటూ ప్రేక్షకులకు వినోదం పంచింది. శ్రీవల్లి పాటతోపాటు గంగూబాయ్ కతియావాడి లోని దోలీడా పాటకు అదరగొట్టే స్టెప్పులేసింది.



## ముకేష్ ఔట్, ఆకాష్ ఇన్
### తొలిమ్యాచ్‌లోనే సిఎస్కేకు షాక్

**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌కు తొలిమ్యాచ్‌ముందే సిఎస్కే జట్టుకు షాక్ తగిలింది. ఆ జట్టు కీలక పేసర్ ముకేష్ చౌదరి గాయం కారణంగా ఈ ఏడాది ఐపిఎల్ టోర్నీ మొత్తానికి దూరం అయ్యాడు. రంజీల్లో ఆడుతూ గత ఏడాదిచివరిలో గాయపడిన ముకేష్ చౌదరి బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో పునరావాసం పొందాడు. అనంతరం ఫిట్‌నెస్ సాధించి ఐపిఎల్ 2023కోసం సిఎస్కే జట్టుతోచేరాడు. అయితే నెట్స్‌లో బౌలింగ్‌చేసిన ముకేష్ చౌదరి గాయం తిరగబెట్టినట్లు తెలుస్తోంది. ఈక్రమంలోనే ఆతడు ఈ ఏడాది ఐపిఎల్ మొత్తానికి దూరం అయ్యాడు. గత ఏడాది సీజన్‌లో సిఎస్కే తరపున ముకేష్ అద్భుత ప్రదర్శన చేసాడు. 13 మ్యాచ్‌లు ఆడిన ఈ లెఫ్ట్ ఆర్మ్ ఫాస్ట్‌బౌలర్ 16 వికెట్లు తీసాడు. కాగా గాయపడిన ముకేష్ స్థానంలో రాజస్థాన్ యువపేసర్ ఆకాష్‌సింగ్‌ను సిఎస్కే మేనేజ్‌మెంట్ భర్తీచేసింది. ఆకాష్‌సింగ్‌ను 20 లక్షల కనీసధరకు చెన్నై కొనుగోలు చేసింది. గతంలో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆకాష్ ఐపిఎల్ అరంగేట్రంచేసాడు. 2020 భారత అండర్19 ప్రపంచకప్ జట్టులోకూడా ఆకాష్ భాగం అయ్యాడు. ఇకదేశవాళీ క్రికెట్‌లో 23మ్యాచ్‌లు ఆడిన ఆతడు 31 వికెట్లుతీసాడు.

## రిషబ్‌పంత్‌కోసం ఢిల్లీ స్టేడియంలో ప్రత్యేక ర్యాంప్



**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ మాజీ కెప్టెన్ రిషబ్‌పంత్ ఆటకు దూరం అయిన సంగతి తెలిసిందే. పంత్‌స్థానంలోకి ఎవ్వరినీ ఢిల్లీ కేపిటల్స్ తీసుకోలేదు. ఢిల్లీకేపిటల్స్ టీమ్ ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియం వేదికగా ఈ ఏడాది ఏడు మ్యాచ్‌లు ఆడుతుంది. ఈమ్యాచ్‌ల్ని వీక్షించేందుకు రిషబ్‌పంత్ స్టేడియానికి వస్తున్నట్లు సమాచారం. ఈమేరకు ఢిల్లీ జిల్లాక్రికెట్ అసోసియేషన్ ఏర్పాట్లు చేసింది. మ్యాచ్‌లు ఆడకపోయినా రిషబ్‌పంత్ ఢిల్లీ టీమ్ డగౌట్‌లో కూర్చున్నా చాలని ఆట్టు కోచ్‌రిక్కీ పాంటింగ్ ఇటీవల చెప్పినసంగతి తెలిసిందే. దాంతో డిడిసిఎ డైరెక్టర్ శ్యామ్‌శర్మ స్టేడియంలోకి వచ్చేందుకు రిషబ్‌పంత్ ఒకేఅంటే మేం అందుకు తగిన ఏర్పాట్లు చేస్తామని, ఆతడిని ఇంటిదగ్గర పిక్‌చేసుకోవడం నుంచి తిరిగి మళ్లీ ఇంటివద్ద డ్రాప్‌చేసేంతవరకూ మాదే బాధ్యత అన్నాడు. ఢిల్లీకేపిటల్స్ టీమ్ అనుమతిస్తే రిషబ్‌పంత్ ఆ టీమ్ డగౌట్‌కు చేరుకునేలా ప్రత్యేక ర్యాంప్ ఏర్పాటుచేస్తామని చెప్పాడు. గత ఏడాదిసీజన్‌ముగిసిన తర్వాత ఢిల్లీనుంచి ఉత్తరాఖండ్ బయలు దేరిన రిషబ్‌పంత్ రోడ్డుప్రమాదంలో లిప్తపాటులో ప్రాణాపాయంనుంచి తప్పించుకున్నాడు.

## పోకర్‌గేమ్‌లో నెయ్‌మర్‌కు 8 కోట్లు లాస్



**బ్రాసిలియా:** బ్రెజిల్ దిగ్గజ ఫుట్‌బాలర్ జూనియర్ నెయిమర్ ఆన్‌లైన్ సోకర్ గేమ్‌లో కోట్లు నష్టపోయాడు. ఒక మిలియన్ యూరోలు అంటే భారత కరెన్సీప్రకారం సుమారు ఎనిమిది కోట్లకుపైగా నష్టపోయినట్లుతేలింది. గాయంతో మూడునెలలు సాకర్‌కు దూరంగా ఉన్న నెయ్‌మర్ ఒక మిలియన్ యూరోలు పోవడంతో కన్నీటి పర్యంతం అయ్యాడు. ఈ విడియో ఇపుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

నెయ్‌మర్ ఇంట్లో ఉండి పోకర్‌గేమ్ ఆడి ఎనిమిది కోట్లు పోగొట్టుకున్నాడు. ఫ్రాన్స్ కేంద్రంగా నడుస్తున్న ఆన్‌లైన్ పోకర్‌గేమ్‌లో సభ్యుడుగా ఉన్న నెయిమర్ పేకాట ఆడాడు. అయితే గేమ్‌లో ఓడిపోవడంతో మిలియన్ యూరోలు కట్టాల్సివచ్చింది. డబ్బులు పోవడంతో నెయిమర్ ఏడుస్తుండగా వెనకాల మ్యూజిక్‌ను వినిపించారు. అయితే తర్వాత తేరుకుని కేవలంసరదాకోసమే ఇలాచేసా అంటూ చెప్పాడు. పోకర్‌గేమ్‌లో డబ్బులు రావడం పోవడం కామన్ అనాడు. నెయ్‌మర్ ఎనిమిదికోట్లు పోయినా భయపడకుండామళ్లీ పోగొట్టుకున్న సొమ్మును తిరిగి సొంతంచేసుకున్నాడు.

## ఐపిఎల్ టైటిల్ ఆ జట్టుదే..
### ఎబిడి, క్రిస్‌గేల్ అంచనాలు




**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 టైటిల్‌ను రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు గెలుచుకుంటుందని ఆజట్టు మాజీ ప్లేయర్ దక్షిణాఫ్రికా క్రికెట్ దిగ్గజం ఎబిడివిలియర్స్ అన్నాడు. జియో వ్యాఖ్యాతగా ఉన్న క్రిస్‌గేల్; ఎబిడి ఐపిఎల్ 2023 సీజన్‌కు ముందు తమ అంచనాలు ప్రకటించారు.

ముందుగా ఎబిడివిలియర్స్‌ప్లే ఆఫ్స్ జట్లనను అంచనావేసాడు. ఆర్సీబీ టైటిల్ కొడుతుందని చెప్పిన ఎబిడి ఆజట్టుతోపాటు సిఎస్కే, సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ ప్లే ఆఫ్స్‌చేరతాయని అంచనావేసాడు. ఈ నాలుగుజట్లు చాలా బలంగా ఉనానయన్నాడు. అయితే సక్సెస్‌టీమ్‌ముంబయి ఇండియన్స్‌పేరును ఎబిడిప్రస్తావించలేదు. క్రిస్‌గేల్‌మాత్రం ఈసీజన్ టైటిల్‌ముంబయి ఇండియన్స్‌దేనని అన్నాడు. ముంబయితోపాటు లక్నో సూపర్‌జెయింట్స్, గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్ ప్లేఆఫ్స్ చేరతాయన్నాడు. తన మాజీ జట్టు ఆర్సీబీ పేరును క్రిస్‌గేల్‌ప్రస్తావించలేదు. ఇపుడు జియోసినిమా వ్యాఖ్యాతలుగా ఎబిడి, క్రిస్‌గేల్‌తోపాటు అనిల్ కుంబ్లే, గ్రేమ్‌స్వాన్, రాబిన్ ఊతప్ప, ఇయాన్‌మోర్గాన్, బ్రెట్‌లీ, స్కాట్ స్టైరీస్‌లు వ్యవహరిస్తున్నారు. వ్యాఖ్యానంతోపాటు వారు మ్యాచ్‌లపై విశ్లేషణలు కూడా అందిస్తారు.

# వాణిజ్యం

## భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 31:** ఆర్థిక సంవత్సరం చివరి రోజైన శుక్రవారం దేశీయ స్టాక్ మార్కెట్లు పరుగులు పెట్టాయి. ఉదయమే ఉత్సాహంగా ప్రారంభమైన మార్కెట్లు రోజంతా ఆ జోరును కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు సూచీలకు మద్దతునిచ్చాయి. అయితే బ్యాంకింగ్ రంగ సంక్షోభంవల్ల నెలకొన్న ఆందోళనలు క్రమంగా తొలగిపోతున్నాయి. ఆయా దేశాలు బ్యాంకింగ్ రంగాన్ని ఆదుకునేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్లలో సెంటిమెంటు బలపడుతోంది. ఆసియా-పసిఫిక్ సూచీలు కూడా లాభాల్లోనే పయనించాయి. గత కొన్ని రోజుల ట్రెండ్‌కు భిన్నంగా విదేశీ ఇన్వెస్టర్లు గురువారం భారీఎత్తున భారత ఈక్విటీలను కొనుగోలు చేశారు. శుక్రవారం కూడా అదే కొనసాగింది. ఆర్థిక సేవల వ్యాపారాన్ని రిలయన్స్ వేరు చేసే యోచనలో ఉంది. ఈ మేరకు మే 2న రుణదాతలు, షేర్‌హోల్డర్లతో సమావేశం నిర్వహించనుంది. వేరు చేసిన తర్వాత రిలయన్స్ స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్స్ షేర్లను జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ పేరిట లిస్ట్‌చేయనుంది. ఈ నేపథ్యంలో ఈ షేరు 4శాతానికిపైగా పెరిగింది. చివరికి సెన్సెక్స్ 1031.43 పాయింట్లు పెరిగి 58,991వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 279.05 పాయింట్లు పెరిగి 17,359.75 పాయింట్ల వద్ద ముగిసింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, నెస్లే ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, విప్రో, టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, బజాజ్ ఫైనాన్స్, ఏసియన్ పెయింట్స్, టైటాన్ కంపెనీ వంటిషేర్లు నష్టాల్లో ముగిసాయి. గత యేడాది వ్యవధిలో ఎంఫసిస్ షేరు దాదాపు సగానికి పడిపోయింది. దీంతో కనిష్టాల వద్ద ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు ఆసక్తిచూపడంతో శుక్రవారం కంపెనీషేరు ఏకంగా 4.43శాతంపెరిగి రూ.1794.25 వద్ద నిలిచింది. భారత్‌కు చెందిన కేపిటల్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను కొనుగోలు చేసేందుకు నెస్లేఎస్‌ఎ ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. దీంతో నెస్లే ఇండియా షేరు శుక్రవారం 3.29శాతం పెరిగి రూ.19,680 వద్ద నిలిచింది.




## ఎయిరిండియాకు టాటా భారీ ప్రక్షాళన

**న్యూఢిల్లీ, మార్చి 31:** టాటాల చేతికి వచ్చిన తర్వాత ఎయిరిండియా లీడింగ్ విమానయాన సంస్థగా ఎదిగేందుకు సాంకేతికతను విరివిగా ఉపయోగిస్తోంది. అనేక విధాలుగా తనను తాను రూపాంతరం చేసుకుంటూ మార్కెట్ లీడర్‌గా మారేందుకు ముందడుగులు వేస్తోంది. ఇటీవలి వరకు విమాన ఛార్జీలను సెట్ చేసేటప్పుడు ఎయిరిండియా పాత కాలం నాటి మాన్యువల్ ధరల వ్యవస్థను అనుకరించింది. అయితే ప్రత్యర్థి సంస్థలు మరింత ఆదాయాన్ని పొందేందుకు వీలుగా సాంకేతిక అల్గారిథమ్ ఆధారిత సాఫ్ట్‌వేర్‌కు వినియోగించే వారు. ఇప్పుడు ఎయిరిండియా కూడా ఇదే పద్ధతిలోకి మారిపోయింది. దీని ద్వారా వీలైనంత ఎక్కువ ఆదాయం పొందేందుకు వీలుకలగనుంది. పేపర్ ఆధారిత పద్ధతులకు బదులుగా ఎయిరిండియా ప్రసిద్ధ ఓపెన్‌ఎఐ చాట్‌బాట్ అయిన చాట్‌జిపిటిని పరీక్షిస్తోంది. దశాబ్దాల పాటు ప్రభుత్వ బ్యూరోక్రాటిక్ విధానాలను తొలగించి దేశీయమార్కెట్లో ప్రత్యర్థి అయిన ఇండిగో నుంచి కస్టమర్లను తిరిగి చేజిక్కించుకునేందుకు టాటా ఎయిరిండియా తన 2.0 ప్రయాణాన్ని ప్రారంభించింది. ఇందుకోసం భారీగా ఆధునీకరణను ప్రారంభించింది. టాటాలకు ఉన్న అన్ని విమానయాన కంపెనీలను ఒకే గొడుగు కిందకు తీసుకురావడం ద్వారా తక్కువ ధరల శ్రేణిలో ప్రయాణికులకు సేవలను అందించాలని, తద్వారా ఖర్చులను కూడా తగ్గించాలని టాటాలు యోచిస్తున్నారు. మార్కెట్లో డిమాండ్‌కు అనుగుణంగా మోడరన్ రెవెన్యూ మేనేజ్‌మెంట్ సాఫ్ట్‌వేర్ ప్రయాణికుల బడ్జెట్, ఎక్కువగా ప్రయాణించాలనుకుంటున్న డెస్టినేషన్లను గుర్తించి ప్రయోజనాన్ని పొందేలా ఎయిర్ ఇండియాకు సహకరించనుంది. కంపెనీ నిర్వహణలో ఉన్న గజిబిజి గందరగోళం పెద్ద శాపంగా మారిన తరుణంలో టాటాలు భారీ మార్పులకు శ్రీకారం చుట్టారు.



## జెస్ట్‌మనీ కొనుగోలు రద్దు చేసుకున్న ఫోన్ పే!

**ముంబై, మార్చి 31:** డిజిటల్ చెల్లింపులు, నగదు రహిత లావాదేవీలు నిర్వహించేందుకు దేశంలో ఎక్కువ మంది ఫోన్ పేను వినియోగిస్తుంటారు. మార్కెట్ షేర్‌పరంగానూ ఇతర సంస్థలు కనీసం దరిదాపుల్లోనూ లేకుండా ఉన్నతస్థాయికి ఎదిగింది. వివిధ కంపెనీల నుంచి పెట్టుబడులను ఆకర్షిస్తూ, మరిన్ని సేవలను కస్టమర్లకు అందించడానికి అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా జెస్ట్‌మనీని కూడా కొనుగోలు చేయడానికి సిద్ధమైంది. బై-నౌ-పే-లేటర్ (బిఎన్‌పిఎల్) ప్లాట్‌ఫారం 'జెస్ట్‌మనీ' ని కొను గోలు చేసే ప్రణాళికను ఫిన్‌టెక్ దిగ్గజం 'ఫోన్ పే' రద్దు చేసుకున్నట్లు సమాచారం. దాని ప్రకారం ఈ మేరకు కంపెనీ బోర్డు సభ్యులు, పెట్టుబడిదారులకు ఫోన్ ఫే సమాచారం అందించింది. నెలల తరబడి పరిశీలన తర్వాత ఈ డీల్‌పై ముందుకు వెళ్లకూడదని నిర్ణయించినట్లు వెల్లడించింది. వ్యాపారంపై తగిన శ్రద్ధ లేకపోవడం, వాల్యుయేషన్‌పై భిన్నాభిప్రాయాలు, బిజినెస్ సుస్థిరతతో పాటు జెస్ట్ మనీ షేర్ హోల్డింగ్ నిర్మాణమూ, ఈ డాల్ రద్దు కావడానికి ప్రధాన కారణమని కూడా వెల్లడించింది. జెస్ట్ మనీని ఆపరేట్‌చేస్తున్న దాని మాతృ సంస్థ ప్రింరోస్ హిల్ వెంచర్స్ పాత్ర కూడా ఉన్నట్లు భావిస్తోంది. వీటికి తోడు ఈ కొనుగోలు ద్వారా 200-300 మిలియన్ డాలర్ల వాల్యుయేషన్‌ను జెస్ట్‌మనీ ఆశించడం, ఒప్పందం ఖరారు కాకపోవడానికి మరొక కారణం కావచ్చని తెలిపింది.




## బంగారంపై ఇక హాల్‌మార్క్ తప్పనిసరి

**న్యూఢిల్లీ, మార్చి 31:** దేశంలో బంగారు ఆభరణాలు, నాణేల కొనుగోలుకు సంబంధించి ఏప్రిల్ 1 నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి వస్తున్నాయి. కొనుగోలుదారుల ప్రయోజనాలను కాపాడే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం బంగారు ఆభరణాలు, ఇతర బంగారు వస్తువులపై ఆరు అంకెల ఆల్ఫాన్యూమరిక్ హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్-హెచ్‌యుఐడి (హెచ్‌యుఐడి)ని తప్పనిసరి చేసింది. దీని ప్రకారం, ఈ హెచ్‌యుఐడి ఉన్న బంగారు ఆభరణాలనే కొనాలి లేదా అమ్మాలి. భారతదేశంలో బంగారు ఆభరణాలను అలంకరణ కోసమే కాకుండా పెట్టుబడి సాధనంగా కూడా కొనుగోలు చేస్తుంటారు. చాలా వరకు బంగారాన్ని ఆభరణాలు లేదా నాణేల రూపంలో కొనుగోలు చేస్తారు. వీటికి ఇప్పటి వరకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) లోగో, బంగారం స్వచ్ఛత, వ్యాపారి లోగో, అస్సేయింగ్, హాల్‌మార్కింగ్ సెంటర్ వివరాలతో కూడిన హాల్‌మార్కింగ్ ఉండేది. గోల్డ్ హాల్‌మార్కింగ్ అనేది బంగారం స్వచ్ఛతను ధృవీకరిస్తూ ఇచ్చే గుర్తింపు. ఇది 2021 జూన్ 16 వరకు స్వచ్ఛందంగా ఉండేది. అంటే తప్పనిసరి కాదు. ఆ తర్వాత 2021 జులై 1 నుంచి ఆరు అంకెల ఆల్ఫాన్యూమరిక్ హాల్ మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ హెచ్‌యుఐడిని



ప్రభుత్వం ప్రవేశపెట్టింది. పాత్ హాల్‌మార్కింగ్‌లో నాలుగు అంశాలు ఉండేవి. అవి బిఐఎస్ లోగో, ఆభరణం స్వచ్ఛత, నగల వ్యాపారికి సంబంధించిన లోగో, అస్సేయింగ్, హాల్‌మార్కింగ్ సెంటర్. హెచ్‌యుఐడి హాల్‌మార్కింగ్‌లో మూడు అంశాలు ఉంటాయి. అవి బిఐఎస్ లోగో, ఆభరణం స్వచ్ఛత, ఆరు అంకెల ఆల్ఫాన్యూమరిక్ హెచ్‌యుఐడి. ఒక్కో ఆభరణానికి ఒక్కో రకమైన విశిష్ట సంఖ్య ఉంటుంది. అయితే తమ వద్ద పాత బంగారు ఆభర ణాల సంగతేంటని విని యోగదారులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు. వినియోగదారుల వద్ద ఇప్పటికే ఉన్న పాత హాల్‌మార్కింగ్ ఆభరణాలు కూడా చెల్లుబాటు అవుతాయని కేంద్ర వినియోగదారు వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

## రూ.8.21 లక్షల కోట్లకు మొబైల్ ఎగుమతులు

**న్యూఢిల్లీ, మార్చి 31:** వచ్చే ఐదేళ్ల కాలంలో మొబైల్ ఫోన్ల ఎగుమతులను రూ.82 వేల కోట్ల నుంచి రూ.8.21 లక్షల కోట్లకు పెరుగుతాయని ప్రముఖ డిక్సన్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు, చైర్మన్ సునీల్ వచాని తెలిపారు. దేశీయ పరిశ్రమలో ఉన్న రూ.9.85 లక్షల కోట్ల విలువైన డిమాండ్‌లో రూ.7.40 లక్షలకోట్ల విలువైన ఉత్పత్తులు దేశీయంగానే తయారవుతున్నాయి. ప్రపంచ ఎలక్ట్రానిక్స్ తయారీకి సంబంధించి భారత్ ప్రత్యామ్నాయంగా మారే అవకాశాలున్నాయి. దీని కోసం భారత్ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో నాణ్యమైన బ్రాండ్లను సృష్టించేందుకు డిజైన్ ఆధారిత తయారీ, ఎంఎస్ఎంఇ పెట్టుబడులు అవసరమని సునీల్ అన్నారు. ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో డిజైన్ లీడ్ మాన్యుఫాక్చరింగ్ కోసం అభివృద్ధి జరగాలి. దీని వల్ల దేశీయ బ్రాండ్లు ఉనికిలోకి వస్తాయి. ఎంఎస్ఎంఇలు తప్పనిసరిగా ఎలక్ట్రానిక్ విభాగంలో వృద్ధి చెందాలి. తయారీని పెంచేం దుకు డిజైన్ ఆధారిత తయారీ కీలకమని ఆయనవెల్లడించారు. గ్లోబల్‌మార్కెట్లకు భారత్ ఒక తయారీ కేంద్రంగా మారేందుకు ఇది సరైన సమయమని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.



## ఐపిఒకు గో డిజిట్ ఇన్సూరెన్స్

**ముంబై, మార్చి 31:** కొత్త సంవత్సరం మళ్లీ భారత స్టాక్ మార్కెట్లో ఐపిఒల రాక చిన్నగా ప్రారంభమైంది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక పరిస్థితులు అస్థిరతల్లో కొనసాగుతున్నప్పటికీ, ప్రముఖ క్రికెటర్ కోహ్లి మద్దతు కలిగిన కంపెనీ ఐపిఒ కోసం మార్కెట్లోకి రాబోతోంది. రెగ్యులేటర్ ఆందోళనల తర్వాత విరాట్ కోహ్లి మద్దతు కలిగిన 'గో డిజిట్ ఇన్సూరెన్స్' తన ఐపిఒను తీసుకొచ్చేందుకు అవసరమైన పత్రాలను మళ్లీ ఫైల్ చేసింది. ఉద్యోగుల స్టాక్ ప్లాన్‌కు సంబంధించి రెగ్యులేటరీ సమస్యలను పరిష్కరించిన తర్వాత ఈ చర్య వచ్చింది. ఈ సంస్థ ఐపిఒ ద్వారా 440 మిలియన్ డాలర్లను సమీకరించాలని నిర్ణయించింది. తాజా ఐపిఒలో 152.1 మిలియన్ డాలర్ల ఫ్రెష్ షేర్ల ఇష్యూ ఉండగా, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా 109.4 మిలియన్ షేర్లను మార్కెట్లో విక్రయించనుందని ప్రాస్పెక్టస్‌లో అందించిన సమాచారం ద్వారా తెలుస్తోంది. దీనికి ముందు తొలిసారిగా గత ఆగస్టులో కంపెనీ ఐపిఒను తీసుకురావడం కోసం ప్రయత్నించింది. జనరల్ ఇన్సూరెన్స్ వ్యాపారంలో ఉన్న డిజిట్ సంస్థకు కెనడా బిలియనీర్ ప్రేమ్ వాట్సాకు చెందిన ఫెయిర్ ఫాక్స్ గ్రూప్, భారత దేశానికి చెందిన టివిఎస్ కేపిటల్ సపోర్ట్ చేస్తున్నాయి. ఉద్యోగుల స్టాక్ ప్లాన్‌లకు సంబంధించిన కొన్ని సమ్మతి సమస్యలను సెబి ప్రైవేట్ లెటర్‌లో లేవనెత్తడంతో ఈ యేడాది జనవరిలో ఐపిఒ మరో ఎదురుదెబ్బను ఎదుర్కొంది.




## హీరో మోటోకార్ప్ కొత్త సిఇఒగా నిరంజన్ గుప్తా

**ముంబై, మార్చి 31:** ప్రపంచంలోనే అతిపెద్ద మోటార్‌సైకిల్ స్కూటర్ తయారీ సంస్థ హీరో మోటోకార్ప్ కొత్త సిఇఒను ప్రకటించింది. ప్రస్తుతం సిఎఫ్ఒగా ఉన్న నిరంజన్ గుప్తాకు ప్రమోషన్ ఇచ్చి మరీ సిఇఒగా నియమించింది. గుప్తా నియామకం 2023 మే 1వ తేదీ నుంచి బాధ్యతలు స్వీకరిస్తారని కంపెనీ ప్రకటించింది. అయితే కొత్త సిఎఫ్ఒ ఎవరు అనేది ఇంకా ప్రకటించలేదు. ఎక్చేంజ్ ఫైలింగ్ ప్రకారం, హార్లే డేవిడ్‌సన్, జీరో మోటార్ సైకిల్స్ వంటి గ్లోబల్ బ్రాండ్‌లతో హీరోమోటోకార్ప్ భాగస్వామ్యంలో నిరంజన్ కీలక పాత్ర పోషించారు. గుప్తా ఏథర్ ఎనర్జీ, హెచ్‌ఎంసిఎల్ కొలంబియా, హెచ్‌ఎంసి ఎంఎం ఆటో ప్రైవేట్ లిమిటెడ్ బోర్డులలో కూడా సేవలందిస్తున్నారు. నిరంజన్ హీరో మోటోకార్ప్‌లో చేరడానికి ముందు మూడేళ్ల వేదాంతలో, 20 సంవత్సరాలు యూనిలీవర్‌లో పనిచేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.